నవశక్తి

Vol. 1, no. 32

(Aug. 3, 1938)

బెజవాడ, 1938

Navaśakti

Vol. 1, no. 32

(Aug. 3, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

తీన్ దాసు ఎలా మరణించాడు?

Regd. No. M. 3824

నవ శక్తి

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ పత్రిక


సంపాదకుడు : మద్దూరి అన్నపూర్ణయ్య

సంపాదకవర్గం

కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య.

తుమ్మల వెంకట రామయ్య. మద్దుకూరి చంద్రశేఖరరావు.

సంపుటం 1 | బుధవారము 3—8—38 బెజవాడ | సంచిక 3



మిలటరీ అధికారి, వైమానికునితో: "ఏం చేస్తున్నారు? చైనా వారి మీద బాంబుల వేయబోయి దెబ్బతిని వస్తున్నారు, పైగా వాళ్లు మన పట్టణాలమీద ఎగురుతూ, మన యుద్ధ నావల్ని ముంచుతున్నారు."

[...ను మిలటరీ అధికారులు తలచినట్లు, తమ వైమానికులు విజయవంతులు కావడం లేదు—చైనా వారు తమ విమానాల్ని ...తున్నారు. ఈ మధ్యనే చైనా వైమానికులు జపాను యుద్ధ నావను ముంచినట్లు కూడ వార్తలు వచ్చాయి.]

—నేషనల్ ఫ్రంటు అనుమతిని.

నవశక్తి

చందా వివరాలు

సంవత్సర చందా	రూ 3—0—0
అర్ధసంవత్సర చందా	1—10—0
విడిప్రతి	0—1—0

* * *

అడ్వర్టైజుమెంటు రేటులు

"కాలం" వెడల్పు 2" (2 అంగుళాలు)

కాలంలో 1" మొదలు 20" వరకు ప్రతి అంగుళానికి	రూ. 0—6—0
20"—100" వరకు ..	0—1—0
100" పైగా ..	0—3—0
పాతిక పేజీకి	3—0—0
సగము పేజీకి	6—0—0
ఒక పేజీ మొదలు 15 పేజీల వరకు పేజీ ఒకటికి	10—0—0
15 పేజీలకు పైగా పేజీ 1కి	7—8—0

ఈ వరకు అంగీకరించిన కంట్రాక్టులకు ఈ రేట్లు వర్తించవు.

ఈ రేట్లలో కన్సెషన్సు, కమీషను ఏమీ ఉండవు.

* * *

చందాదారులను చేర్పించాలి:

గత మాసపు 'కోటా' అందరూ పూర్తిచేయలేదు. చేర్పించవలసిన సంఖ్య, చేర్చిన సంఖ్యలు క్రింద ఇందు ప్రకటిస్తున్నాం. ఆగష్టులో ఈ క్రింది విధంగా చేర్పించాలని క్రొత్తగా మరో లిస్టు నిస్తున్నాం. "కోటా"లు పూర్తి అయేటట్లు పార్టీ సభ్యులు, సోషలిస్టు అభిమానులు, ప్రజా[illegible] యము పని చేస్తారని ఆశిస్తున్నాం. ముఖ్యంగా పార్టీ సభ్యులు గత మాసం కంటె తీవ్రంగా పనిచేసి 'కోటా' పూర్తి చేస్తారని నమ్ముతున్నాం.

	కోటా	జూలైనెల చేర్పించినది	ఆగస్టు నెలకోటా
విశాఖపట్టణము	20	3	15
తూ. గోదావరి	75	25	100
ప. గోదావరి	250	31	200
కృష్ణా జిల్లా	150	25	100
గుంటూరు	125	13	100
నెల్లూరు	50	78	60
రాయలసీమ	55	0	15
ఇతర స్థలాలు	25	2	10
	750	175	600

* * *

చందాదారులకు విజ్ఞప్తి.

కొందరు మంది మా ఏజెంట్లకు చందా డబ్బు ఇచ్చామనియు, పత్రిక రావటం లేదనియూ మాకు వ్రాస్తున్నారు. మా ఏజెంట్లు విడిప్రతుల నమ్ముటానికే మేము బాధ్యులము. వారికి చందా చెల్లించినవారు వారివద్ద నుండియే పత్రిక తీసికొనవలయును. వేరా ఆఫీసుకు డబ్బుగా చందాను మనియార్డరు ద్వారాగాని లేక వాల్యూపేబులు ఏజెంట్ల ద్వారాగాని పంపించవలయును. దీనిని అందరు గమనించ ప్రార్థన.

మా వ్రాసేటంగు ఏజెంట్లు రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహక సభ్యులు, జిల్లా పార్టీల కార్యనిర్వాహక సభ్యులు, పట్టణ తాలూకా పార్టీల కార్యదర్శులు.

మన రాజకీయాలు

కాంగ్రెసేతర రాష్ట్రాలలో నిర్బంధ విధానము నశించలేదు.

సింధురాష్ట్రంలో ప్రజా విజయం, ముస్లింలీగ్, రాజాజీ వింతధోరణి, జమీందార్లకు ప్రత్యేక సంస్థ, చైనాకు ఇండియా వైద్య సహాయం, సంయుక్త పరగణాలలో నిర్బంధ విద్య.

కాంగ్రెసేతర రాష్ట్రాలలో

లాహోరు (పంజాబు)లో అహరార్ నాయకుడైన మౌలానా ఇనాయిదుల్లాగారు ఒక రాజకీయ సభలో ఉపన్యాస మిచ్చినందుకు పోలీసులు 108 వ సె॥ క్రింద ఎరస్టుచేశారు.

"కీర్తిలహర్" అను గురుముఖి వారపత్రిక యొక్క ప్రతి సంచికను ప్రెస్‌ఆక్టు క్రింద పంజాబు గవర్నమెంటువారు నిషేధిస్తున్నారు.

లాహోరు కుట్రకేసులో శిక్షింపబడ్డ బి. కె. దత్తుగారు క్షయవల్ల పాట్నా జైలులో విపరీతంగా బాధ పడుచున్నప్పటికీ పంజాబ్ ప్రభుత్వంవారు విడుదల చేయడంలేదు. శివవర్మ, విజయకుమార్‌సిన్హా మొదలైన నలుగురు శిక్షితులుకూడా నైనిటాల్ సెంట్రల్ జైలులో నిర్బంధింపబడి యున్నారు. వారు పంజాబుకు వచ్చే ఉద్దేశంలేదని తెలియజేసి నప్పటికీ ప్రభుత్వం విడిచిపెట్టుట లేదు.

పాటియాలా ప్రజామండలి యొక్క కార్యక్రమాన్ని అచ్చువేసి పంచిపెట్టినందుకు అమృతసర్‌లో డా॥ భాగ్‌సింగు, గులాం జిలాని, జాగేర్‌సింగు గారల (సోషలిస్టులు)కు మూడేసి నెలల చొ॥న కఠినశిక్ష విధించారు.

కలకత్తాలో, హిందుస్థాన్ స్టాండర్డు పత్రికలో అలిపూర్ జైలులోని రాజకీయ ఖైదీలస్థితిని గురించి "వారు తిరిగి నిరశనవ్రతం ప్రారంభింతురా" అనే వ్యాసం వ్రాసినందున ఆజైలు సూపరెండెంటు తెచ్చిన మాననష్టపు దావాలో పత్రికా సంపాదకునికి, 3 నెలల కఠినశిక్ష, రు 200 ల జుర్మానా, ప్రచురణ కర్తకు రు 150 ల జుర్మానా విధించారు.

బెంగాల్‌లో ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న శచీ౯పొద్దర్, అతులదత్తు, హేమేందునాగ్ అను ముగ్గురు డిటెన్యూలకు సరియైన ఆహారం ఈయనందున నిరశనవ్రతం చేస్తున్నారు.

రాజకీయోపన్యాసము లిచ్చినందుకై దేవేంద్రనాధదాసు అనే మిద్నపూర్ కాంగ్రెసు ప్రచారకుని 108 వ సెక్షన్ క్రింద పోలీసులు ఎరస్టు చేశారు.

అండమా౯నుంచి తీసుకొనిరాబడిన రాజకీయ ఖైదీలను గురించి బెంగాల్ గవర్నమెంటు అనుసరించబోవు విధానమునకు తాను అంగీకరించనని గాంధీగారు అభిప్రాయ మిచ్చారు. ఆ విధంగా బెంగాల్ మంత్రులకు వ్రాయమని సుభాష్‌బోసుతో చెప్పారు.

సింధురాష్ట్రంలో ప్రజా విజయం.

చాలా కాలంనుంచి సింధు రాష్ట్రంలో పన్నుల విధానమును గురించి మంత్రులకు, యితర ఎసెంబ్లీ సభ్యులకు కలతలు ఏర్పడ్డాయి. సక్కూర్ ఆనకట్ట క్రింద సాగుబడిఅయ్యే భూములపై అదనపుపన్ను విధించాలని గవర్నరు ప్రయత్నించాడు. మంత్రులు కూడా అందుకు అంగీకరించారు. అందు నిమిత్తమై ఆర్డర్లుకూడా పంపారు. కాని, ఎసంబ్లీ యందలి వివిధ పార్టీలు యీ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. అధమం 12 నెలల వరకైనా యీ నిర్ణయాన్ని ఆచరణలో పెట్టకూడదనియు, ప్రజాభిప్రాయాన్ని ఎసంబ్లీ సభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకోకుండా యిట్టి ఆర్డర్లు పంపుట నిరంకుశత్వమనియు, కాబట్టి మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానం తెస్తామనియు తెలియజేశారు. ఎసంబ్లీలో కాంగ్రెసు పార్టీ సభ్యులు తక్కువైనప్పటికీ మంత్రులకు గల బలాన్ని చీల్చుటకు కాంగ్రెసుపార్టీ సభ్యులు వోట్లు చాలా సహాయం చేశారు. వీరుకూడా మంత్రివర్గానికి వ్యతిరేకంగానే నిలబడ్డారు. దీనితో మంత్రులకు గత్యంతరంలేక, 12 నెలల వరకు యీ సమస్యను ఆపివేయుటకు నిశ్చయించారు.

ముస్లింలీగ్.

కాంగ్రెసు-ముస్లింలీగ్‌ల రాయబారాలలో ప్రధానాంశములు రెండు: మొదటిది, యావద్భారత దేశమందలి ముస్లింల కందరికీ ముస్లింలీగ్ ప్రాతినిధ్యం వహించాలని కాంగ్రెసు గుర్తించాలట. రెండవది, కాంగ్రెస్-లీగ్ సంభాషణలలో ముస్లిం జాతీయ వాదులెవరూ ఉండకూడదట. లీగ్‌యొక్క పై కోరికలు రెండింటినీ కాంగ్రెసు వర్కింగుకమిటీ త్రోసిపుచ్చింది. కాని, మహమ్మదీయులు అల్ప సంఖ్యాకులుగా పొందుతూన్న యిబ్బందులను గురించి మాట్లాడుటకు వర్కింగు కమిటీ యెప్పుడూ సిద్ధమేననీ తెలియజేసింది.

పై తీర్మానమును గురించి ఆలోచించుటకు ముస్లింలీగ్ యొక్క కార్యనిర్వాహక వర్గం ఢిల్లీలో సమావేశమయింది. జిన్నా బహిరంగసభలో ఉపన్యసిస్తూ, ముస్లింలీగ్ మతసంస్థ కాదనియు, కాంగ్రెసే హిందువుల సంస్థఅనియు చెప్పాడు. ఇది నిజమైతే, దేశమందలి మహమ్మదీయులకు మాత్రమే లీగ్ ప్రాతినిధ్యం వహించాలని యెందుకు కోరాలి? చైనాలో కూడా మహమ్మదీయులు అల్పసంఖ్యాకులే. అయినప్పటికి వారు యితర మతస్థులతో ఐక్యమై, స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్నారు. జిన్నామాదిరిగా అమాయక ప్రజలలో మతోద్రేకాలను రేకెత్తించడంలేదు. లక్నోలో మాదిరిగా, జాతీయ పతాకముండగా క్రమ ముస్లింలీగ్ పతాకమును ఎగురవేయుటకు ప్రయత్నించటం లేదు.

ఇదేగాక, జిన్నా మరొక మాటఅన్నాడు. "కాంగ్రెసు బలముగల సంస్థ ముస్లింలీగ్ బలహీనమైన సంస్థ. ఈ రెండిటికీ సంధికుదరదు. ఒకవేళ కుదిరినా, కాంగ్రెసు సంధి షరతులప్రకారం నడచుకొనేటట్లు చేయుట కష్టం. అప్పుడు సంధిషరతులన్నీ ఒక కాగితంముక్కతో సమాన మవుతాయి."

జిన్నా మాటలవల్ల ముస్లింలీగ్ నాయకులతో రాజీ అసాధ్యమని స్పష్టమౌతుంది. అంతేకాదు, సుమారు 50 సంవత్సరములనుంచి భారతీయు లందరి యొక్క హక్కులకై పోరాడుతున్న కాంగ్రెసు సంస్థను అవమానపరచుటకు పూనుకొన్నాడు జిన్నా.

ముస్లిం ప్రజా సామాన్యమును జిన్నావంటి నాయకుల పలుకుబడి నుంచి తప్పించుటకు కాంగ్రెసు వారియొక్క కనీసపు హక్కులకై పూర్వంకంటె తీవ్రంగా పనిచేయాలి.

రాజాజీ వింతధోరణి

1930—31 సంవత్సరములలో జరిగిన జాతీయోద్యమంలో పాల్గొన్నందుకు పోగొట్టుకున్న ఆస్తులను, ఉద్యోగాలను తిరిగి యిప్పించవలసిందని మదరాసు ప్రధానిని కోరగా, బందరులో అయన ఈవిధముగా జవాబుచెప్పారు. "వాటిని తిరిగి యిచ్చుటలోనే దృష్టి అంతటినీ కేంద్రీకరిస్తే, రాబోయే పోరాటంలో మన పార్టీయొక్క బలం తగ్గుతుంది. కాంగ్రెసు యొక్క శత్రువులు యిప్పుడు నిశ్శబ్దంగానే ఉంటారు. కాని సమయం వచ్చినప్పుడు కాంగ్రెసును ఎదిరించుటకు సాహసిస్తారు"



కాని. బొంబాయి మంత్రివర్గం మాత్రం యిట్టి అనుమానాలలో యిరుక్కొనలేదు. జాతీయోద్యమంలో పాల్గొన్నందుకు రివెన్యూ గ్రామాభివృద్ధి, వ్యవసాయ శాఖలలో పోగొట్టుకొన్న ఉద్యోగాలు, పింఛన్లు తిరిగి యిచ్చుటకు తీర్మానించింది.

జాతీయ స్వాతంత్ర్య సంపాదనకు అవసరమైన ప్రతికార్యమూ కాంగ్రెసు మంత్రివర్గాలు చేసితీరాలి. కాంగ్రెసుకు శత్రువులు ఎల్లప్పుడూ యేదో

(మిగతా 16 వ పేజీలో)

నవశక్తి

3—8—38 బుధవారం

వర్కింగు కమిటీ సమావేశము.

వార్ధాలో గతవారము సమావేశమయిన కాంగ్రెసు వర్కింగు కమిటీ చాల ప్రధాన సమస్యలను పరిష్కరించవలసినది.

ఒక ప్రక్క డాక్టరు ఖరే గవర్నరుచేత శుక్లా మొదలగు ముగ్గురు మంత్రులను డిస్మిస్ చేయించి నూతన మంత్రివర్గమును ఏర్పాటు చేయడము; మధ్య రాష్ట్రములో కాంగ్రెసును బలహీన పర్చడమేగాక, దేశమంతటా కాంగ్రెసు ప్రతిష్ఠకు భంగము కలిగించింది. డాక్టరు ఖరేగారికి వ్యతిరేకంగా శుక్లాగారు కుట్రలు పన్ని ఉండవచ్చును. మరి అనేక తప్పిదాలు చేసియుండవచ్చును. ఖరే, తాను రాజీనామానిచ్చి క్రొత్త మంత్రివర్గమును ఏర్పరచకుండావుంటే, కాంగ్రెసు వర్కింగు కమిటీ వీరియువురి మధ్య తగాదాలను పరిష్కరించడానికి పూనుకొని యుండేది. కాని ఖరేగారి చర్యను ఆధారము చేసుకొని కాంగ్రెసులో చీలికలు కల్గించడానికి గవర్నరు ప్రయత్నించడమువల్ల వర్కింగు కమిటీని ఎదుర్కొన్న సమస్య కాంగ్రెసు శిక్షణను కాపాడి గవర్నరుకు తగిన జవాబు చెప్పడమే. ప్రజాతంత్ర ప్రభుత్వములో ప్రధాని మాట ప్రకారము, మిగిలిన మంత్రులు రాజీనామా నివ్వవలసిందే కాన తప్పు ఖరేది కాదనే అభిప్రాయము సరికాదు. భారతదేశములో నున్నది బ్రిటిషు ప్రభుత్వం; స్వతంత్ర పోరాటాన్ని అణచడానికి ఫెడరేషనును తేబోతూ ఉన్న బ్రిటిషు ప్రభుత్వం. అంతేగాని బాధ్యతాయుత భారతీయ ప్రభుత్వంకాదు. అందుచే గవర్నరు కాంగ్రెసులో చీలికలు కల్పించడానికి పూనుకొనినపుడు, వర్కింగు కమిటీ అతనిని, దానికి అవకాశమిచ్చిన ఖరేను తీవ్రంగా ఖండించడములో సరియైన పనియే చేసింది.

తిరిగి ఏకపక్ష మంత్రివర్గ నిర్మాణ కాలములో బహిష్కృతుడైన శుక్లాగారినే పార్టీ నాయకునిగా చేయడానికి వర్కింగు కమిటీ నిశ్చయము సాయపడిన మాట నిజమే. దీని మూలంగా తిరిగి కక్షలు రావడానికి అవకాశమున్న మాట నిజమే. కాని ఇరు పక్షలను జెండాను అనే, సేఠ్ జబ్బాడీ వంటి ప్రధానిత్వమును వర్కింగు కమిటీ కోరినను అంగీకరించనప్పుడు అస్సెంబ్లీ పార్టీ నిశ్చయానికే వదిలి వేయడములో వర్కింగు కమిటీ ఎట్టి పొరపాటును చేయలేదు.

మరోప్రక్క ముస్లింలీగు, తానొక్కటే మహమ్మదీయుల తరఫున మాట్లాడగల సంస్థయని కాంగ్రెసు అంగీకరించాలనీ, మరియేయితర మహమ్మదీయ సంస్థను అంగీకరించరాదనీ కోరిన షరతులను కాంగ్రెసు నిరాకరించి, దేశమందున్న ప్రజలందరి హక్కులకై పోరాడు జాతీయ సంస్థయని ప్రకటించడముకూడా ప్రోత్సాహకరంగా ఉంది.

ఆంధ్రరాష్ట్ర విషయములో అధికారము కాంగ్రెసునకు వచ్చిన పిదప తప్పక ప్రత్యేక రాష్ట్రము వస్తుందనీ ఈ లోపల ఆందోళన చేయవద్దనీ తీర్మానించింది. కాంగ్రెసు వ్యతిరేకులు దీనిని ఆధారముచేసుకొని తప్పుడు ప్రచారము సాగించడానికి అవకాశము కలుగుతుంది. నేడు ఆంధ్రరాష్ట్ర విషయమై జరుగుచున్న ఆందోళన స్వాతంత్ర్య పోరాటానికి కావలసిన పౌరసత్వ హక్కులకై ప్రజా సామాన్యపు కనీసపు హక్కులకై జరుగవలసిన ఆందోళనను పోరాటాన్ని వెనక్కి నెట్టివేసింది. సత్వర స్వరాజ్య సంపాదనకు, తద్వారా ఆంధ్రుల విజ్ఞానానికి రాజకీయ ఆర్థిక వికాసానికి ఆంధ్రరాష్ట్రము కావలయునని ఆంధ్రుల కోరిక. అందుచే స్వాతంత్ర్య పోరాటాన్ని వెనక్కినెట్టకుండగాక, మిగిలిన మన హక్కులకోసం ఏలా ఆందోళనచేస్తున్నామో ఆలానే అలాంటి హక్కులలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణము కూడా ఒక హక్కు అని ఆందోళన సాగించవలయునని కాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మానించి యుండవలసింది. అప్పుడు కాంగ్రెసు వ్యతిరేకుల ఎత్తుగడలను భగ్నముచేసి యుండేది. ఆంధ్రులలో అసంతృప్తి పెరిగించి యుండేది కాదు. ఆంధ్ర రాష్ట్రాందోళన ఫెడరేషనును భగ్నం చేయడానికి సాధనమయ్యేటట్లు చేసియుండేది.

సరిహద్దు రాష్ట్రములో నిర్బంధ శాసనములను రద్దుచేస్తూ శాసనసభ చేసిన బిల్లును గవర్నరు నిరాకరించాడు. ఒరిస్సా పెన్షన్ బిల్లుల నింతవరకు గవర్నరు ఆమోదము తెలియజేయలేదు. సింధు రాష్ట్రములో మంత్రులను కాదని పన్నులను హెచ్చించాలని గవర్నరు పట్టుపట్టుచున్నాడు. ఈ విషయములగూర్చి ఎట్టి చర్య తీసికోవాలో వర్కింగుకమిటీ సూచించక పోవడము చాల విచారకరము. మన స్వాతంత్ర్య పోరాటము ముందుకు వెళ్లడానికి తగిన సూచనను ఇవ్వకపోవడమే అవుతుంది.

కాంగ్రెసు రాష్ట్రాలలోని రాజకీయ ఖైదీల నందరిని (బొంబాయిలో షోలాపూరు ఖైదీలను తప్ప) విమువలచేసినా, పంజాబు, బెంగాలు రాష్ట్రాలలోని రాజకీయ ఖైదీల విముక్తికోసం ఎట్టి ఆందోళన, పోరాటము సాగించవలయునో సూచించలేదు. 16 సంవత్సరములు ప్రభుత్వపు చెరలో మమ్ముగొట్టి స్వేచ్ఛగా విప్లవ కార్యాలందు నిమగ్నుడై యుండిన పృథ్వీసింగును, గాంధి మహాత్ముని సలహాపై ప్రభుత్వానికి తన్నుతాను అప్పజెప్పుకొనినను, ఇంతవరకు విముదల చేయకపోవడమేగాక బొంబాయి నుండి రావల్పిండికి మార్చారు. దీని విషయమై కాంగ్రెసు వర్కింగుకమిటీ ఎట్టి ఆందోళన ఆరంభించలేదు. ఇదికూడ స్వాతంత్ర్య యోధులకు ఆశాభంగము కల్గిస్తుంది; సామ్రాజ్యవాదులకు సంతసము కలిగిస్తుంది; వారు రేగడానికి అవకాశము కలిగిస్తుంది.

అన్ని రాష్ట్రాలలోను రైతులయొక్క, కార్మికులయొక్క కోర్కెలను ఒకే రీతిగా పూర్తిగావించడము లేదు. కొన్ని కాంగ్రెసు ప్రభుత్వాలు కాంగ్రెసు ఎలెక్షను మానిఫెస్టోలో అనేక అంశాలను ఇంతవరకు ఆచరణలో పెట్టడానికి ప్రయత్నమే చేయలేదు. ఈ విషయములోకూడ వర్కింగుకమిటీ ఒక నిశ్చిత కార్యక్రమము ఇవ్వలేదు.

అన్నిటికన్న ముఖ్యమైనది మనదేశములో ఫెడరేషనును నెలకొల్పాలని బ్రిటిషు ప్రభుత్వము ఎంతో తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మన మంత్రులను బలహీన పర్చడానికి, ఈ కాంగ్రెసును బలహీన పర్చాలనీ, ప్రజా ఉద్యమాన్ని అణగద్రొక్కడానికీ ప్రయత్నిస్తోంది. ఫెడరలు రాజ్యాంగ విధానములో ఎట్టి మార్పులు చేయబడవని ఇండియా మంత్రి ఒకప్రక్క ఘోషిస్తూ ఉన్నాడు. అయినా సత్యమూర్తి ఏవో మార్పులు వస్తాయని, వస్తే ఫెడరేషనును అంగీకరించవచ్చునని ప్రచారము ఆరంభించాడు.

ఫెడరేషనును అమలులోకి తేవడానికి చేసే ప్రయత్నాలను భగ్నము కావించడానికి, ఫెడరేషననే భగ్నము కావించి కాన్‌స్టిట్యూయంటు అస్సెంబ్లీని సమావేశ పరచడానికి తమ దృఢనిశ్చయాన్ని తిరిగి వెల్లడించలేదు. ఒక కార్యక్రమాన్ని సూచించలేదు. కాంగ్రెసు సమయానికి ఇప్పటికీ పరిస్థితులేమీ మారలేదని చెప్పుతూ ఈ సమస్య ఎత్తుకోలేదు.

ఫెడరేషనును భగ్నము కావించడానికి బ్రిటిషు ఇండియా రాష్ట్రములతో పాటు, స్వదేశ సంస్థానములలో కూడ ప్రజాపోరాటాన్ని పూర్తిగా ప్రజ్వరిల్ల చేయాలసి యుంటుంది. గత ఆరుమాసాలనుండి, స్వదేశ సంస్థానాలలో ప్రజా ఉద్యమము తీవ్రంగా చెలరేగుతూ ఉంది. మన్యా, పాలా, రామదుర్గ, నీలగిరి సంస్థానాలలో ప్రజలను వారి పోరాటాలను మెచ్చుకొనుచు అభినందించిందేకాని, స్వదేశ సంస్థాన ప్రజల పోరాటాన్ని మరింత పెంపొందింప జేయడానికినీ, బ్రిటిషు ఇండియా రాష్ట్రాలలోని ప్రజాఉద్యమమునకును. స్వదేశ సంస్థానాల ప్రజాఉద్యమానికీ ముడి పెట్టి ఫెడరేషనుకు వ్యతిరేకంగా పోరాటమును ఆరంభించడానికినీ, కాంగ్రెసు వర్కింగుకమిటీ ఎట్టి సూచనలు ఇవ్వలేదు. స్వదేశ సంస్థానాధీశులను కూడ మనలో కలుపుకోగలమనే వెర్రినమ్మకము కాంగ్రెసు నాయకులలో కొంతమందికి ఉండబట్టే వర్కింగుకమిటీ ఇట్టి తటస్థ విధానాన్ని అవలంబిస్తూ ఉంది.

అయినా కర్తవ్యము స్పష్టమే. యుద్ధానికి సిద్ధపడుతూ మనలను బానిసలుగా ఉంచి, మన పరిశ్రమలను మన ముడి సరుకులను, మన ప్రజలను ఉపయోగించుకోడానికి బ్రిటిషు ప్రభుత్వము మనపై రుద్దబోతూఉన్న ఫెడరేషనుకు వ్యతిరేకంగా ఆందోళన ఆరంభించాలి. దానికి వ్యతిరేకంగా దినోత్సవము జరిపి మన దృఢనిశ్చయాన్ని ప్రకటించాలి.

గాంధీవాదములో

నిజంగా 'సత్య అహింస'లు ఉన్నాయా?

సోమనాధలహరీ

'గూండా'లకుగూడ అహింస

అహింస "నియద్వేగాన్ని దానంతటిదే పరిష్కరిస్తుంది." (హరిజన మే 21, పేజీ 121) అని చెప్పటం అహింసకు క్రొంగొత్తిగా జేర్చిన సుగుణం. గాంధీవాదులూ, సాధారణంగా ప్రజలూ గాంధిజం అంటే అహింస అని లెక్క వేస్తారు. అహింసకు రోజురోజుకూ క్రొత్త కొత్త అర్థాలు మూఢవిశ్వాసపు సుగుణాలు కల్పించడంచేత, నిజంగా 'గాంధిజం' అహింసా పూరితమేనా అని పరీక్షించాలని ఉన్నది.

అల్లాహాబాదు మత కలహాలనుగూర్చి వ్రాస్తూ మహాత్ముడు ఇలా వ్రాశాడు.

"మన మంత్రులు, పోలీసుల్ని, మిలటరీని పిలచారని విని సిగ్గుపడ్డాను........ కాంగ్రెసు పోయిందా? బ్రిటిష్‌వారు జయించారా?" అని తలచాను. అలాంటి పరిస్థితులలో మనఅహింస ఎందుకు విఫలమయినది? అది బలహీనుల అహింసయా? గూండాలు (రౌడీలు) నైతము మన విశ్వాసం నుండి మనల్ని కదల్చరాదు. మనచేత "మేము మిమ్ములను జైళ్లకు పంపుతాము. అవసరమైతే కాల్చి పారవేస్తాం" అని చెప్పించరాదు. వారుకూడా మన దేశీయులే. వాళ్ళు మనల్ని చంపితే, చంపనీయాల్సిందే. సంఘటితమైన హింసను బలహీనుల అహింసతో ఎదిరించరాదు. ధైర్యముగల వారవలంబింసగల ఒక్క అహింసతోనే ఎదుర్కోవాలి"

(హరిజన్ ఏప్రిల్ 2, పేజీ 64)

అల్లాహాబాదులో మతకలహాలు తీవ్రంగా వృద్ధిచెందాయి. ఎవరో కొందరు స్వార్థపరులచే మూఢనమ్మకాలుగలవారు పురిగొల్పబడి హరంగంగా, లా, అండ్, ఆర్డరును ధిక్కరించారు. వాళ్ళకి నిజంగా అలా చేయడానికి కారణమూలేదు కష్టాలూ లేవు. అనవసరంగా అమాయక ప్రజల రక్తం ప్రవహించబడింది. కాంగ్రెస్ ప్రతిష్ఠను భగ్నం కావించాలని (ఈ విధంగా) ప్రయత్నాలు జరిగాయి. అయినా, మన మంత్రులు "పోలీసు సహాయం, మిలటరీవారి సహాయం కోరియుండవలసినది" గాదట! గూండాల యెడలకూడా అహింసా వ్రతులై యుండవలెనట !!

నిజమే, ఈ అహింసా సిద్ధాంతాన్ని ఉన్నదున్నట్లుగా అంతా, మనం ఒప్పుకొన్నట్లయితే —చాలామందికి ఇది అబ్బర్ధుగా కనపడినా— పైన చెప్పినట్లు చేయాలిసి ఉంటుంది. గాంధిగారు దానికే అంటి పెట్టుక కూర్చుంటారు. అందుకు మహాత్మునికి అభివందనాలు.

ఇష్టములేని సత్యాన్ని విడిచిపెట్టడం.

కాని, గాంధిగారు గవర్నమెంటు కాని మంత్రులుగాని గావించిన హింసకు అంత నిక్కచ్చిగా మాటాడుతూ వచ్చారా? ఈ మత కలహాలు జరిగినరోజుల దాదాపునే చీరాలలో కాల్పులు జరిగాయి. లాకౌట్‌చేసి, మిల్లు యజమానులు వారి భృత్యం గడవకుండా జేశారు. సమ్మె భగ్నంచేసి యజమానులు పని చేయించుకోవాలని చూస్తుంటే, ఇతర కార్మికులను పోసందా చేయడానికి ఫ్యాక్టరీ ముందు కార్మికులు సమావేశమయ్యారు. పోలీసులు మామూలుగా చెపుతూ వచ్చినట్లే, చీరాలలో తమపై రాళ్ళు రువ్వారని చెప్పారు. లాఠీఛార్జి జరిగింది, తుపాకి గుండ్లు పేల్చారు. ఇద్దరు వెంటనే మరణించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిలో ఒకడు హాస్పిటలులో మరణించాడు. ఎంతో వెనుకా ముందూ ఆలోచించి మద్రాసు మంత్రి వర్గం ఒక ఐ. సి. యస్. ఉద్యోగిని విచారించడానికి జడ్జీగా వేశింది. ఆయన పోలీసుల కాల్పులను సమర్థించాడు. ఈ కాల్పులు దేశాన్నంతా కలవర పరచాయి. ఈ పోలీసుల దౌర్జన్యాన్ని, కాంగ్రెసు కమిటీలు, ట్రేడ్ యూనియన్లు, చివరకు ముస్లింలీగులు, బార్ అసోసియేషన్లు సైతం ఖండించుచూ తీర్మానించాయి. గుంటూరు జిల్లా కాంగ్రెసు కమిటీ నిర్ణయించిన విచారణ సంఘం, కార్మికులు శాంతముగా ఉన్నారనీ, పోలీసులే దౌర్జన్యం చేయాలని చేశారనీ తెల్పారు. ప్రభుత్వ విచారణ కమిటీ రిపోర్టును ఖండిస్తూ, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం, ఒక అనధికార విచారణ కమిటీ కావాలని అడిగింది! ఇదంతా పత్రికలలో చదివాం.

గాంధిగారు, మతమూఢ విశ్వాసాలతో హంతకుడయిన వాని యెడల — దొంగచాటుగా పొడిచే 'గూండా'ల యెడల-అహింస అంటారు. ఒకవేళ కార్మికులే హింస గావించారను కొందాం. అయినప్పటికీ గాంధిగారి సిద్ధాంత ప్రకారం, గాంధిగారు, ఆయన శిష్యులు ('అహింసావాలా'లు) కాంగ్రెసు మంత్రివర్గం గావించిన హింసకు అసమ్మతి చూపి యుండాలసిందేగా!

కాని గాంధిగారి ప్రకటనలలోగాని, ఉపన్యాసాలలోగాని ఈ విషయం ఎంత వెదికినా కన్పించదు. 'హరిజన్' పత్రిక ఫైలుతీసి ఫిబ్రవరినుండి మే వరకు వెదకినా, ఒక అక్షరంకూడా దాని విషయం కన్పించదు. అది కావాలని విడిచిపెట్టారు. దేశంలో ఇది జరగలేదా అన్నట్లు నిర్లక్ష్యపరచారు.

"మీరు అహింస మీద సూక్తాలు పల్కుతున్నారు. సత్యానికీ, కాంగ్రెసు నైతిక జీవనానికీ మీరే అంతా పోషణకర్తయొక్క బాధ్యత తీసుకొంటున్నానని తెల్పుచున్నారు. మరి ఈ చీరాలకాల్పులు, నిరాయుధ ప్రజలపైన కాల్చడం, పచ్చి హింస కాదా? నిజమును మరుగుపర్చడం అబద్ధం చెప్పినంత ఏహ్యకరమైనది కాదా? గవర్నమెంటు హింసను కాంగ్రెసు మంత్రులు సమర్థించడంచేత, "కాంగ్రెసు నీతికి" భంగం కల్గలేదా !!" ఈ ప్రశ్నలు నిజంగా గాంధిజం అహింసా పూరితమేనా యని సందేహానికి తావిస్తాయి. "సత్యముల" లిస్టులోనుంచి హితవుకాని "సత్యాన్ని" గాంధీజం విడచిపెడుతుందా? అని ఆశ్చర్యం గల్గుతుంది.

నిర్బంధ విధానాన్ని సమర్థించడం.

కొన్ని నెలల వెనక్కిపోదాం. కాంగ్రెసు మితవాదులు ఇష్టపడని రాజకీయాలలో పాల్గొనే సోషలిస్టుల, కమ్యూనిస్టులపై నిర్బంధ విధానం కొనసాగుచూ ఉన్నపుడు దేశంలో ఒక తీవ్ర ఆందోళన చెలరేగింది. కాంగ్రెసు మంత్రివర్గాలకు వ్యతిరేకంగా దేశంలో తీవ్ర ఆందోళన జరిగింది. ఎక్కువగా మితవాదుల ప్రాబల్యం గల వర్కింగు కమిటీ, గాంధిగారి అహింసా సత్యాలచేత, ఆవేశము పొందిన వర్కింగు కమిటీ (అలా అని వారే రోజు రోజూ ప్రకటనలు గావిస్తూంటారు.) కాంగ్రెసు మంత్రివర్గాల నిర్బంధ విధానాన్ని సమర్థించుతూ తీర్మానించింది. (జనవరి 1938).

"........మంత్రులు, పౌర స్వేచ్ఛ ప్రజాస్వామ్య సిద్ధాంతాల ఆధారంతో నడుచుకోవాలి. నిర్బంధం కంటె, ఒప్పించుటకు యత్నించాలి. కాని నిర్బంధ విధానాన్ని తొలగించు కోర్కెఎంలో యున్నను దానికి విరుద్ధంగా నిర్బంధ విధానము మంత్రులకు అవసరము కావచ్చును. అలాంటి పరిస్థితులలో, మంత్రులు, తప్పకుండా, దానికి పూనుకోవాలి. హింసగాని, హింసను పురిగొల్పుట గాని, మతకలహాలు కల్గినపుడు గాని మాత్రమే అట్టి నిర్బంధ విధానానికి పూనుకోవాలి."

ఈ తీర్మానం గాంధిగారితో దీర్ఘకాలం చర్చింప బడ్డాకనే వ్రాయబడింది. కొందరు గాంధిగారే దీన్ని వ్రాశారంటారు. ఇది నిజమయినా కాకపోయినా, గాంధిజీ సిద్ధాంతాలకు ఛాంపియన్లు అనదగిన పటేల్, కృపాలినీ వంటివారు, దానిని సపోర్టు చేశారు. ప్యాసయింది!

ఈ తీర్మానంలో కాంగ్రెసు మితవాదులు, మంత్రివర్గాల ద్వారా, తమ కిష్టములేని రాజకీయాలను, హింసను పురికొల్పునను వంకతో, అణచుతారనే భయం (నిజానికి షోలాపూర్‌లో అదే విధంగా చేశారు.) వదలిపేసినా, కాంగ్రెసు 'హింసను పురికొల్పటాన్ని' అరికట్టడానికి 'హింస' నుపయోగించడానికి అనుమతిస్తుంది.

దీనితో గాంధిగారి ప్రేమసూత్రం ఎలా సరిపోతుంది? పటేల్, కృపాలినీ మొదలైన అహింసా—సత్య సిద్ధాంత వీరులు, తమ గురువుగారి సిద్ధాంతం ఇలా దిగజారుతుంటే ఎందుకు ఊరుకున్నారు? పైగా గాంధిగారు దీన్ని ఆపడానికి ఎందుకు ప్రయత్నించలేదు. ఈ విషయమై నోరు మెదల్చకుండా ఉండటం వల్ల, గవర్నమెంటు హింసా సిద్ధాంతానికి పరోక్షపు సపోర్టును గాంధిజీ ఈయలేదా?

"హిస్ మాస్టర్స్ వాయిస్"ను బాగా భాష్యీకరించే మహదేవ దేశాయిగారు, పై నిర్బంధ విధానాలను గురించి వ్రాస్తూ 1937 డిశంబరు 18వ తేదీన "పౌరస్వేచ్ఛ అంటే యేమిటి?" అంటూ వ్రాశారు.

"స్వాతంత్ర్యమంటే లైసెన్సు అనికాదు. అహింసా సత్యాలకు కట్టుపడిన కాంగ్రెసు 'పౌరసత్వ హక్కుల' కొరకు నిలబడిందంటే అర్థము 'అహింసా సత్యములు' అనే షరతులతో గూడిన స్వేచ్ఛకే అని తెలుసుకోవాలి."

మరొక సంచికలో ఆయన ఇంకా విపులీకరించాడు.



గాంధీజీ

"వైషమ్యము కల్గించుటకు గాని, వర్గ కలహము తెచ్చుటకు గాని, హింసను పురికొల్పడం, కాంగ్రెసు మంత్రులుకూడా సహించలేరు." (హరిజన్ 8 జనవరి 1938).

వీటి అర్థం ఏమిటి? అహింసను దాటిపోయే స్వేచ్ఛకు అడ్డు తగులాలి. అంటే 'హింసను హింసతోనే అణచాలి' అని ఆయన భావం.

ఈ దీరుల అహింసా సూత్ర ప్రకారం 'గూండా'లను ప్రేమించు సూత్రం ఏమవుతుంది? పటేల్, కృపాలినీ వంటివారల నుండి 'అహింసా యుతమైన 'ప్రేమ'ను పొందాలంటే, ఆ 'గూండా' తన పొట్టకోసం పోరాడే కార్మికుడుకాగూడదు. సామ్రాజ్యవాదాన్నికూలద్రోయడానికి పోరాడే సోషలిస్టు కాని, కమ్యూనిస్టు గాని కాగూడదు. ఒకచోట వర్తించేది ఇంకోచోట వర్తించదు.

ఇంకా సందేహం ఎక్కువ అవుతున్నది. నిజంగా గాంధీజీ సత్య—అహింసలకు మొక్కవోని ఛాంపియనా అగునా? ఇంకా కొంత ముందుకు పోదాం.

అహింస—కాంగ్రెస్.

ఏప్రియల్ 9వ తేదీ 'హరిజన్'లో మహాత్ముడు "కాంగ్రెసువారు, ప్రతివారూ అహింసకు కట్టుపడే ప్లెడ్జిపై సంతకం చేయాల్సి వుంటుంది," అని వ్రాశాడు. అందరూ ఇది నిజమే ననుకుంటారు. కాని ఇది నిజమా? నేను మెంబరుగా చేరుతూ ప్లెడ్జిపై సంతకం చేసినపుడు, ఇలా వ్రాసివుంది.

సత్యం—అహింస

(వెనుక పేజీ నుండి)

"కాంగ్రెసు యొక్క ఆశయం పూర్ణ స్వరాజ్యమును హిందూదేశ ప్రజలద్వారా శాంతియుతంగానూ, న్యాయబద్ధంగానూ (లెజిటిమేట్) పొందుట."

శాంతియుతంగా ఉండటం అంటే, ఇతరుల శాంతిని మీరు నాశనం గావించాల్సి అక్కరలేదు. అంటే మీరు ఇతరులు చేయాల్సి లేదని. హింసనుండి రక్షించుకో నవసరము లేదని అర్థంకాదు. శాంతియుతమైన పద్ధతులు అంటే ఆత్మరక్షణ వలదని చెప్పదు. శాంతియుత విధానం అంటే, దౌర్బల్యం అని అర్థంకాదు. ఇతరుల హింసాయుతమగు బెదిరింపును శక్తి వంతంగా ఎదుర్కొనుట తప్పుకాదు. అది న్యాయబద్ధమైనది కూడ. (లెజిటిమేట్)

1935లో బొంబాయి కాంగ్రెసులో, "శాంతియుత, న్యాయమైన పద్ధతులకు" బదులు "అహింసా, సత్య పద్ధతుల"పై అని కాంగ్రెస్ సిద్ధాంతాన్ని మార్చడానికి ప్రయత్నాలు జరిగాయి. కాని అధిక సంఖ్యాకులు దీన్ని అంగీకరించలేదు. దీని అర్థమేమిటి? అధిక సంఖ్యాకులగు కాంగ్రెస్ వారికి 'శాంతియుత' 'అహింసాయుత' పద్ధతులకు గల భేదం తెలుసునన్న మాట. వారు తెలుసుకొనే "శాంతియుతం" అనే పదాన్ని కోరారన్న మాట.

సత్యము పేరిట, కాంగ్రెసులో ఒక పక్షము వారి అవసరాల కనుకూలంగా నిర్మింపబడిన పరస్పర విరుద్ధమగు సిద్ధాంతాన్ని, యావత్ కాంగ్రెసు పైన రుద్దాలని చూచిన పుడు; నిజమైన కాంగ్రెసు ప్లేట్ఫారంపై నిలబెట్టి దానికి నిర్బంధ విధానములను పైనుండి రుద్దుకొను చున్నపుడు; గాంధిజం అహింసా సత్యములకై నిల్చునదని తలంచడం ఎలా?

చౌరీచౌరా తత్వం.

ఇంకొక ఉదాహరణ తీసికొందాం. నిజాపూర్ జైలులో ఒక ఖైదీని కొరడాతో కొట్టారు. అతడు సాధారణ ఖైదీ కాదు. రాజకీయ ఖైదీల దినోత్సవం సల్పుచున్న సందర్భాన షోలాపూరులో అరెస్టు చేయబడిన రాజకీయ ఖైదీ. కాంగ్రెసులో గూడుపుఠాని చేసిన అధికారులు, మంత్రులు, అతనిని రాజకీయ ఖైదీగానే ఎంచలేదు. అతనిని ఒక క్రిమినల్ ఖైదీగా ఎంచారు. పైగా కొరడా దెబ్బల ప్రసాదం!

దేశమంతా కోపమూ అసంతృప్తి చూపింది. కలకత్తా మేయర్ నైతం కొరడాలతో కొట్టుటను ఖండించారు. చాలమంది ప్రముఖ కాంగ్రెసు వాదులు కూడ దీనిని ఖండించారు. అమానుషమైన, పిరికితనంతో గూడిన ఇలాంటి హింస కంటె మరేమైనా ఉంటుందా? ఎవరైనా ఆత్మరక్షణ చేసికోగల వానిపై ఒక దెబ్బ వేయుటలో కొంత అర్థం ఉండవచ్చును. కాని జైళ్లల్లో మీ చేతుల్లో బంధింపబడిన వానిపై హింస గావించడం కంటె, పిరికితనమూ, నైతిక పతనమూ ఉందా? ఒక యుద్ధ ఖైదీని కొట్టడం ఎలాంటిదో ఇదీ అంతే.

ఈ దురంతాన్ని ఖండించడానికి, అహింసా వ్రతులగు మహాత్ములు, అతని అనుచరులు పూనుకుంటారని ప్రతివారు ఆశిస్తారు. అహింసా వ్రతులు కాని వారిని నైతం, మానవత్వం అనేది, వారిని ఈ దురంతాన్ని ఖండించుట తమ విధియని యనుకొనునట్లు చేసింది.

కాని ఒక్కమాట — మహాత్ముని నుండి గాని—అజేయుడగు మహాదేవ దేశాయి నోట నుండి గాని వచ్చిన పాపాన పోలేదు! మహాత్ముని అనుచరులు 'అహింసను' మరచి పోయారా? ఈ ఘోరమంతా కాంగ్రెసు గవర్నమెంటు (బొంబాయి) క్రిందనే జరుగుతూంటే. దేశం అంతా గగ్గోలు పెడుతూంటే దేశాయిగారు ఈవార్తను అణచివేసి ఇంకో వ్యాసంలో తయారయ్యారు. "చౌరీచౌరా తత్వం" అని వ్రాసేరు. (మే 21, 1918) ఆయన అస్పష్టమైన ఒక ఘటన తీసుకొని చెప్ప మొదలెట్టారు.

ఒక గ్రామంలో అరెస్టు చేయడానికి వెళ్ళిన పోలీసులలో ఒకరిని దిగంబరుడినిజేసి పట్టుగొయ్యకు కట్టివేశారట. సబిన్స్పెక్టరు వచ్చి చూశారు. తన సోదరుడు బంధింపబడటం చూచి 'రివాల్వరు'ను ఉపయోగించారు'. ఎవరిమీద? నిరాయుధులగు ప్రజలపైన. "ఇద్దరికి గాయాలు తగిలాయి." అప్పుడా గుంపు ఇనస్పెక్టరును నిరాయుధునిజేసి అతన్నికూడా పట్టుగొయ్యకు కట్టారు.

దేశాయిగారి రిపోర్టు ప్రకారం, సబ్ఇనస్పెక్టరు రివాల్వరుతో ఇద్దరిని గాయపరిచారు కాని ప్రజలు అతన్ని నిరాయుధుణ్ణి చేసి బంధించారు.

యు. పి. మంత్రులు, మత కలహాలను అణచాన్ని గురించి వ్రాసిన 'హరిజన' పత్రిక సిద్ధాంత ప్రకారం గాడిపోయినా, సాధారణంగా మహాదేవ దేశాయి, ఈ గ్రామస్థులను, ఇనస్పెక్టర్ యొక్క హింసను ఖండిస్తారని ప్రతివారూ ఆశిస్తారు.

కాని విచిత్రమేమంటే, "గూండా" లను సైతం ప్రేమించాలన్న గాంధిగారి శిష్యుడు మహాదేవ దేశాయి, ఇనస్పెక్టర్ కాల్చడం గాని, గ్రామస్థుల గాయాలను గూర్చిగాని ఏమనలేదు సరిగదా గ్రామస్థులను కఠినముగా మాటిస్తారు! ఆయన ఇలా వ్రాశారు.

"పోలీసు ఆఫీసర్లను అతిక్రమించి, నిరాయుధులగావించి, పట్టుగొయ్యకు కట్టి, దోపిడి చేసారను వార్తలు నిజమే అయితే, గ్రామస్థులు 'లా'ను తమ-చేతుల్లోకి లాక్కొనడాన్ని - అవతల వాళ్లు ఎంత రెచ్చగొట్టినా సమర్థింపదగిన విషయం గాదు........ ఇది "చౌరీచౌరా"ను జ్ఞాపకం తెస్తుంది.

కాంగ్రెసు రాజ్యం ఇంకా రానేలేదు. దాని అస్పష్టమగు నీడయే, మనలను ఇంతదూరము లాక్కొనివెళ్ళి నిహాగల్గించితే, ఇక నిజంగా కాంగ్రెసు రాజ్యం వస్తే ఏమవుతుందో అని ఆశ్చర్యపడాలి!

త్వరలోనే కాంగ్రెసు రాజ్యం ఆచరణలోకి రాదనుభయం లేదు, కాని, "అహింసా" పునాదులను వేయుటలోనూ, వేయక పోవడంలోనే స్వరాజ్యభవన నిర్మాణమో, నాశనమో ఆధారపడి ఉంటుంది."

దీనికి వ్యాఖ్యానం అవసరమా?

(ఇంకా ఉంది.)

—న్యూఏజ్ నుండి.

ప్రధాని పర్యటనము: ★ ★

ఆంధ్ర విద్యార్థుల కష్టాలు

ప్రధాన మంత్రిగారి ఆంధ్రరాష్ట్ర పర్యటనములో విద్యార్థిలోకానికున్నూ తమ కష్టాలను వెల్లడి చేసుకోటానికి వీలుకల్గినది. గుంటూరు, బందరు, ఏలూరు, కాకినాడ, విశాఖపట్టణము మొదలైనచోట్ల ఉన్న విద్యార్థి సంఘాలు రాజాజీకి మహజర్లుపెట్టి తమకష్టాలను తెలియజేశారు. కాని ఫలితం చాలా కొంచెం మాత్రమే. ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘం యీక్రింది మహజరును రాజాజీకి యిచ్చింది.

విద్యార్థుల కష్టాలు.

(1) కాలేజీలలో ఇంటర్; బి. ఏ; బి. యస్. సీ. లరగతుల జీతాలు ఎక్కువ చేయడం.

(2) రాబోయే "వార్ధాస్కీము"లోని స్వయం సహాయక పద్ధతి.

(3) క్రొత్తగా విద్యార్థులకు వెలుగజేసిన రాజకీయ నిబంధనలు.

(4) విద్యాలయాధికారులకు విద్యార్థులను శిక్షించడానికి మరికొన్ని అధికారాలు యిచ్చుట.

(5) ఆంధ్ర విశ్వవిద్యాలయము యొక్క మెడికల్, కామర్స్ డిగ్రీలను గుర్తించుట.

(6) ఆంధ్రరాష్ట్రావశ్యకత.

(7) ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘమును గుర్తించుట.

(8) పరీక్ష వేతనాలు కనీసము 25% తగ్గించుట.

(9) కెల్సన్ పరీక్షలు రద్దుచేయుట. పరీక్ష ఫలితములు 75% వరకును అభివృద్ధిచేయుట.

(10) నిరుద్యోగ నివారణ సంఘం (Unemployment Bureau) ఒకదానిని స్థాపించి విద్యార్థులకు జీవనోపాధి కల్గునట్లు చేయుట.

(11) పౌరసత్వ హక్కులను కాపాడుట.

దాదాపు రాష్ట్రమంతటా కూడా విద్యార్థి సంఘాలు యీలాంటి మహజర్లనే రాజాజీకి పంపినవి. కాని ప్రధాన మంత్రిగారి వద్దనుండి అన్నిటికీ జవాబు రాలేదు. జీతాలు ఎక్కువ చేసినందులకు కారణము, హరిజనులకు ఉచిత విద్య యివ్వడానికే గాని, ఉన్నత విద్యలను తగ్గించడానికి కాదట, రాజకీయ నిబంధనలను గూర్చి కాకినాడలో చెపుతూ, పూర్వం ఉన్న నిబంధనలను అన్నిటిని రద్దు చేశాననీ ఇప్పుడు చేసిన మార్పు ప్రకారం ఏ పార్టీకైనా కార్యనిర్వాహక వర్గంలో సభ్యత్వం విద్యార్థికి ఉండ గూడదనీ, విద్యార్థు లెవ్వరూ ఎన్నికలలో పాల్గొనరాదనీ, తదితర విషయాల్లో సంపూర్ణ స్వాతంత్ర్యంతో మెలగ వచ్చుననీ చెప్పారు. ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘాన్ని గుర్తించమంటే మీకు కష్టాలు లేవని గుంటూరులో అన్నటువంటి రాజాజీ కాకినాడలో కాలేజీ అధికారుల చర్యలు తెలిసికొని రాష్ట్ర విద్యార్థి సంఘాన్ని త్వరలో గుర్తిస్తానని వాగ్దానం చేశారు. అధికారులు అన్యాయంగా ప్రవర్తించినపుడు ప్రభుత్వానికి తెలియబరచ వలసిందని కూడా చెప్పినారు. విశాఖపట్టణంలో విద్యార్థులకు చెప్పిన జవాబు చాలా విపరీతంగా వుంది. డిగ్రీలు గుర్తించటం కోసరం తనతో పోట్లాడటం తెలివి తక్కువనీ, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చాలా దుర్మార్గమైనదనీ, వాళ్ళంతా మెడికల్ విద్యార్థులను కష్టపెట్టటానికి ప్రయత్నిస్తున్నారనీ, కాబట్టి విద్యార్థులంతా తనతో కలిసి ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌తో పోట్లాడాలనీ రాజాజీ చెప్పారు. ఈ ధోరణి చూస్తే విశాఖపట్టణం విద్యార్థుల నుండి తప్పించుకోడానికే రాజాజీ యిట్లు చేశారని అనుమానంగా ఉంది. ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌తో యుద్ధం చేస్తున్నానని చెప్పటయే గాని ఇంత వరకు ప్రభుత్వం ఏంచేసిందో తెలియ చెయ్యలేదు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌లో పోట్లాటానికి రాజాజీకి సహాయం చెయ్యమంటే మెడికల్ విద్యార్థులు నోరు మెదల్పకుండా ఉండటమే కావాలు.

మొత్తంమీద ఆంధ్రరాష్ట్ర విద్యార్థులు ప్రభుత్వంనుంచి పొందిన లాభం ఏమీ లేదనే చెప్పొచ్చు. రాజకీయ నిబంధనాలను గురించి కాకినాడ, నెల్లూరు మొదలైనచోట్లలో చెప్పిన విషయాలుపైన చెప్పబడినవి. కాని మద్రాసు ఎడ్యుకేషనల్ రూల్సులో యీవిధముగా రాజకీయ స్వాతంత్ర్యము గూర్చి చెప్పబడలేదు. "తీవ్ర రాజకీయములలో పాల్గొనకూడదు" అని ఉన్నది. కాబట్టి ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘము మద్రాసు రాష్ట్ర విద్యార్థిసంఘము కలసి రాజాజీ గారి పర్యటనములో చేసిన వాగ్దానములు నెరవేర్ప వలయునని ప్రభుత్వమునకు డిప్యుటేషన్ ద్వారా తెలియజేయ వలయును. రాజకీయ స్వాతంత్ర్యమును గూర్చి రాజాజీ చెప్పిన ప్రకారముగ ప్రభుత్వము ప్రకటన ద్వారా తెలియజేయని యెడల విద్యార్థుల పరిస్థితులు పూర్వపురీతినే యుండును. ఈ విషయమును గూర్చి ప్రభుత్వము ప్రకటన గావించునట్లు ఆంధ్ర విద్యార్థులందరు సాధించవలెను. ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘమును త్వరలో గుర్తింతునని రాజాజీ కాకినాడలోచేసిన వాగ్దానము త్వరలో సఫలమయ్యేటట్లు చేయవలెను. ఈరెండు విషయములనుగూర్చి రాష్ట్ర విద్యార్థిసంఘము పూనిక వహించి ప్రభుత్వమునకు తెలియజేయవలెను.

★ ★ ★

ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ శ్రీయుత సి. ఆర్. రెడ్డిగారు గుంటూరు ఏ. సి. కాలేజీకి వచ్చిన సందర్భమున కాలేజీ విద్యార్థి సంఘమువారు ఆంధ్ర విద్యార్థుల కష్టములను మహజరులో వ్రాసి యిచ్చినారు. తనకీవిషయమును గూర్చి పూర్వమే తెలియజేయకపోవుట చాల తప్పనియు, అట్లుచేయుట తన్ను అమర్యాద గావించుటయే న్నియు జవాబిచ్చారు సి. ఆర్. రెడ్డిగారు.

సంస్థానాధీశుల నిరంకుశ అధికారాన్ని బలపరచే ఫెడరేషన్

శ్రీ పంపంపాటి సత్యనారాయణ, ఎం. ఏ.,

కొత్త పరిస్థితులు

ఇండియాలో బ్రిటిషు వారి పరిపాలన యొక్క రాజకీయ చరిత్రను పరిశీలిస్తే, ఒక్క విషయం స్పష్టంగా బోధపడుతుంది. అదేమంటే, దేశంలో పరిస్థితులు మారుతున్నప్పుడు, ఆ మారిన పరిస్థితుల కనుగుణ్యంగా రాజ్యాంగ చట్టములనుకూడా సామ్రాజ్యవాదులు తీసుకొని రావడం పరిపాటి అయింది. 1858వ సంవత్సరంలో విక్టోరియా రాణీయొక్క ప్రకటన మొదలు 1935వ సంవత్సరపు నూతన రాజ్యాంగ చట్టము వరకు భారత రాజ్యాంగంలో అనేక సవరణలు, అనేక మార్పులు వచ్చాయి. కాని, యెన్ని మార్పులు వచ్చినప్పటికీ, రాజ్యాంగంలో ఎన్ని మెరుగు పూతలు పూయబడినప్పటికీ, వాటి ఉద్దేశం మాత్రం ఒక్కటే. దేశములోని రాజకీయ పరిస్థితుల వలనను, అంతర్జాతీయంగాను, బ్రిటిషు వారి పెత్తనం ఇండియాలో సన్నగిల్లేటట్టు కనబడినప్పుడల్లా, రాజ్యాంగ యంత్రంలో కొంచెం నూనె, ఇంజనులో కొంచెం బొగ్గు మొదలైనవి వేసి, ధారాళంగా తమ దోపిడీ విధానాన్ని కొనసాగించడానికి పూనుకొంటారు. అనగా, ఎన్ని నూతన రాజ్యాంగ చట్టములు వచ్చినా, పరిపాలనా విధానంలో ఎన్ని మార్పులు తీసుకొనివచ్చినా, బ్రిటిషు సామ్రాజ్య వాదులకు నిత్యదోపిడి ఇండియాలో నిర్విఘ్నంగా సాగడమే ప్రధానాశయం!

ఫెడరల్ రాజ్యాంగ విధానంకూడా యింతే. నేడు, ప్రపంచంలో యించుమించు అన్ని దేశాలలోను ఆర్థిక క్షోభ వచ్చింది. ముఖ్యంగా దీనివల్ల సామ్రాజ్యవాద దేశాలు చాలా దెబ్బ తినియున్నాయి. ఆదేశాలలోని ఆర్థిక విధానం కూకటివేళ్లతో కూలిపోయే స్థితి వచ్చింది. ప్రపంచ యుద్ధం రేపా, నేడా, అనేటట్టు ఉంది. ఇండియాలో ధరల పతనములోగల్గిన అప్పుల భారమొదలైన కారణాలవల్ల పేదప్రజలు యీదౌర్భాగ్య స్థితినుంచి తప్పించుకోవడానికి తిరుగుబాట్లు చేస్తున్నారు. ఇట్టి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులవల్ల "రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్యం" కూలిపోయే రోజులు దగ్గరకు వస్తున్నాయి. కనుకనే, ఇండియాపై బ్రిటిషు పెట్టుబడిదారుల నియంతృత్వం ఆర్థికంగాను, రాజకీయంగాను స్థాపించుటకు ఫెడరల్ రాజ్యాంగ చట్టమును దేశం మీద రుద్దబోతున్నారు.

సంస్థానాధీశులకు నిరంకుశాధికారాలు.

ఇండియాలో స్వదేశ సంస్థానాధీశ్వరులు రాజభక్తి పరాయణులై ఉండక మానరు. కారణం యేమంటే, బ్రిటిషు సైన్యాల సహాయంతోనే వీరు తమ ప్రజలపై సవారి చేయగలుగు తున్నారు. అట్టి సంస్థానాధీశ్వరులకు కేంద్ర ప్రభుత్వంలో యెక్కువ అధికారాలిస్తే, ప్రజాహక్కులను, ప్రజా పోరాటాన్ని అణచుటకు యెక్కువగా వీలౌతుంది. ఒకవైపున దేశంలో బయలుదేరుతున్న రాజకీయ చైతన్యంవల్ల ప్రజలు మరొక పెద్ద శాసనోల్లంఘ నోద్యమాన్ని లేవదీయవచ్చు, మరొకవైపున, రాబోయే ప్రపంచ యుద్ధంలో గ్రేట్ బ్రిటన్ పాల్గొని జయించడానికి ఇండియానుంచి సైన్యాలు, ధనం కోరవచ్చును. అప్పుడీ సంస్థానాధీశ్వరులకు కేంద్ర ప్రభుత్వంలో అధికమైన పెత్తనం ఉంటే, యీ రెండు ఆశయాలు చక్కగా నెరవేరుతాయని సామ్రాజ్యవాదుల అభిప్రాయం. అగ్న, ఫెడరల్ రాజ్యాంగ విధానం వీరికిట్టి నిరంకుశాధికారాన్ని యిస్తోంది. ఎట్లా?

1. 1935వ సం॥పు రాజ్యాంగ చట్టం ప్రకారం, దేశములోని ప్రతిరాష్ట్రం ఫెడరేషన్‌లో భాగం అయి తీరాలి. మరొక త్రోవ లేనేలేదు. ఈ మధ్య మద్రాసు, బొంబాయి, సంయుక్త పరగణాలు మొదలైన కాంగ్రెసు రాష్ట్రములలో ఫెడరేషన్‌కు విరుద్ధంగా తీర్మానాలు చేయబడ్డాయి. కాని ఆ తీర్మానాలు అమలు పెట్టబడ్డానికి ఏమాత్రమూ అవకాశం లేదు. అవి పార్లమెంటుకు సిఫార్సులు మాత్రమే. ఫెడరేషన్ వస్తే, ప్రతి రాష్ట్రంనుంచీ ప్రతినిధులను ఢిల్లీలో ఫెడరల్ ఎసంబ్లీకి ప్రతినిధులను పంపి తీరాలి. పంపకపోతే శాసన ధిక్కారం అవుతుంది. స్వదేశ సంస్థానముల విషయంలో అట్లుకాదు. సంస్థానాధీశుని యిష్టం ఉంటే తన ప్రతినిధిని ఫెడరల్ శాసన సభకు పంపవచ్చును. లేనిచో మానుకోవచ్చు. నిర్బంధించే వారెవరూ ఉండరు.

2. ఫెడరల్ గవర్నమెంటునకు వివిధ రాష్ట్రములకు మధ్య ఉండవలసిన సంబంధము, రాష్ట్ర ప్రభుత్వముల విధులు, బాధ్యతలు మొదలైన విషయాలు నిర్ణయించేది రాష్ట్రములు కావు. పార్లమెంటుచే ప్యాసు చేయబడ్డ ఇండియా చట్టం వల్ల. కాని, సంస్థానముల విషయంలో అట్లుకాదు. ఫెడరేషన్‌లో చేరు సంస్థానాధీశుడు, ఫెడరల్ గవర్నమెంటును ఒక సంధి పత్రాన్ని (Instrument of Accession) వ్రాసి యిస్తాడు. తన సంస్థానంలో శాసనములుచేయు అధికారం ఫెడరల్ ఎసంబ్లీకి ఏయే వ్యవహారములలో ఉంటాయో, ఏయే విషయములలో ఫెడరల్ అసెంబ్లీ కాని ఫెడరల్ గవర్నమెంటుగాని తన సంస్థానంలో జోక్యం చేసుకోకూడదో, ఆ సంధిపత్రంలో స్పష్టంగా వ్రాయబడి ఉంటాయి. సంస్థానాధీశ్వరుని యిష్టం వచ్చినప్పుడల్లా ఆ పత్రాన్ని మార్చుకోవచ్చు. లేక ఫెడరల్ శాసన సభయొక్క అధికారాన్ని హెచ్చించుకోవచ్చు.

3. ఫెడరేషన్‌లో సభ్యత్వాన్ని పొందే వివిధ రాష్ట్రములలో 1935 సంవత్సరపు ఇండియా చట్టము ననుసరించి ఒక విధమైన రాష్ట్ర స్వపరిపాలన ఈయబడింది. ప్రజా ప్రతినిధులగు మంత్రులకు కొంత అధికారం ఈయబడింది. కాని, స్వదేశ సంస్థానాలు ఫెడరేషన్‌లో చేరేపక్షంలో రాజ్యాంగంలో ఎట్టి మార్పులు తీసుకొని రానవసరం లేదు. హద్దులేని నిరంకుశవిధానంతో (తిరువాన్కూరు, హైదరాబాద్, మైసూరులలోవలె) సంస్థానాధీశ్వరులు పాలించవచ్చును. అయినను వారి ప్రతినిధులు రాష్ట్ర ప్రతినిధుల సమాన హోదాతో ఫెడరల్ ఎసంబ్లీలో సభ్యులౌతారు. వివిధ రాష్ట్రములలో ఉండే శాసన సభాసభ్యులు ఫెడరల్ ఎసంబ్లీకి ప్రతినిధులను ఎన్నుకొని పంపుతారు. సంస్థానాలలో సంస్థానాధీశ్వరుడే తన ప్రతినిధిని స్వయంగా నియమించి పంపుతాడు. సంస్థాన ప్రజలకు ఎన్నికలో యెట్టి అధికారం లేదు.

4. రాష్ట్రములలో శాసన సభ్యులకు, మంత్రులకుగల హక్కులు ఇండియా చట్ట (1935) మే నిర్వచిస్తుంది. సంస్థానాలలో సంస్థానాధీశ్వరుల హక్కులు అధికారాలు నిర్వచించేది ఈ చట్టం మాత్రమే కాదు. సంధి పత్రం (Instrument of Accession) మాత్రమే కాదు. పూర్వం యెప్పుడో వారి తాతముత్తాతలు చక్రవర్తిగారితో కొన్ని సంధులు, ఒడంబడికలు మొదలైనవి వ్రాతమూలకంగా చేసుకున్నారు. వాటిలో సంస్థానాధీశ్వరుల కీయబడిన అధికారములలో ఒక్కటి కూడ ఫెడరేషన్‌లో చేరుటవల్ల చెక్కు చెదరదు!

5. ఫెడరల్ శాసన సభలలో స్వదేశ సంస్థానములకీయబడిన అధికారం చూస్తే, ఆర్థికంగాను రాజకీయంగాను దేశంలో వారికిగల ప్రాధాన్యతను బట్టి ఈ అధికారం ఈయబడలేదు. పై శాసన సభలలో మొత్తము సభ్యులలో 100 కి 40 మంది వంతున సంస్థాన ప్రతినిధులకు ప్రాతినిధ్యం ఈయబడింది. 156 మంది ప్రతినిధులు వివిధ రాష్ట్రములనుండి వచ్చిన ప్రతినిధులు సభ్యులుగా ఉంటే, 104 మంది ప్రత్యేకంగా సంస్థాన ప్రతినిధులుంటారు. అదే విధంగా, ఫెడరల్ ఎసంబ్లీలో మొత్తం 375 మంది సభ్యులకు సంస్థాన ప్రతినిధులు 125 మంది ఉంటారు, అనగా 100 కి 33 వంతు అన్నమాట. జన సంఖ్యనుబట్టి చూస్తే సంస్థానములకు 100కి 25 మంది ప్రతినిధులకంటె యెక్కువ ఈయకూడదు. వాటి ఆర్థిక సంపదను గురించి ఆలోచించినా, ఫెడరల్ ఖజానాకు వారు చెల్లించు ధనమును గురించి ఆలోచించినా వాటికంత ప్రాతినిధ్యం ఈయరాదు. ఫెడరల్ రివెన్యూలో 100 కి 90 వంతులు బ్రిటిషు ఇండియా రాష్ట్రముల నుండియు, 10 వంతులు మాత్రమే సంస్థానములనుండియు వస్తుంది.

కాబట్టి, యీ తతంగం అంతా వివిధరాష్ట్రములలో ఉన్న ప్రజాయత్తశక్తులను, ప్రజా ఉద్యమాలను అతి ఘోరంగా అణచి పెట్టుటకే అని స్పష్టపడగలదు.

6. సంస్థాన ప్రతినిధులు యితర బ్రిటిష్ ఇండియన్ రాష్ట్రముల యందలి వ్యవహారములలో పూర్తిగా జోక్యం కలుగజేసు కోవచ్చు. కాని, రాష్ట్ర ప్రతినిధులు ఆ విధంగా సంస్థానముల ప్రతి వ్యవహారంలోను జోక్యం చేసుకో కూడదు. సంధి పత్రంలో వ్రాసి యిచ్చిన వ్యవహారములను గురించి మాత్రమే కలుగ చేసుకోవచ్చు. మిగిలిన వాటి విషయంలో సంస్థానాధీశ్వరుడే సర్వాధి కారి. అనగా, తన సంస్థాన మందలి ప్రజా పోరాటమునే గాకుండా, బ్రిటిష్ ఇండియాలో రోజు రోజూ విజృంభిస్తున్న ప్రజా పోరాటాన్ని కూడా కళ్లెంపట్టి ఆపివేయడానికి అతడు అధికారాన్ని కలిగియుంటాడు.

7. ఫెడరేషన్‌లో చేరు సంస్థానంలో కంపెనీలు, బ్యాంకులు మొదలైన సంస్థలుంటే, అవి 10 సంవత్సరముల వరకు ఫెడరల్ గవర్నమెంటుకు పన్ను చెల్లించ నక్కరలే. ఆ 10 సంవత్సరములు పూర్తి అయిన తరువాత, అట్టి పన్నుకు బదులుగా సంస్థానాధీశ్వరుడు ఒక నిర్దిష్టమైన కప్పము చెల్లించాలి. ఎంత చెల్లించాలో అను విషయం ఆ సంస్థానాధీశ్వరుడే నిర్ణయించుకోవచ్చు! ఎందువల్లనంటే ఒక్కొక్క వ్యాపార సంస్థయొక్క ఆదాయ వ్యయములపై ఫెడరల్ గవర్నమెంటుకు అధికారం ఉండదు. కాని బ్రిటిషు ఇండియాలోని వ్యాపారసంస్థలు, బ్యాంకులు ప్రతి సంవత్సరం ఇన్‌కంటాక్సు చెల్లించవలసినదే.

8. సంస్థానాధీశ్వరునకు బ్రిటిష్ చక్రవర్తి గారికీ మధ్య ఉన్న ఒడంబడికల ప్రకారం ఏవైనా ఖర్చులు తగిలితే అవి ఫెడరేషన్‌వల్లనే భరించబడాలి. వారిరువురికి గల సంబంధములో ఫెడరల్ ఎసెంబ్లీ జోక్యం కలుగచేసుకొనకూడదు. ఉదా: తన సంస్థానములో శాసనబద్ధమైన పరిపాలన జరుగుటకు కొంత మిలటరీ దళం కావాలని సంస్థానాధీశ్వరుడు కోరితే, తక్షణం సైన్యాన్ని పంపవలసిందే. ఫెడరల్ శాసనసభ్యులు కిక్కురుమనడానికి వీలుండదు. ఆ సైన్యానికెంత ఖర్చులగునో [illegible] ఫెడరేషన్ భరించి తీరాలి.

రష్యా—జపాన్ యుద్ధం తప్పదా?

జకొస్లొవేకియాలో నాజీల గడబిడ—ఫ్రాంకో జయించలేడు—మంచూకో సరిహద్దు ఘర్షణలు.

జకోస్లొవేకియా మైనారిటీ సమస్య

నాజీ గడబిడ

జకోస్లొవేకియా సమస్య ఈమధ్య మళ్ళా రచ్చకెక్కింది; ఇంటా బయటా కూడ జర్మనులు గోల చేయసాగారు. సూడెటెన్ జర్మనులధికంగా ఉన్న ప్రదేశాలలో మిలిటరీ క్లాసుల పెట్టి, జర్మనుల. యూదుల. బహిష్కారాన్ని సంఘటన పరపడానికి ప్రయత్నిస్తున్నారు. అంతర్యుద్ధానికి తయారు గావించుతున్నారు. ప్రజలను భయపెట్ట ప్రారంభించుతున్నారు.

ఇంతేగాక జక్ ప్రభుత్వంపై సైన్యాలను సరిహద్దులలో కేంద్రీకరించారంటూ నిందలు జర్మను పత్రికలు మోపినాయి. కాని అబద్ధమంటూ ప్రేగ్, లండన్‌లలో తెలియజేశారు. నాజీలుచేసే ఈ హడావిడి అంతా "నేషనల్ మైనారిటీ స్టాట్యూట్"ను తయారుచేస్తూన్న ప్రభుత్వాన్ని బెదరించడానికే.



డాక్టర్ బీనిస్
జకోస్లొవేకియా ప్రెసిడెంటు.



డాక్టర్ హోడ్జా
జక్ ప్రధాన మంత్రి

బ్రిటన్ ఒత్తిడి.

జర్మనీ. ఇంగ్లండు సుపయోగించుకొని జకోస్లొవేకియాపై ఒత్తిడి తేవాలని ప్రయత్నించుతున్నది. జర్మనీ నుండి ఈమధ్యనే కెప్టెన్, వీడ్‌మన్ లండన్ వెళ్ళారు. అతని రాక అంతా రాజకీయాలకు సంబంధంలేదని బ్రిటన్ రాజకీయ వేత్తలు తెల్పినా, ఈనాడు రన్సిమన్‌ను జకోస్లొవేకియాకు పంపుటకూ. వీడ్‌మన్ లండను వచ్చుటకూ సంబంధం లేదని తల్పడం తెలివితక్కువ.

రన్సిమన్ వెళ్ళడం వ్యక్తిగతమేనని, జకోస్లొవేకియా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొని రావడానికి కాదని ఛాంబర్లేను ప్రకటించారు.

'రన్సిమన్' ఎందుకు?

నిజంగా రన్సిమన్‌ను జకోస్లొవేకియాను బెదిరించడానికా పంపింది? కాదు. 'ప్రేగు' పత్రికలో మైనారిటీ సమస్యను గూర్చి ప్రభుత్వం డ్రాఫ్టుచేసిన [illegible] ప్రకటించ బడింది. కాని దానిలో సూడెటన్ జర్మనీలు కోరిన 'అటానమీ' ప్రసాదింప బడలేదు. అప్పుడే దానికి జర్మనీ పత్రికల అసమ్మతి తెల్పారు. పైగా రన్సిమన్ అక్కడకు పోవటం "వర్సైల్సు సంధి యొక్క ముఖ్య భాగాన్ని తిరిగి మార్చుట, మహా యుద్ధకాలం నుండి నేటికి ఇదే ప్రథమ యత్నం" అని అన్నారు. దీని

నేటి ప్రపంచం

అర్థం ఏమిటి? "రన్సిమన్"ను పంపుటలో బ్రిటన్ గావించిన పతంత్రమే ఇది. జక్ ప్రభుత్వముపై ఒత్తిగి తెచ్చి జర్మనీ అనుగ్రహం సంపాదించడమే.

జక్ ప్రభుత్వం ఏం చేస్తుంది?

కాని బ్రిటన్ ఒత్తిడికి జకోస్లొవేకియా లొంగదు. ప్రధాన మంత్రి హోడ్జా ఒకచోట సమాధానమిస్తూ రన్సిమన్‌తో సంబంధం లేకుండానే తమ సలహాలు సాగుననియు, అంత అవసరం వస్తే, ఆయనతో కష్టమైన విషయాల గురించి మాత్రం మాటాడుతామనియు తెల్పారు.

ప్రభుత్వం మైనారిటీ సమస్య గురించి తయారు గావించిన డ్రాఫ్ట్ బిల్లు వివరాలు తెలిసాయి.

సూడెటన్ జర్మనులు కోరేటట్లు జర్మనులకందరికీ ప్రత్యేకంగా "అటానమీ" ఇవ్వరు, కాని భాషా విషయంలోను తదితర ఉద్యోగ విషయాలలోను కొన్ని రక్షణ లిస్తారు.

ఇంతేగాక, జకోస్లొవేకియాను, ఈ విధంగా విభజించుతారు. (1) బొహిమియా (2) మొరేవియా (3) స్లొవేకియా (4) సబ్ కార్పాతియన్ రష్యా. ఈ నాల్గింటికి నాల్గు పార్లమెంటు లుంటాయి. ప్రత్యక్షపు ఎన్నికల ద్వారా ఒక్కొక్క దానికి 12 గురు మెంబర్లుగల కార్యనిర్వాహక వర్గం ఎన్నుకోవాలి. ఆ వర్గం ఆయా ప్రాంతీయ సమస్యలను బాగా విచారించవచ్చు. కాని, డిఫెన్సు. ఫైనాన్సు. విదేశ వ్యవహారాలు. జాతీయ ప్రభుత్వం (కేంద్ర) చేతిలోనే ఉంటాయి. ఇవి స్టాట్యూట్‌లోని ముఖ్య విషయాలు.

కాని ఈ షరతులను సూడెటన్ జర్మనులు ఒప్పుకోరు. వారికి, బొహిమియా, మొరేవియా సైలేషియా, లలో మెజారిటీ లేదు. వారు అల్ప సంఖ్యాకులు. అందుచేత ఈ సలహాలను త్రోసిపుచ్చి, పూర్వంవలెనే ఆందోళన చేస్తారనడానికి సందేహం లేదు. ఈ విషయమై సోమవారం, కోయలేషన్ పార్టీ మీటింగు, మంగళవారం పార్లమెంటు, బుధవారం సూడెటన్ జర్మనులతో సంధి సంప్రదింపులు జరుగతాయని వార్తలు వచ్చాయి. సరిగా ఇదే సమయానికి రన్సిమన్ వస్తున్నారు.

కాని సంప్రదింపులు ఫలించు తాయని నమ్మకం లేదు, ఇటీవల కొన్ని పత్రికలు "బ్రిటన్ జోక్యం" జకోస్లొవేకియా పై ఒత్తిడి తేవడానికేనని బ్రిటన్‌పై అసమ్మతినిచూపుచూ, జకోస్లొవేకియా రష్యా పూర్వ స్నేహం అలాగే నిల్పి ఉండాలని వ్రాసినాయి.

బహుశా సంప్రదింపులు విఫల మవుతాయి. నాజీ జర్మనీల క్రోధం మామూలుగా చెలరేగుతుంది. జకోస్లొవేకియా సమస్య ఎప్పటికైనా యూరప్‌కేగాక ప్రపంచానికంతా ప్రాముఖ్యత వహించుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

ఫ్రాంకో జయించలేడు

ఒకటి రెండు నెలలలో సాధించుదామను కొన్న విద్రోహుల కోర్కె విఫలమయింది. రెండేళ్లు జరిగాయి. మూడవ సంవత్సర వార్షికోత్సవం మాడ్రిడ్, వలన్షియా. బార్సిలోనాలలో అటు రిపబ్లిక్ జరిపింది. తదితర ప్రదేశాలలో ఫ్రాంకో, ముస్సోలినీ బహిరంగ ఆశీర్వాదాలు పొందుతూ వార్షికోత్సవం సల్పారు. కాని పరిస్థితులు మామూలుగనే ఉన్నాయి.

తృతీయ వార్షికోత్సవ సమయంలోనే వలన్షియా పట్టణం ఇంటిముందు ఉన్న శత్రువులను తరమవలసి వచ్చింది. వలన్షియా వద్దను, సాంటగో వద్దను స్పెయిన్ ప్రభుత్వము ఓడిపోతున్నపుడు, ఇక స్పెయిన్ పని అయిపోయినదని తలచారు. కాని రెండేండ్ల అనుభవం మనకు చెప్పేదేమంటే స్పెయిన్ అంత త్వరగా ఓడిపోదు.

దీనికి సాక్ష్యం ఈ వారం వార్తలే. ఎబ్రో నది హఠాత్తుగా ప్రభుత్వం దాటి సల్పింది. మెడిటరేనియన్ సముద్ర [illegible] మైళ్ళ వెడల్పున దాటి సల్పింది. 'గండెసా' అనే ప్రదేశానికి [illegible] ప్రభుత్వం వశపర్చుకున్నది. పైగా [illegible] ఆరికాంటి పై బాంబులతో ధ్వంసంచేసిన వేలకొలది ప్రభుత్వ సైనికులను పట్టుకొనిన విద్రోహి ఫ్రాంకో సైన్యాలే [illegible] ప్రభుత్వ హస్తగతమయ్యాయి. ఇలా [illegible] సామగ్రి కూడ వశమయింది.

'గండెసా' [illegible] మైళ్ళ 'విల్లల్బా' అనే గ్రామం కూడ ప్రభుత్వ వశమైంది. మరొక వేయిమంది విద్రోహులను ఖైదీలుగా పట్టుకొన్నారు.

ఇలా స్పెయిన్ ప్రభుత్వం ఇక్కడ గెలుస్తుంటే, ఎబ్రోకు 30 మైళ్ల మారంగోడున్న ఫాల్సెట్ నగరాన్ని విద్రోహులు ధ్వంసం చేశారు. బాంబులవలన 35 గురు మరణించారు. 106 మంది గాయపడ్డారు.

ఎబ్రో వార్తను గురించి విద్రోహులేమీ మాటాడలేదు. కాని, ఈస్ట్రిమడీరా వద్ద ప్రభుత్వ విమానాల నేడింటిని తాము కూల్చామని ప్రకటించారు.

ఫ్రాంకో తన సైనిక శక్తులను ఎక్కువగా కేంద్రీకరించి, పోయిన భూమిని తిరిగి సంపాదించాలని తీవ్ర పోరాటం సాగించారు. కాని స్పానిష ప్రభుత్వమే ఫ్రాంకో సైన్యాలను తరుముతున్నది. వలన్షియా పోయిందననే సరికి ఇలా ప్రభుత్వ విజయ పరంపరలు!....



ప్రీటో
స్పానిష్ యుద్ధ మంత్రి.

ఇది రిపబ్లిక్ యొక్క ఐక్యత, విజయంలో ప్రజా సామాన్యం యొక్క దృఢ విశ్వాసం, తెలియజేస్తూ ఉంది.

ఛాంబర్లేను శాంతి విధానం.

స్పెయిన్ సమస్య శాంతికాముకు లందరినీ ఒక విధంగా వ్యథ పెడుతున్నది. ఫేసిస్టులతో, వాళ్ళతో భుజాలు రాచుకొని తిరిగే ఛాంబర్లేనుకూ మరో విధంగా వ్యథ పెడుతుంది. దానికి ఈ మధ్య జరిగిన పార్లమెంటు చర్చలలో ఛాంబర్లేను, హాలిఫాక్సు ప్రభువుల జవాబులే నిదర్శనం.

ఆంగ్లో—ఇటలీ సంధి ఆచరణలోకి రాకపోవడానికి తీవ్రమైన వివాదాన్ని వెలిబుచ్చారు ఛాంబర్లేన్. పైగా స్పానిష్ పరిస్థితులు తమ సంధికి అడ్డు వచ్చాయట; తాము జయప్రదంగా స్పెయిన్‌లో జోక్యం కలుగజేసుకొనే అవకాశం యిపుడు లేదు!

'స్పెయిన్ పరిస్థితులు' ఆంగ్లో ఇటలీ సంధికి అడ్డువస్తుంటే అది ఎవరిది తప్పు? ఆ పోరాటం అంతమయితేనే ఆ పరిస్థితులు మారతాయి. ఆ పోరాటం అంతమవడానికి బ్రిటను చేసే సహాయం ఏమిటి? పూర్తిగా ఫేసిస్టుల పక్షం వహించి స్పెయిన్ ప్రభుత్వం త్వరలో ఓడిపోయేటట్లు చూస్తే. "స్పానిష్ పరిస్థితులు" ఛాంబర్లేనుకు అనుకూలంగా ఉంటాయి. ఇదీ అతడు ఉద్దేశించిన శాంతి విధానం.

వలంటీర్ల సమస్య.

వలంటీర్లను 'విత్‌డ్రా' చేసే విషయమై, స్పెయిన్ రిపబ్లిక్ ప్రభుత్వం కొన్ని షరతులలో ఇదివరకే ఒప్పుకొంది. అయినా ఫ్రాంకో జవాబు చెప్పనేలేదు. ఈ ఆలస్యం, ఇటలీపై ఒత్తిడి తెచ్చుటకా అంటే అదీ గాదు. ఫ్రాంకో, ముస్సోలినీలు త్వరగా యుద్ధాన్ని పూర్తి చేయడానికి అవకాశం ఈయడమే. అలా పూర్తి చేస్తే ఛాంబర్లేను అన్నట్లు "స్పెయిన్ యూరప్ అశాంతికి తెచ్చే భయం పోతుంది." మొదట స్పెయిన్‌లో ఆ భయాన్ని రగుల్కొల్పిన ముస్సోలినీ, హిట్లర్ల సంగతి ఏమిటి? వారికి సహాయం చేసే తమ సంగతి ఏమిటి? అని ప్రశ్నిస్తే ఛాంబర్లేను చెప్పే జవాబు ఏమిటి? తాము "శాంతికోసం పాటుబడు తున్నామని. వెనక 6 నెలల క్రింద ఉన్న యుద్ధ భయాన్ని తామే పోగొట్టామని" చెబుతాడు ఛాంబర్లేను.

కాని ఛాంబర్లేను చేసిన ప్రతి 'శాంతి ప్రయత్నమూ, ఫేసిస్టుల చేతుల బలపరచి యుద్ధభయానికి కారణమవుతున్నది. వలంటీర్లను "విత్‌డ్రా" చేసేటప్పుడు, టెక్నీషియన్లను, నిపుణులనుకూడా మరల్చాలని, ఆ సమయంలో గందరగోళంలేకుండా చూడాలని స్పెయిన్ ప్రభుత్వం కోరింది. దీనికి కారణం ఇటలీ, పనికిమాలినవారిని, గాయపడినవారిని మరల్చడానికి చూడటమే.

ఇలా ఒక ప్రక్క 'విత్‌డ్రాయల్' అంటూ మాటాడుతూనే. పోర్చుగల్‌గుండా, ఇటలీ సైనికులను, జర్మనీ విమానాలను పంపిందని స్పెయిన్ ప్రభుత్వంవారు చెబుతున్నారు.

యుద్ధ నావలను ముంచడాన్ని గురించి, బాంబుల వేయడాన్ని గురించి పరీక్షించడానికి కమీషన్‌ల పంపడానికి బ్రిటన్ నిశ్చయించింది, కాని యుద్ధ నౌకలను విచారించే కమీషన్‌లో బ్రిటన్ వాడొకడు, ఫ్రాంకో తరపున ఒకరు, మరో మధ్యవర్తి ఉంటారట.

బహిరంగంగా బ్రిటిష్ నౌకలనుముంచి, స్పెయిన్‌కు ఆహార పదార్థాలను పంపకుండాచేసినా, బ్రిటన్ ఒత్తిడచేత ఫ్రాంసు తన సరిహద్దు మూసివేసినా, వలన్షియా పతనమైనా, ఫ్రాంకో జయించలేడు. వలన్షియా పతనంకాదు. అది మరొక మాడ్రిడ్ అవుతుంది. ఒక వేళ పతనమయినా స్పెయిన్ ఓడినట్లు లెక్కకాదు. ఇదివరకు లేని ఐక్యత-సంఘాలలో అభివృద్ధి-ఆయుధాలలో పెంపు, ఇవీ రిపబ్లికన్ స్పెయిన్ నేటి నేటున్న ముఖ్య విశేషాలు. ఇక ప్రపంచ చరిత్రలో కనీ వినీ ఎరుగని అప్రతిమాన సాహసం.... మరి ఫ్రాంకో జయించుతాడా?

స్పెయిన్ వలంటీర్ల సమస్య ఎలాగో పరిష్కరించి, ఇరుపక్షాలకు "బెలిగ్రెంటు రైట్సు" ఇచ్చానని వంకతో బ్రిటన్ స్పానిష్ యుద్ధాన్ని ముగుముట్టించ ప్రయత్నింపవచ్చు.

కాని ఈ బ్రిటిష్ రాజనీతిని బ్రిటిష్ కార్మికులు ఏవగించుకొంటున్నారు: శాంతికాములు తిరస్కరించు తున్నారు.

శాంతి మహాసభ.

ప్రపంచ శాంతి మహాసభ పారిస్‌లో జరిగింది. 33 దేశాలనుండి ప్రతినిధులు వచ్చారు. స్పానిష్ రణ రంగంలో, అజేయురాలగు కమ్యూనిస్టు వీరనారి పాషనారా, పండిట్ నెహూర్ పాల్గొన్న వారిలో ప్రముఖులు. నెహూర్ పండితుడు యుద్ధాలకు మూలకారణాలను చక్కగా వివరించారు. సామ్రాజ్యవాదం, ఫేసిజం నశించాలన్నారు. యుద్ధానికి దిగిన, యుద్ధాలకు మూలకారకులైన వారిపై. ఆంక్షల విధించి, పీడితులకు సహాయం గావించాలని సభతీర్మానించింది. ప్రపంచ పీడితులందరియొక్క ఈ శాంతి సమావేశ ఫలితం ఊరికేపోదు.

చైనా—జపాను యుద్ధం.

నేడు జపాను దృష్టి అంతా హాంకో వైపు మరల్చింది. అందుచేతనే కియూకియాంగ్ వద్ద తీవ్ర ఘర్షణ జరుగుచున్నది. కియూకియాంగ్ పై జపానువారు దాదాపు 100 విమానాలతో బాంబుల గురిపించారు. ఒకప్రక్క మంచూకో ఘర్షణ వార్తలేగాక, రష్యా చైనాకు సహాయం చేస్తున్నదని జపాను వార్తలు తెల్పుచున్నాయి.

ఇది వరకు జర్మనీ సలహాదార్లు కొందరు చైనాకు ఉండేవారు. జపాను వత్తిడివల్ల, కమ్యూనిస్టు ప్రతికూలసంధి ప్రకారం జర్మనీ తన మిలటరీ సలహాదార్లను, వెనక్కిపిల్చింది. వారిస్థానే 20 మంది సోవియట్ సలహాదార్లు 200 మంది వైమానికులు హాంకోకు వచ్చారని, జపాను తెల్పుచున్నది. ఇంకా లుంఘే రైల్వే పడమటి భాగాన్నంతా చైనా సైనికులతో నింపడం కూడా రష్యానుండి సరఫరా చక్కగా సాగటానికి జంగ్-కై-షేక్ వేసిన ప్లాను అని అంటున్నవి జపాను పత్రికలు. అటు. హాంకో ప్రాంతాలను చైనాసైనికులు ఎక్కువగా వెళ్ళినా జపాను సైనికులు 2 లక్షలమంది, నౌకలు, యుద్ధవిమానాల సహాయంతో చైనాను ఓడగొట్టారు. కియూకియాంగ్ నుండి, నాంచాంగ్ యూంగెట్సీ ఉత్తర ప్రాంతాలగుండా జపాను సైన్యాలు హాంకో వైపుకు దృష్టి మరల్చినయి.

కాని మరో ప్రక్కన పసుపు నదిని దాటి చైనా సైన్యాలు కై ఫెంగు సమీపాన ప్రవేశించాయి. కియూకియాంగ్ వద్ద సైన్యాలను కేంద్రీకరిస్తున్నాయి.

ఇచ్చట తీవ్రమైన పోరాట జరిగింది. చైనా విమానాలు జపాను యుద్ధ నౌకలపై బాంబులు కూడ విసిరాయి. కనీసం ఒక యుద్ధ నౌక అయినా మున్గి ఉంటుందని చైనా అంచన.

కియూకియాంగ్ వద్ద జపాను ఎంత తీవ్ర పోరాటం సల్పుతున్నా, దానిచుట్టూ చైనా సైన్యాలను కేంద్రీ కరించడం మానలేదు. షైహూ, సూసుంగ్ వద్ద చైనా దాడి సాగుతూనే ఉంది.

ఇలా చైనా-జపాను యుద్ధంలో జపానుకు ప్రతి ఘటన హెచ్చులోంది. దిన దినమూ జపాను వారికి జయము దూరమౌతోంది.

రష్యా — జపాన్ యుద్ధమా?

ఘర్షణలు

ఈ వారంలో, రష్యా- జపాను సరిహద్దు ఘర్షణల వార్తలు విశేషంగా వస్తున్నాయి. మాటిమాటికి రష్యాయే, మొదట దాడి సల్పు



మార్షల్ బ్లూషర్

"రెడ్ నెపోలియన్" అని పేరుగాంచిన ఇతడు రష్యా తూర్పుప్రాంతాల సైన్యాలకు అధిపతి. ఇతని సహాయం చైనాకు ఇదివరకే ఉన్నదని ప్రతీతి.

తున్నదని జపాను అసమ్మతి తెల్పుచున్నది ఈమధ్య యుస్సూరీనది ప్రక్కన 22వ తేదిన 200 మందిగల రష్యా సైన్యం, జపాను సరిహద్దులో ప్రవేశించిందని, యాంగ్‌లింట్సె గ్రామాన్ని తగులబెట్టిందని, జపాను—రష్యా సైనికులు 5 గంటలు పోరాడారనీ ఒకవార్త. నేటివార్తలు మరీ విషమ పరిస్థితులను తెల్పుచున్నాయి.

చాంగ్‌కూఫెంగును, కొరియాలోని జపాను ప్రదేశాలను రష్యా విమానాలు బాంబులు వేసినవట!

దీనివిషయమై ఒక అత్యవసర సమావేశం జపానులో యుద్ధ మంత్రులు, ప్రభుత్వాధికారులు జరిపారు. రష్యా ఇలా రెచ్చగొడితే అవసరమైన కఠినచర్య తీసుకోవలసి వస్తుందని జనరల్ ఇటగాకి తెల్పాడు. 2 వ రోజున కూడా చెంగ్‌కూ ఫెంగ్‌పై రష్యా బాంబుల వేశాయని వార్త.

రష్యా చెప్పుచున్న వార్తల ప్రకారం చూస్తే, జపానువారే రష్యా ప్రదేశంలో ప్రవేశించి దాడి సల్పారట! అందుచే రష్యా జపానువెనక్కి తరిమింది. ఈ సంఘర్షణలో రష్యా లెక్క ప్రకారం జపాను నష్టపడింది 400 మంది మనుష్యులను, 15 మిషన్‌గన్‌లను, 6 గన్‌లను. రష్యావారు 13 మంది చనిపోయారు. 55 మంది గాయపడ్డారు. ఒక టాంకు, ఒకగన్ పోయింది. మంచూకో సరిహద్దులలోకి తాము పోనేపోలేదని రష్యా జవాబు. ఈ విషయమై రష్యా జపానులో అసమ్మతి కూడ తెల్పింది.

ఈ ఘర్షణలతో రష్యా—జపాను యుద్ధం వస్తుందా? వస్తే ప్రపంచ యుద్ధంలోకి మారుతుందా? ఇవీ ప్రశ్నలు.

జపాను చైనా యుద్ధంలోనే మునిగిపోయి కొట్టుకొంటున్నది. అందుకనే ఆర్థికంగా కూడ దెబ్బ తిన్నది. ఇలాంటి బలహీన సమయంలో జపాను రష్యాపై యుద్ధానికి సిద్ధమౌతుందా? ఒక విధంగా తయారుకాదు. అందుకనే యే చిన్న ఘర్షణలతోనో చైనాపై అమాంతంగా విరుచుకుపడే జపాను, రష్యా విషయంలో చాలా తాపీగా విచారిస్తున్నది. తానే, యుద్ధానికి ఉరకక కొంచెం వెనుకంజ వేస్తున్నది.

పోతే రష్యాయే జపాను బలహీన పరిస్థితులను గుర్తించి దాడి సల్పుతున్నదని కొందరి అభిప్రాయం. కాని ఇది సరికాదు. రష్యా రాజనీతి శాంతి. అదే ముందుగా యుద్ధానికి దారితీయదు. కాని దానిపై దాడి సల్పారా, ఈ మధ్య సోవియట్ కౌన్సిల్‌లో ప్రకటించినట్లు "శత్రువులను తరమడమే గాకుండా, వారిని వారి స్థలంలోనే హతమారుస్తారు".

నిజంగా రష్యా శాంతినికోరితే, ఈ ఘర్షణలలో ఇంత తీవ్రత ఎందుకు తీసుకోవాలి? దానికి కారణాలివి.

రష్యాకు, జపానుకు సరిహద్దు ప్రాంతాన కైకోనగరం ఉంది, దీనిని దాటి పర్వత ప్రాంతాలలో జపాను ప్రవేశించింది. ఇలా జపాను మాటి మాటికి ప్రవేశించడం రష్యాను పరీక్షించడానికే. ఇది వరకు చాలాసార్లు రష్యా జపానుతో సంఘర్షించినా, తనకు ఎక్కువ నష్టం కల్గినా, జపానును వెనక్కి తరమడంతో ఊరుకొనేది. కాని ఈసారి కొరియాలోకూడా ప్రవేశించి తరిమింది. దీనికీ కారణం లేకపోలేదు.

జపాను కైకోదాటి పర్వత ప్రాంతాలలో తాము పాదంపెట్టి, వ్లాడి వాస్టాక్‌పై దెబ్బగొట్టడానికి సన్నాహంచేయ ప్రయత్నించింది. అందుకనే "ఓం ప్రథమం" లోనే ఈ దాడిని ఆపడానికి తీవ్రంగా యత్నించింది. కొరియా వరకు శత్రువులను తరిమింది.

ప్రపంచ యుద్ధమా?

ఈఘర్షణ ఇంతటితో సమసిపోవచ్చు. కాని మరొకవిధంగా ఆలోచించితే, యుద్ధభయమూ ఉన్నది. జపాను ఆర్థికంగా దెబ్బతినడంవల్ల నిస్పృహచెంది రష్యాపై కత్తికట్టవచ్చు. ఇటు జపాను కత్తికట్టడంతోటే అటు, జకోస్లొవేకియాపై జర్మనీ దండెత్తి రష్యావైకి దాడి సల్పవచ్చు. ఈరెండు ఘటనలూ జరిగేసరికి, బ్రిటన్ స్పెయిన్‌కాలో "బెలిగ్రెంటు రైట్సు" యిచ్చి స్పెయిను ప్రభుత్వాన్ని నాశనం గావించ ప్రయత్నించవచ్చు.

ఇక తూర్పు ప్రాంతాలలో అపుడు బ్రిటన్ వైఖరి ఏమిటి? అది జపానుకంటె రష్యాకే భయపడుతున్నది. అందుకనే "చైనాకు అప్పు ఈయజాలమని" ఛాంబర్లేను ప్రకటించాడు. ఫ్రాంసులో ఫాసిస్టులను బలపరచి వారిని తమలోకి లాక్కొని, ఇటలీ, జర్మనీ, ఇంగ్లండులు ఒకకూటంగా ఏర్పడాలని ఇంగ్లండు అభిప్రాయం, అలా ఏర్పడి మధ్య యూరపులో జర్మనీకి స్వేచ్ఛ ఇచ్చి, తూర్పుప్రాంతాల జపాను యెడల తటస్థత వహించడం ఇపుడు ఛాంబర్లేను రాజనీతి.

దీనివల్ల రష్యా విడిపోతుంది. యిటు తూర్పున జపాను, పడమట జకోస్లొవేకియా పైగా జర్మనీ దాడి సల్పవచ్చు. కొన్నాళ్ల తటస్థంగా ఉండి తాను యుద్ధానికు సన్నద్ధం చేసుకోడానికి బ్రిటన్ యత్నించవచ్చు. ఇలా ప్రపంచ యుద్ధపు పూర్వపు పరిస్థితులే ఇంకో విధంగా ఇపుడు మరో రూపాన ఏర్పడ్డాయి.

కాని స్పెయిన్ ఓడిపోక పోవడం వలన, ఫ్రాంసులో ఫేసిస్టు బలం హెచ్చకపోవడం వల్ల, జకోస్లొవేకియా ఆత్మరక్షణకై పట్టుదల హెచ్చడం వల్ల, చైనాలో ఐకమత్యతవల్ల, ప్రపంచ యుద్ధం కంటె, ప్రస్తుతం ఈ ఘర్షణతో సరిపుచ్చుకొని జపాను ఊరుకొనే అవకాశమే ఉంది.

ఒక వేళ ప్రపంచ యుద్ధం వచ్చినా, అది జపాను, జర్మనీలలో ఆర్థిక దుస్థితి, రానున్న ప్రపంచ ఆర్థిక దుస్థితియే ఇంత త్వరగా యుద్ధానికి ఉత్కృష్టపోవడానికి కారణమౌతాయి.

జతీన్‌దాసుకు మరణమెలా సంభవించింది?

జతీంద్రుని నిరాహార దీక్షను కనులారగాంచిన ఒక రాజకీయ ఖైదీ తెల్పిన విషయాలు

(నవశక్తికి ప్రత్యేకం)

9 ఏండ్లనాటి సంగతి ఇది. అయినా మీకు ఆశ్చర్యకరమైన విషయాలు తెలియును. అందుకే చెప్పుచున్నాను యీ గాథ.

ప్రభుత్వాన్ని ఎదిరించు పోరాటము నడపి నప్పుడే రాజకీయ ఖైదీల స్థితి బాగుపడుగాని, ఖైదీల సంస్కరణ [illegible] జరుగదు అనే నిశ్చయంతో లాహోరు కుట్రకేసు ఖైదీలు 1929 లో నిరశనదీక్ష ప్రారంభించారు. [illegible] అభిప్రాయము [illegible] పోరాడాలిగాని, మేమో కొద్ది [illegible] సంపాదించు [illegible] మొట్టమొదటనే నిశ్చయించుకొన్నారు. రాజకీయ ఖైదీలకు ప్రత్యేకమైన [illegible] లోనే వారు సామ్రాజ్యవాదంతో యుద్ధము చేయ సంకల్పించుకొన్నారు. 16 మంది యువకులు దీక్షపట్టి [illegible] ప్రవేశించారు. వీరు: భగత్‌సింగు, బి. కె. దత్తు, జతీంద్రనాథ సన్యాల్, జతీంద్రనాథ దాసు, మాస్టర్ అజ్ఞా [illegible], [illegible] లాల్ [illegible], ప్రేమదత్త వర్మ, మేరాజ్ [illegible], [illegible], సుఖదేవ్, [illegible], అజయకుమార్ ఘోష్, [illegible], జయదేవ్ కపూర్ గారలు.

15 రోజులు గడిచాయి. గవర్నమెంటు యొక్క [illegible] ప్రారంభమయింది మీరోలెరిగి అని ఖైదీలు అధికార్లు అడిగారు. భగత్‌సింగు వారికి జవాబుగా [illegible] వ్రాశారు. దానిలో రాజకీయ ఖైదీలకు [illegible] ప్రధాన హక్కులను వివరించారు. 1929 వ సం॥ జూలై 10వ తేదీని లాహోరు కుట్రకేసు విచారణ వచ్చింది. నిరాహార దీక్ష మొదట ప్రారంభించిన భగత్‌సింగు, దత్తులకు [illegible] గొట్టము ద్వారా ముక్కులోనుంచి ఆహారము [illegible] యిస్తున్నారు. అయినా వారిని కోర్టుకు పోవడమంటే బలహీన స్థితిలోనే ప్రవేశ పెట్టుతున్నారు. ఆ స్థితిలోనే వారిని స్ట్రెచరు మీద [illegible] సంకెళ్ళు వేసి: జూలై 13 వ తేదీనుండి మిగిలిన 14 గురున్నూ దీక్షబూనారు. ఆరోజున ప్రారంభమయింది లాహోరు కుట్రకేసు ఖైదీల నిరశనవ్రతం. వారితోపాటు మరొక యిద్దరు విప్లవకారులు కూడా చేరారు. మొత్తం 18 గురు. కాని వారిలో యిద్దరు, మేరాజ్ [illegible] గారు 9వ నాడును, ప్రేమదత్తు గారు 10వ నాడును వ్రతమునుండి విరమించారు. మిగిలినవారు సాగిస్తూనే ఉన్నారు.

నిర్బంధంగా ఆహారము నిచ్చుట.

నిరాహారులు జైలులో అతి బలహీనులై, స్పృహలేక పడిపోయే స్థితి సమీపించినప్పుడు జైలు వైద్యులు బలవంతంగా ఖైదీలకు ఆహారాన్ని లోనికి ఎక్కిస్తారు. [illegible] నోటి ద్వారా గాని, ముక్కు రంధ్రముల ద్వారా గాని [illegible] లోనికి ఎక్కించి ఆ గొట్టాల్లో ద్రవరూపమైన ఆహారాన్ని పోస్తారు. ఈ విధంగా రెండు మూడు రోజుల కొక పర్యాయం చేస్తే, నిరాహారి ఒక సంవత్సరం పాటు నిరాటంకముగా ప్రాణముతో నిలుపుకో వచ్చునని వైద్యుల అభిప్రాయం. నిరశన వ్రతమునకిది పెద్ద ప్రతిబంధకము. ప్రతి రోజున యిటువంటి పదార్థమిచ్చిన వ్యక్తికి చాలవిలంబనము సహింపరానిది. ఈ బలవంత భోజనమును ప్రతిఘటించుట యెట్లని వారు తీవ్రంగా ఆలోచించారు. అది ఒక శాస్త్రం అయినది. ఒక్క జతీంద్రదాసు తప్ప యితరులు యీ శాస్త్ర పరిచయం గలవారు కారు. 10వ దీక్షా దినమున, అనగా, 1929 వ సం॥ జూలై 22వ తేదీని శివవర్మ, అగియాం, పాండ్యా, సుఖదేవ్, అజయకుమార్ ఘోష్ లకు బలవంతం భోజనము యిచ్చారు. ముక్కు రంధ్రముల గుండా పనుపుకోనికి గొట్టం ఎక్కించి యేమేమో చేశారు. అనుమతినుంచి పరిగి వచ్చేసరికి వారి ముక్కులలో నుండి రక్తధారలు కారుచున్నాయి. ఎముకలో వివరీతమైన నొప్పి, మంట బయలుదేరింది.

మరునాడు నిరశన వ్రతుల సంఘటన అంతా ప్రతి ఫిరుపోయాడు. పరీక్ష సమయం యీసారి అందరికి వచ్చింది. బలవంతంగా ఆహారం యిచ్చుటకు ప్రత్యేకంగా యిద్దరు డాక్టర్లు నియమింప బడ్డారు. వారిలో ఒకరు కెప్టెన్ గుండాగారు. నిరశనవ్రతంలో ఒకరిని పిల్లిమీద పడుకుమన్నారు. అతడు నిరాకరించారు. వెంటనే 35 గురు జైలు వార్డరులు అతనిమీద పడ్డారు. కాళ్ళు, చేతులు బంధించి, పిల్లిమీద పడవేశారు. వెంటనే ఆ నిరాహారి పోగొట్టగలిగి, ముఖాన్ని దిండులో చేర్చాడు. వార్డర్లు అతన్ని పట్టిలాగారు, త్రోశారు. చిత్రపు పెట్టెలు పనులుపెట్టారు. 11 రోజుల నుంచి నిరాహారిగా ఉన్న అతనిపై యింత సాహసించారు. అది చాలనట్లు, యిద్దరు పఠాన్ వార్డర్లు వార్డర్ల సహాయంతో నిరశనవ్రతుని చేతులు నొక్కిపెట్టి ఉంచారు. మరొక యిద్దరు కాళ్ళపై [illegible] ఎక్కి కూర్చున్నారు, అయిదారుగురు వార్డర్లు నడుమును గట్టిగాపట్టుకొని [illegible] ఉన్నారు. అప్పుడు ధైర్యం వచ్చింది కెప్టెన్ గుండాగారికి. తమ నైపుణ్యాన్ని ప్రదర్శింపనుకొని పెట్టారు. నిరాహారి తన నోటిని గట్టిగా బిగించుకొని పడుకున్నాడు. పక్కదగ్గరగా చేర్చారు. అతని నోటిని విడదీయుటకు ఎవరికి సాహసం లేక రబ్బరు గొట్టాన్ని ముక్కురంధ్రంలో జొప్పించాడు డాక్టరు. విప్లవకారి గట్టిగా దగ్గ నారంభించారు. దానిలో గొట్టం నోటిలోకి పోయింది. అప్పుడాగొట్టాన్ని గట్టిగా పళ్ళతో కొరికి పట్టుకొన్నాడు. పాపం యీ డాక్టర్ ఏమి చేయగలడు? "ఈవేళ కిక నీకు ఆహారం ఎక్కించను, గొట్టమును వదలుము"ని డాక్టరు ప్రాధేయపడితే, చివరకు విడిచి పెట్టాడు. ఈ భాగవతమంతా పూర్తి అగుటకొక గంట పట్టింది. భయ, విస్మయాలతో డాక్టర్లు ఆ నిరశనవ్రతుని విడిచి అతని కొట్టుకు పంపివేశారు.

ఇట్లే ప్రతి యొక్కనితోను నాటకమాడారు. కొందరికి ఆహారం లోపలికి దిగింది. కనుక రెండవసారి యింకా పట్టుదలతో ప్రతిఘటించాలని వారు నిశ్చయం చేసుకున్నారు.

జతీన్‌దాసు మూర్ఛ

మరునాడు, అనగా 13 వ రోజున డాక్టరు ఇంకాయెక్కువ బలమైన రబ్బరు గొట్టాలు తెప్పించాడు. ముందురోజు భాగవతం చాలవరకు నడిచింది. కాని, యీమారు విప్లవకారులకు పూర్తిగా అపజయం కలిగింది. ఒక జతీంద్రదాసు తప్ప అందరికి ఆహారము లోనికి దిగింది. అతని ముక్కురంధ్రములు చిన్నవిగా ఉండడం వల్ల గొట్టమే దూరలేదు. అందరి పట్ల జయం పొందిన డాక్టరు జతీంద్రునికూడా ఓడించుటకు నిశ్చయించుకున్నాడు. ఆవిధంగా శపథంకూడా చేశాడు. "నీకు నేను పాఠం నేర్పుతాను, చూడు"మని జతీంద్రదాసుకు సవాలు చేశాడు. చిరునవ్వుతో జతీంద్రుడు సవాలును అంగీకరించాడు. ఎట్లో డాక్టరొక చిన్నగొట్టాన్ని దాసుయొక్క ముక్కు రంధ్రంలోని కెక్కించాడు. దాసు పెద్ద పెట్టి దగ్గాడు. వెంటనే గొట్టం నోట్లో పడింది. దాన్ని దాసు గట్టిగా పళ్లతో కరచి పెట్టి ఉంచాడు. డాక్టరు అంత మాత్రంచేత నిరాశచెందలేదు. మరొక గొట్టం తెచ్చి ముక్కులో దూర్చాడు. దానిని కూడా దాసు నోటిలోకి తెచ్చి పళ్ళలో కరచిపెట్టి ఉంచాడు. డాక్టరుకు కోపం, దుఃఖం, నిరాశ ఒక్కుమ్మడిగా వచ్చాయి. దాసుకు ఊపిరిఆడుటలేదు. ఊపిరితీసుకొనుటకు ఒక్కసారి నోరు తెరిచాడు. ఇదే సమయం అని డాక్టరు ఒక అర్ధసేరులను దాసు నోటిలో పెట్టి, మరొకగొట్టాన్ని లోపలి కెక్కించాడు. నోటిలో మూడు గొట్టాలున్నాయి! ఆయాసం యెక్కువౌతోంది. ఊపిరి ఆడటంలేదు. బాధ మితిమీరుతోంది. కొంత సేపటికి దాసు మూర్ఛితుడయాడు. డాక్టరుకు గాబరా పుట్టింది. వెంటనే గొట్టాలు పైకి తీశాడు. కాని, కాలం మించిపోయింది. మూడవ గొట్టం అన్నకోశంలోకి పోవుటకు బదులు వాయు కోశంలోకి పోయింది. పందెములో దాసు గెలిచాడు.

యమయాతన.

ఆరాత్రి దాసుపడిన యమయాతన వర్ణింప శక్యంకాదు. ఊపిరి పీల్చుటకు ప్రయత్నిస్తాడు. కాని శక్తి చాలదు. మధ్యమధ్య తెలివి వచ్చినప్పుడు బిగ్గరగా అరచేవాడు. గిలగిల కొట్టుకొనేవాడు. తిరిగి స్మృతి తప్పిపోయేది. చావు బ్రతుకుల మధ్య యీవిధంగా కొట్టుకొంటూన్న దాసును చూచేవారెవరూ లేరు. అతని స్థితిని గురించి జైలు డాక్టరు దగ్గరకు కబురువెళ్ళింది. వెంటనే అతడు పరుగెత్తుకొని వచ్చాడు. దాసునుచూచి నిర్ఘాంతపోయాడు. కాని, అతడు స్పెషల్ డాక్టరు కానందున చికిత్సచేయుట కధికారం లేదు. కనుక, జైలు సూపరెండెంటుకు, స్పెషల్ డాక్టర్ గుండాగారికి టెలిఫోను చేశాడు. ఈలోగా దాసుయొక్క ప్రాణములు ఆగవని భావించి, అతడే మూడు ఇంజక్షన్లు యిచ్చాడు. దాసు నాడి పడిపోతోంది. స్థితి భయంకరం మారోంది. ఇంతలో గుండాగారు వచ్చేశారు. ఆయనకుకూడా గాబరా అయింది. నిరాశతోనే యింకా కొన్ని యింజక్షన్లు యిచ్చారు. బ్రాందీ, మరికొన్ని మందులుకలిపి నోటిలోపోశారు. కాని దాసు వాటిని కక్కివేశాడు!

రాత్రి అంతా దాసు అస్థిమితోనే ఉన్నాడు. మరునాడు తీవ్రమైన జ్వరం వచ్చింది. ఊపిరి తిత్తులలో అపరిమితమైన మంట. గుండెలలో సమ్మెట పోట్లవంటి నొప్పి.

నిరశన వ్రతుల పట్టుదల.

గవర్నమెంటుకు కొంచెపెద్ద పుట్టింది. 15వ రోజున ఒక ప్రకటన చేశారు. లాహోరు కుట్ర కేసు ముద్దాయిలకు మాత్రం ప్రత్యేక సౌకర్యము లిచ్చుటకు ప్రభుత్వం అంగీకరించింది.

కాని, యీ దేశభక్తుల వ్రతము స్వీయ ప్రయోజనముల కొరకుకాదు. యావద్భారత రాజకీయ నిర్బంధితుల సౌకర్యార్థమై వారు నిరశన వ్రతం ప్రారంభించారు. ప్రత్యేక సౌకర్యములను వారంగీకరించలేదు.

జతీంద్రదాసు స్థితి క్రమక్రమంగా విషమిస్తోంది. ఊపిరితిత్తులు పూర్తిగా చెడిపోయాయి. తెలివిగా ఉన్నప్పుడు మందు త్రాగేవాడు కాదు. ఛాతిపై కట్టబడిన పట్లను పారవేశాడు. మంచి నీళ్లుమాత్రం త్రాగేవాడు.

21వ రోజున శివవర్మ, కపూర్ గార్లకు కూడా ఊపిరితిత్తుల లోనికి రబ్బరు గొట్టం వెళ్ళడంవల్ల ఆహారం కూడా వాటిలో పడి, దాసుయొక్క స్థితికివచ్చారు.

శ్రీ పార్వతీదేవి, గణేశ శంకర్ విద్యార్థి, డాక్టర్ గోపీచంద్ గారలు జైలు ఆసుపత్రికి వచ్చి, నిరశనవ్రతులను చూచి, దీక్షను విరమించ వలసినదని బ్రతిమాలారు. కాని, రాజకీయ ఖైదీల బాధలు నివారించుటకు ఎంతటి త్యాగమైనా సరే యెక్కువ కాదని యెంచి, వారు దీక్షను విడిచిపెట్టం అని బదులు చెప్పారు. విద్యార్థి ప్రభృతులు నిరాశతో తిరిగి వెళ్ళిపోయారు. రెండు రోజులయిన తరువాత, కృష్ణలాల్, కమలనాథ తివారీగార్ల స్థితికూడా విషమించింది. వారినికూడా ఆసుపత్రికిచేర్చారు.

నిరశనవ్రతుల ఉపాయాలు.

మరణ శయ్యపైనున్న విప్లవకారులు వైద్యుల ప్రయత్నాలను ప్రతిఘటించుటలో అవలంబించిన ఉపాయములు అద్భుతములు. తమ శక్తినంతటిని వినియోగించి గొట్టముల పద్ధతిని ప్రతిఘటించేవారు. వైద్యులెంత శ్రమ పడినను అగయాం నోటిలోకి గొట్టం వెళ్ళనే వెళ్ళదు. వెళ్ళినప్పటికి, ప్రతిచుక్కను ఒక్క నిమిషంలో వాంతి రూపమున బయటికి త్రోసివేసేవారు. ఆహారం బాగా దిగినవారు శాంతంగా పడుకొని, వంట్ల లోమకూను బ్రష్‌ను నోటిలో పెట్టుకొని కక్కివేసేవారు. మెగ్నీషియం ఉప్పు అను ఒకరకమైన ఉప్పును ఆసుపత్రినుండి దొంగిలించి అది పుచ్చుకొన్నే వారు. ఆహారమంతా లక్షణమే బయటికి వచ్చేది. ఈ బ్రిషల సంగతి జైలు అధికార్లకు తెలిసి, వాటిని లాక్కున్నారు. అప్పుడు చేతి వేళ్ళతోనే పని జరిగేది. పైగా, ఒక్కరోజులో అందరికి ఆహార మెక్కించుట సాధ్యంకాదు.

జవహర్లాల్ రాక.

1929 సం॥ ఆగష్టు రెండవ వారంలో పండిత జవహర్లాల్ నెహ్రూగారు నిరశనవ్రతులను చూడ్డానికి వచ్చారు. ఆయనను మొదట ఆసుపత్రికి తీసుకొనివెళ్లారు. అక్కడ జతీంద్రదాసు మొదలైనవారందరినీ చూడగానే ఆయన పంచ ప్రాణములొక్కసారిగా పోయినట్లంది. చిక్కి శల్యములై పోయిన విప్లవకారులనుచూచి ఆయన పడిన దుఃఖమునకు మేరలేదు. ఏమిచెప్పుటకు ఆయనకు తోచలేదు. ప్రతి నిరశనవ్రతుని దగ్గరకువెళ్ళి, కొంచెమునేపు కూర్చుని, నిశ్శబ్దంగా ఆ దృఢవ్రతుని తపశ్శక్తికి జోహారులిచ్చి ఆయన వెళ్ళిపోయారు. విరమింపుడని చెప్పుటకు వచ్చిన పండితుని నోట మాటరాలేదు.

ఆసుపత్రినుంచి ఆయన బ్లాక్‌లోఉన్న యితర నిరాహారవ్రతుల వద్దకు వెళ్ళారు. అక్కడ కొంచెం ధైర్యం తెచ్చుకొని, దీక్షను మానుడని కోరెను. కాని, అప్పటికే కాలం మించిపోయింది. దాసు, వర్మ, కపూర్‌గారలు మృత్యు సమీపానికి చేరుకుంటున్నారు. పండితుని మాట లెవరికిని రుచించలేదు. వికల మనస్కుడై జవహర్లాల్ జైలువిడచి వెళ్ళిపోయారు.

జతీంద్రదాసు తమ్ముడైన కిరణచంద్రదాసు తన సోదరుని చూచుటకు గవర్నమెంటు అనుమతిచ్చింది. అతనిని, డాక్టర్ గోపీచందు, లాలాదునిచందుగార్లను ఎట్లయిన నిరశన వ్రతులను ప్రోత్సాహపరచి వ్రతమును మానునట్లు చేయుడని పంజాబ్ గవర్నమెంటు కోరెను. గోపీచందు, దునిచందుగారలు సరేనని ఒప్పుకొన్నారు. కిరణచంద్రుడు మాత్రం తన సోదరునికెట్టి సలహాను యివ్వజాలనని ఘంటాపథంగా చెప్పాడు. కిరణచంద్రుడు రాత్రింబగళ్లు తన సోదరుని కనిపెట్టి యుండవచ్చునని ప్రభుత్వమువారు అనుమతినిచ్చారు. అందువల్ల అతడు యెల్ల వేళలను జైలు ఆసుపత్రిలో జతీంద్రదాసుయొక్క సేవలోనే మునిగి యుండెను.

గవర్నమెంటు లొంగుబాటు.

ఆగష్టు మాసాంతమునకు పంజాబు గవర్నమెంటు వారు లొంగుబాటుకు వచ్చారు. వారు మరొక ప్రకటన చేశారు. లహోరు కుట్రకేసు ముద్దాయిలను ప్రత్యేక తరగతి ఖైదీలుగా పరిగణించి, వారికి ప్రత్యేక సౌకర్యాలిచ్చారు, రోజుకు 12 అణాల చొ॥న భోజనం రేటు నిర్ణయించారు. అందరు కలిసి యుండుటకు అవకాశం యిచ్చారు. ఒక ఆంగ్ల దిన పత్రిక, ఒక హిందీ లేక ఉర్దూ దిన పత్రిక, ఒక వార పత్రిక గవర్నమెంటు ఖర్చుపై ఈయబడ్డాయి. విప్లవకారు లందరను ఒక బ్లాకులో చేర్చబడ్డారు. అక్కడ వారలందరూ సమావేశమై, కొత్తగా ఈయబడ్డ ప్రత్యేక సౌకర్యములను గురించి ఆలోచించారు. యావద్భారత రాజకీయ ఖైదీలకు యీ ప్రత్యేక సౌకర్యాలు యిస్తేనే తప్ప మేము దీక్షను విడిచి పెట్టం అని ఏకగ్రీవంగా నిర్ణయించి, గవర్నమెంటుకు, ప్రజలకు తెలియజేశారు.

మరొకసారి గవర్నమెంటుకు ఆగాథంగం కలిగింది. కౌన్సిల్ మెంబర్, లాలా దునిచందు మొదలైన వారితో గూడిన విచారణ సంఘాన్ని ఒకటి గవర్నమెంటు నియమించింది. ఈ విచారణ సంఘంవారు కొన్ని సిఫార్సులు చేశారు. వాటిని యావద్భారత రాజకీయ ఖైదీలకు వర్తింప బరుతవని అభిప్రాయం యిచ్చారు. గవర్నరు వీరి సిఫార్సులకు అంగీకారం తెలియజేశారు. కాబట్టి, విప్లవకారులు మళ్ళీ సమావేశమై, తమ పంతము నెగ్గినని భావించి, దీక్షను మానుటకు నిశ్చయించారు. కాని, జతీంద్రదాసు మాత్రం దీక్షను మాననని ప్రకటించాడు. గవర్నరు యొక్క వాగ్దానం అమలులోనికి తేబడుననే ఆశ అతనికి లేదు. ఒక్క ప్రాణమైనా బలికానిదే ఆ వాగ్దానం చెల్లింపబడదని అతడు తలచినాడు! తాను ఆహుతి యగుటకు నిశ్చయించి, మిగతావారిని వ్రతము మానుడని అతడు హెచ్చరించాడు. దానిపై తిరిగి చర్చలు జరిగాయి. చివరకు అందరును వ్రతమును మానుటకు నిశ్చయించారు. దాసు మాత్రం ద్విగుణీకృతోత్సాహంతో వ్రతం సాగిస్తూనే ఉన్నాడు.

గవర్నమెంటు మాయోపాయం.

ఇదే సమయమని గవర్నమెంటు మరొక మాయోపాయం పన్నారు. ఊరు, పేరు లేని ఒక పెద్దన్నయ్యను పాటియాలానుండి లేవదీసి, అతని హామీపై జతీంద్ర దాసుకు జామీను విడుదల అన్నారు! దాసును యింటికి తీసుకొని పొమ్మని కిరణచంద్రునితో చెప్పారు. కాని కిరణచంద్రుడు తన అన్న అనుమతి లేనిదే అట్టిపని చేయనన్నాడు.

అప్పుడు జైలు అధికార్లు దాసుతో యీ వార్తచెప్పారు, "బెయిలులేదు, గియిలులేదు. పొమ్మ"ని జవాబు చెప్పాడు. మృత్యుదేవత యొక్క ఆహ్వానం తప్ప మరొక ఆహ్వానంతో అతనికి పనిలేదు. కాని, యెట్లయినా అతనిని ఆవలకు పంపుటకు జైలు అధికారులు ఉపాయాలు ఆలోచిస్తున్నారు. కిరణచంద్రుని మాయచేసి, ఒప్పించాలని ప్రయత్నించారు. కాని, అతడు వారి వలలో పడలేదు. అన్ని ప్రయత్నాలు విఫలమయాక జతీంద్రుని దగ్గరకు అతన్ని రానియ్యకుండా దాసుని ఆవలకు పంపివేశారు.

జతీంద్రుని బయటికి పంపు సన్నాహములు జరుగుతున్నాయి. జతీంద్రునకిది సమ్మతము కాదు. జైలు ఆసుపత్రిలో, తన సోదరుల మధ్యనే ప్రాణములు విడుచుటకతడు నిశ్చయించుకొన్నాడు. దాసు విడుదల నెట్లయినను అడ్డగించాలని కపూర్, వర్మ ప్రభృతులు ఊహించారు. వారికొక ఉపాయం దొరికింది.

చక్కని ఉపాయం.

జతీంద్రదాసు మంచమును యితరులెవ్వరు సమీపించుటకు వీల్లేకుండా ఆసుపత్రి తలుపులు మూసివేశారు. ఒకదానిపై మరొకటిగా యినుప మంచాలు అమర్చారు. వాటికింద ఆసుపత్రిలో వున్న గురు విప్లవకారులు పడుకున్నారు. వారందరు చిక్కి శల్యములై యున్నారు. దగ్గర కొన్ని సోడాబుడ్లుకూడా పెట్టుకొన్నారు. ఈ మంచముల నేమాత్రం కదల్చినను విప్లవకారులమీద కూలుతాయి. వీరు విగతజీవులవుతారు.

జైలు సూపరెండెంటు యీ దృశ్యాన్ని చూచి మండిపడ్డాడు. జైలు డాక్టరుకూడా వచ్చి చూశాడు. అప్పుడు వారు దాసు అంగీకారం లేనిదే అతన్ని విడుదల చేయం అని వాగ్దానం చేశారు. "నన్ను విడుదల చేయుటకు ప్రయత్నిస్తే ప్రతిఘటిస్తాన"ని దాసు సవాలు చేశాడు. అట్టి బలహీన స్థితిలో దాసు ప్రతిఘటిస్తే అతని ప్రాణములు నిస్పందేహంగా పోతాయని జైలు అధికార్లందరికి తెలియును. దానితో జతీంద్రుని విడుదల ప్రయత్నం ఆపివేయబడింది. "రవి అస్తమించని సామ్రాజ్యము" నుపాలించే ప్రభుత్వం ఒక్క ఖైదీని విడుదలచేయుట కొర్దరిచ్చి, వెంటనే దాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది!

జతీంద్రుని మరణము.

జతీంద్రుడు రోజులోజుకు కృశించిపోతున్నాడు. దృష్టి బొత్తిగా క్షీణించింది. ఎల్లప్పుడు స్మృతితప్పి పడియుండేవాడు. తెలివివచ్చిన కొద్ది నిమిషములు మాత్రం చిరునవ్వు నవ్వేవాడు తిరిగి కిరణ చంద్రుని ప్రవేశం జరిగింది. జతీంద్రుడు తన తమ్మునితోను, యితర విప్లవకారులతోను యేమో మాట్లాడ బోవును. కాని, శక్తిలేదు. డాక్టరు వచ్చి, "యెట్లున్నా"వని అడిగాడు. దాసు చిన్న మందహాసం చేసేవాడేగాని, "ఇక్కడనొప్పి, అక్కడ బాధ" అని చెప్పిన పాపం యెరుగడు. ఆ శాంతము, ఆ ఓరిమి అనిశ్చింత వ్లెరికి ఆశ్చర్యం పుట్టించేది. 10 రోజులు వరుసగా అతడిట్టి స్థితిలో ఉన్నాడు. ఒక్కసారి మాత్రమే అతడు మాట్లాడగలిగాడు.

"నీమరణమువల్ల మన పార్టీకిని, దేశానికిని ఏమి కలుగును?" అని కపూర్ అడిగాడు. జతీంద్రుడీ విధంగా సమాధాన మిచ్చాడు:

"నా పార్టీకిని, నా దేశానికిని నేను చేయగలిగిన ఉత్తమసేవ నా ప్రాణత్యాగమే."

ఎంతమంది యువకులిట్టి సమాధానం చెప్పగలరు? చెప్పి, ధీరులవలె సంకల్ప సిద్ధులు కాగలరు?

జతీంద్రదాసు దక్షిణమైన దినం ఆసన్నమయింది. 1929 వ సం॥ సెప్టెంబరు 13వ తేదీని డాక్టరు వచ్చి, ఆసుపత్రిలో ఉన్న విప్లవకారులతో జతీంద్రుని అవసానకాలం వచ్చిందని చెప్పాడు. ప్రేమపూరితమైన నిండుహృదయాలతో వారతనిని సమీపించారు. "వందే మాతరం" గీతాన్ని నెమ్మదిగ పాడారు. కాంతిరస మొలుకు వదనారవిందముపై సుందరమైన మందహాసం వెలిగింది. జతీంద్రుడు ఆరోజుననే, అనగా 63వ దీక్ష దినాన్ని మృతి నొందాడు.

భారతదేశంలో జరుగుతున్న స్వాతంత్ర్య సమరంలో జతీంద్రుని త్యాగదీక్ష తాండవమాడుతూ ఉంటుంది. జతీంద్రుడు ఖడ్గ [illegible] చేబూని, శత్రువుతో పోరాడి, దేశాన్ని [illegible] మునుండి [illegible] సంకల్పించిన [illegible] అయినను, అతడు చెరసాలలో [illegible] సాత్విక [illegible] మైన ప్రాయోపవేశ [illegible] బించి, [illegible] మతమునే గాక [illegible] నతో [illegible] అద్వితీయుడని [illegible] న్నారు రాజకీయ ఖైదీల స్థితి [illegible] [illegible] జతీంద్రుని [illegible] [illegible]

“నాదేశానికి నేను చేయగల్గిన ఉత్తమ సేవ నా ప్రాణత్యాగమే”

తూర్పు గోదావరి జిల్లా ఆర్థికరాజకీయపాఠశాల రాజమండ్రి

పై పాఠశాల ప్రారంభించి యిప్పటికి 15 రోజులు గడచింది. అగష్టు 12 తేదీ సాయంకాలం వరకు పాఠశాల కార్యక్రమం సరిగా నడచును. 13 తేదీని పాఠశాల సాధారణ సమావేశము జరిగి రిపోర్టు చర్చించుటతో పాఠశాల ముగియును. ప్రస్తుతము యీక్రింది విషయములు ప్రతిదినము బోధించబడుచున్నవి.

1. భారతదేశ చరిత్ర 2. ప్రపంచ రాజకీయాలు 3. ఆర్థికశాస్త్రం 4. హిందీ సంభాషణ. ఇవిగాక వివిధవిషయాలపై యీ క్రిందివారు ప్రత్యేక ఉపన్యాసాలు గావించారు.

1. కామ్రేడ్ జొన్నలగడ్డ రామలింగయ్యగారు, (యువజనోద్యమం, రైతు ఉద్యమం, వ్యవసాయ కూలీ ఉద్యమం, ఫెడరేషను)
2. కామ్రేడ్ జి. రామచంద్రరావుగారు (జీవశాస్త్రము)
3. కామ్రేడ్ అశ్వినీకుమారదత్తు (ప్రొలిటేరియన్ లిటరేచర్)
4. కామ్రేడ్ ఇనటూరి శరభరాజు (విద్యార్థి ఉద్యమం, విప్లవ సిద్ధాంతాలు)
5. కామ్రేడ్ కనివారపు సుబ్బారావుగారు (వయోజనవిద్య, సామ్రాజ్యాలు, యుద్ధాలు, గ్రామ స్వపరిపాలన)

ప్రతిదినము 1 గంట వ్యాయామ క్రీడలు, 3 గంటలు పాఠాలు, మధ్యాహ్నం 2 గంటలు పాఠాలు, సాయంకాలం ఆటలు, రాత్రి $1\frac{1}{2}$ గంటలు పఠనము జరుగుచున్నవి. ప్రతి రోజు మధ్యాహ్నం చర్చలు సాగుచున్నవి. యిప్పటివరకు "కాలము అవసరమా" "వర్గ సంఘాలు కాంగ్రెసును బలపరచునా" "ఆంధ్ర రాష్ట్రమునకై వెంటనే ఆందోళన అవసరమా" మొదలగు అనేక విషయాలపై చర్చలు జరిగినవి. విద్యార్థులందరు "ఇజ్జత్" అను సినిమాకు తీసుకు వెళ్ళబడిరి. ఆ మరునటి దినము "సినిమాలే దృష్టితో చూడాలి" అనే విషయంపై చర్చ సాగించబడెను.

సాయంకాలం $\frac{1}{2}$ గంటకాలము యోగించ బడుతోంది.

పట్టణములో జరుగు ప్రతి మీటింగులను పాఠశాలోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. వార్డులలో మీటింగులు కూడ పెట్టబడుచున్నవి. విద్యార్థులందరు ఆరోగ్యముగను, ఉత్సాహముగను ఉన్నారు.

రాజమండ్రి, 31—7—38. } పెన్మెత్స సూర్యనారాయణ, పబ్లిసిటీ సెక్రటరీ.

జతీన్‌దాసుకు మరణమెలా సంభవించింది?

జరిగించిన నిరాహారదీక్షను కనులారగాంచిన

ఒక రాజకీయ ఖైదీ తెల్పిన విషయాలు

(నవశక్తికి ప్రత్యేకం)

[illegible] ఇది. [illegible] విషయాలు తెలియు. [illegible] ఉన్నాను [illegible].

[illegible] రాజకీయ ఖైదీ [illegible] జైలు [illegible] లాహోరు కుట్రకేసు ఖైదీలు 1929 లో నిరాహారదీక్ష ప్రారంభించారు. [illegible] రాజకీయ ఖైదీల [illegible] 16 సం॥ [illegible] జతీంద్రనాథ సన్యాల్, [illegible] కృష్ణలాల్ [illegible] ప్రేమదత్త [illegible] సుఖదేవ్ [illegible] అజయకుమార్ ఘోష్, [illegible] కపూర్ గారలు.

15 రోజులు గడచాయి. గవర్నమెంటు [illegible] ప్రారంభమయింది [illegible] అని జైలు అధికార్లు [illegible] రాజకీయ ఖైదీల [illegible] 1929 వ సం॥ జూలై 10వ తేదీని లాహోరు కుట్రకేసు విచారణ [illegible] ప్రారంభించిన [illegible] యిస్తున్నారు. [illegible] జూలై 13 వ తేదీనుండి [illegible] 14 [illegible] దీక్షచేశారు. ఆరోజున ప్రారంభమయింది లాహోరు కుట్రకేసు ఖైదీల [illegible] విప్లవకారులు [illegible] చేరారు. మొత్తం 18 మంది. కాని వారిలో [illegible] రాజ్ [illegible] 9వ నాటను, ప్రేమదత్తు గారు 10వ నాటను వ్రతమునుండి విరమించారు, మిగిలినవారు సాగిస్తూనే ఉన్నారు.

నిర్బంధంగా ఆహారము నిచ్చుట.

నిరాహారులు జైలులో [illegible] స్థితి [illegible] జైలు వైద్యులు బలవంతంగా ఖైదీలకు ఆహారాన్ని [illegible] ఎక్కిస్తారు. [illegible] గొట్టాన్ని నోటి ద్వారా గాని, ముక్కు రంధ్రముల ద్వారా గాని [illegible] లోనికి ఎక్కించి [illegible] గొట్టంలో [illegible] ఆహారాన్ని పోస్తారు. ఈ విధంగా రెండు మూడు రోజుల

[illegible] చేస్తే, నిరాహారి ఒక సంవత్సరం [illegible] ప్రాణాలు [illegible] వచ్చునని వైద్యుల అభిప్రాయం. [illegible] ప్రతి రోజున [illegible] వ్యక్తికి [illegible]. ఈ బలవంత భోజనమును ప్రతిఘటించుట [illegible] వారు [illegible] ఆలోచించారు. అది ఒక శాస్త్రం [illegible]. [illegible] జతీంద్రదాసు [illegible] యీ శాస్త్ర పరిచయం [illegible]. 10వ దీక్ష దినమున, అనగా, 1929 వ సం॥ జూలై 22వ తేదీన [illegible], అగియాం, [illegible], అజయకుమార్ ఘోష్ [illegible] భోజనము యిచ్చారు. ముక్కు [illegible] గొట్టం [illegible] మెక్కించ యేమేమో చేశారు. ఆసుపత్రినుంచి [illegible] వారి ముక్కులో నుండి [illegible]. [illegible] విపరీతమైన నొప్పి, మంట బయలుదేరింది.

[illegible] ప్రతుల [illegible] వీలు [illegible] యీసారి [illegible] వచ్చింది. బలవంతంగా ఆహార [illegible] ప్రత్యేకంగా [illegible] డాక్టర్లు నియమింప బడ్డారు. వారిలో [illegible] కెప్టెన్ [illegible] గారు. [illegible] పట్టుకొని [illegible]. వెంటనే [illegible] జైలు వార్డరులు [illegible] కాళ్ళు, చేతులు బంధించి, [illegible] వేశారు. వెంటనే ఆ నిరాహారి [illegible] ముఖాన్ని [illegible] చేర్చారు. డాక్టర్లు [illegible]. [illegible] 11 రోజుల నుంచి నిరాహారిగా [illegible] చేశారు. [illegible] డాక్టర్ల [illegible] చేయు [illegible]. [illegible] కాళ్ళపై [illegible] ఉన్నారు. అయినా [illegible] డాక్టర్లు [illegible] గట్టిగా పట్టుకొని [illegible]. అప్పుడు ధైర్యం వచ్చింది కెప్టెన్ [illegible]గారికి. తమ నైపుణ్యాన్ని ప్రదర్శించ [illegible] పెట్టారు. నిరాహారి తన నోటిని గట్టిగా [illegible] చేర్చారు. [illegible] నోటిని విడదీయుటకు [illegible] సాహసం [illegible] గొట్టాన్ని ముక్కు రంధ్రంలో [illegible] డాక్టరు. విప్లవకారి గట్టిగా [illegible]. దానితో గొట్టం నోటిలోకి పోయింది. అప్పుడా గొట్టాన్ని గట్టిగా పండ్లతో కొరికి పట్టుకొన్నాడు. పాపం యీ డాక్టర్ ఏమి చేయగలడు? "ఈవేళ కిక నీకు ఆహారం ఎక్కించను, గొట్టమును వదలుము"ని డాక్టరు [illegible], చివరకు విడిచి పెట్టాడు. ఈ భాగవతమంతా పూర్తి అగుట కొక గంట పట్టింది. భయ, విస్మయాలతో డాక్టర్లు ఆ నిరశనవ్రతుని చివరకు [illegible] పంపివేశారు.

ఇట్లే ప్రతి యొక్కని[illegible]నూ నాటకమాడారు. [illegible] కొందరికి ఆహారం లోపలికి దిగింది. [illegible] రెండవసారి యింకా పట్టుదలతో ప్రతిఘటించా లని వారు నిశ్చయం చేసుకున్నారు.

జతీన్‌దాసు మూర్ఛ

మరునాడు, అనగా 13 వ రోజున, డాక్టరు ఇంకాయెక్కువ బలమైన రబ్బరు గొట్టాలు తెప్పించారు. ముందురోజు భాగవతం చాలవరకు నడిచింది. కాని, యీమారు విప్లవకారులకు పూర్తిగా అపజయం కలిగింది. ఒక జతీంద్రదాసుకు తప్ప అందరికీ ఆహారము లోనికి దిగింది. అతని ముక్కురంధ్రములు చిన్నవిగా ఉండడం వల్ల గొట్టమే దూరలేదు. అందరి పట్ల జయం పొందిన డాక్టరు జతీంద్రుని కూడా ఓడించుటకు నిశ్చయించుకున్నారు. ఆవిధంగా శపథంకూడా చేశారు. "నీవు నేను పాఠం నేర్పు తాను, చూడు"మని జతీంద్రదాసుకు సవాలు చేశారు. చిరునవ్వుతో జతీంద్రుడు సవాలును అంగీకరించారు. ఎట్లో డాక్టరొక చిన్నగొట్టాన్ని దాసుయొక్క ముక్కు రంధ్రంలోని కెక్కించారు. దాసు పెద్ద దగ్గ దగ్గారు. వెంటనే గొట్టం నోట్లో పడింది. దాన్ని దాసు గట్టిగా పళ్లతో కరచి పెట్టి ఉంచారు. డాక్టరు అంత మాత్రంచేత నిరాశచెందలేదు. మరొక గొట్టం తెచ్చి ముక్కులో దూర్చారు. దానిని కూడా దాసు నోటిలోకి తెచ్చి పళ్ళతో కరచిపెట్టి ఉంచారు. డాక్టరుకు కోపం, దుఃఖం, నిరాశ ఒక్కుమ్మడిగా వచ్చాయి. దాసుకు ఊపిరిఆడుటలేదు. ఊపిరితీసుకొనుటకు ఒక్కసారి నోరు తెరిచారు. ఇదే సమయం అని డాక్టరు ఒక అడ్డకోలను దాసు నోటిలో పెట్టి, మరొకగొట్టాన్ని లోపలి కెక్కించారు. నోటిలో మూడు గొట్టాలున్నాయి! ఆయాసం యెక్కువౌతోంది. ఊపిరి ఆడటంలేదు. బాధ మితిమీరు తోంది. కొంత సేపటికి దాసు మూర్ఛితుడయారు. డాక్టరుకు గాబరా పుట్టింది. వెంటనే గొట్టాలు పైకి తీశారు. కాని, కాలం మించి పోయింది. మూడవ గొట్టం అన్నకోశంలోకి పోవుటకు బదులు వాయు కోశంలోకి పోయింది. పందెములో దాసు గెలిచారు.

యమయాతన.

ఆరాత్రి దాసుపడిన యమయాతన వర్ణింప శక్యంకాదు. ఊపిరి పీల్చుటకు ప్రయత్నిస్తాడు. కాని శక్తి చాలదు. మధ్యమధ్య తెలివి వచ్చినప్పుడు ఓగ్గరగా అరచేవాడు. గిలగిల కొట్టుకొనేవాడు. తిరిగి స్మృతి తప్పిపోయేది. చావు బ్రతుకుల మధ్య యీవిధంగా కొట్టుకొంటూన్న దాసును చూచేవారెవరూ లేరు. అతని స్థితిని గురించి జైలు డాక్టరు దగ్గరకు కబురువెళ్ళింది. వెంటనే అతడు పరుగెత్తుకొని వచ్చాడు. దాసునుచూచి నిర్ఘాంతపోయాడు. కాని, అతడు స్పెషల్ డాక్టరు కానందున చికిత్సచేయుట కధికారం లేదు. కనుక, జైలు సూపరెండెంటుకు, స్పెషల్ డాక్టర్ గుండాగారికి టెలిఫోన్ చేశారు. ఈలోగా దాసుయొక్క ప్రాణములు ఆగవని భావించి, అతడే మూడు ఇంజక్షన్లు యిచ్చాడు. దాసు నాడి పడిపోతోంది. స్థితి భయంకరం మారింది, ఇంతలో గుండాగారు వచ్చేశారు. అయినప్పటికీ గాబరా లేదు. నిరాశతోనే యింకా కొన్ని యింజక్షన్లు యిచ్చారు. బ్రాందీ, మరికొన్ని మందులు కలిపి నోటిలోపోశారు. కాని దాసు వాటిని కక్కివేశాడు!

రాత్రి అంతా దాసు అస్థిరంగానే ఉన్నారు. మరునాడు తీవ్రమైన జ్వరం వచ్చింది. ఊపిరి తిత్తులలో అపరిమితమైన మంట. గుండెలలో సమ్మెట పోట్లవంటి నొప్పి.

నిరశన వ్రతుల పట్టుదల.

గవర్నమెంటుకు కొంచెం చెమట పుట్టింది. 15వ రోజున ఒక ప్రకటన చేశారు. లాహోరు కుట్ర కేసు ముద్దాయిలకు మాత్రం ప్రత్యేక సౌకర్యము లిచ్చుటకు ప్రభుత్వం అంగీకరించింది.

కాని, యీ దేశభక్తుల వ్రతము స్వీయ ప్రయోజనముల కొరకు కాదు. యావద్భారత రాజకీయ నిర్బంధితుల సౌకర్యార్థమై వారు నిరశన వ్రతం ప్రారంభించారు. ప్రత్యేక సౌకర్యములను వారంగీకరించలేదు.

జతీంద్రదాసు స్థితి క్రమక్రమంగా క్షీణిస్తోంది. ఊపిరితిత్తులు పూర్తిగా చెడిపోయాయి. తెలివిగా ఉన్నప్పుడు మందు త్రాగేవాడు కాదు. ఛాతీపై కట్టబడిన కట్లను పారవేశారు. మంచి నీళ్లుమాత్రం త్రాగేవాడు.

21వ రోజున శివవర్మ, కపూర్ గార్లకు కూడా ఊపిరితిత్తుల లోనికి రబ్బరు గొట్టం పెట్టడంవల్ల ఆహారం కూడా వాటిలో పడి, దాసుయొక్క స్థితికివచ్చారు.

శ్రీ పార్వతీదేవి, గణేశ శంకర్ విద్యార్థి, డాక్టర్ గోపీచంద్ గారలు జైలు ఆసుపత్రికి వచ్చి, నిరశనవ్రతులను చూచి, దీక్షను విరమించ వలసినదని బ్రతిమాలారు. కాని, రాజకీయ ఖైదీల బాధలు నివారించుటకు ఎంతటి త్యాగమైనా సరే యెక్కువ కాదని యెంచి, వారు దీక్షను విడిచిపెట్టం అని బదులు చెప్పారు. విద్యార్థి ప్రభృతులు నిరాశతో తిరిగి వెళ్ళిపోయారు. రెండు రోజులయిన తరువాత, కృష్ణలాల్, కమలనాథ తివారీగార్ల స్థితికూడా విషమించింది. వారినికూడా ఆసుపత్రికిచేర్చారు.

నిరసనవ్రతుల ఉపాయాలు.

మరణ శయ్యపైనున్న విప్లవకారులు వైద్యుల ప్రయత్నాలను ప్రతిఘటించుటలో అవలంబించిన ఉపాయములు అద్భుతములు. తమ శక్తినంతటిని వినియోగించి గొట్టముల పద్ధతిని ప్రతిఘటించేవారు. వైద్యులెంత శ్రమ పడినను అగయాం నోటిలోకి గొట్టం వెళ్ళనే వెళ్ళదు. వెళ్ళినప్పటికి, ప్రతిచుక్కను ఒక్క నిమిషంలో వాంతి రూపమున బయటికి త్రోసివేసేవారు. ఆహారం బాగా దిగినవారు శాంతంగా పడుకొని, పండ్లు తోముకొను బ్రష్‌ను నోటిలో పెట్టుకొని కక్కివేసేవారు. మెగ్నీషియం ఉప్పు అను ఒకరకమైన ఉప్పును ఆసుపత్రినుండి దొంగిలించి అది పుచ్చుకొన్నే వారు.

"నాదేశానికి నేను చేయగల్గిన ఉత్తమ సేవ నా ప్రాణత్యాగమే"

ఆహారమంతా క్షణమే బయటికి వచ్చేది. ఈ బ్రష్‌ల సంగతి జైలు అధికార్లకు తెలిసి, వాటిని లాక్కున్నారు. అప్పుడు చేతి వేళ్ళతోనే పని జరిగేది. పైగా, ఒక్కరోజులో అందరికీ ఆహార మెక్కించుట సాధ్యంకాదు.

జవహర్లాల్ రాక.

1929 సం॥ అగస్టు రెండవ వారంలో పండిత జవహర్లాల్ నెహ్రూగారు నిరశనవ్రతులను చూడ్డానికి వచ్చారు. ఆయనను మొదట ఆసుపత్రికి తీసుకొనివెళ్ళారు. అక్కడ జతీంద్రదాసు మొదలైనవారందరినీ చూడగానే ఆయన పంచప్రాణములొక్కసారిగా పోయినట్లుంది. చిక్కి శల్యములైపోయిన విప్లవకారులనుచూచి ఆయన పడిన దుఃఖమునకు మేరలేదు. ఏమిచెప్పుటకు ఆయనకు తోచలేదు. ప్రతి నిరశనవ్రతుని దగ్గరకువెళ్ళి, కొంచెముసేపు కూర్చుని, నిశ్శబ్దంగా ఆ దృఢవ్రతుని తపశ్శక్తికి జోహారులిచ్చి ఆయన వెళ్ళిపోయారు. విశ్రమించుడని చెప్పుటకు వచ్చిన పండితుని నోట మాటరాలేదు.

ఆసుపత్రినుంచి ఆయన బ్లాకులోఉన్న యితర నిరాహారవ్రతుల వద్దకు వెళ్ళారు. అక్కడ కొంచెం ధైర్యం తెచ్చుకొని, దీక్షను మానుడని కోరెను. కాని, అప్పటికే కాలం మించి పోయింది. దాసు, వర్మ, కపూర్‌గారలు మృత్యు సమీపానికి చేరుకుంటున్నారు. పండితుని మాట లెవరికిని రుచించలేదు. వికల మనస్కుడై జవహర్లాల్ జైలువిడచి వెళ్ళిపోయారు.

జతీంద్రదాసు తమ్ముడైన కిరణచంద్రదాసు తన సోదరుని చూచుటకు గవర్నమెంటు అనుమతిచ్చింది. అతనిని, డాక్టర్ గోపీచందు, లాలాదునిచందుగార్లను ఎట్లయిన నిరశన వ్రతులను ప్రోత్సాహపరచి వ్రతమును మానునట్లు చేయుడని పంజాబ్ గవర్నమెంటు కోరెను. గోపీచందు, దునిచందుగారలు సరేనని ఒప్పుకొన్నారు. కిరణచంద్రుడు మాత్రం తన సోదరునికెట్టి సలహాను యివ్వజాలనని ఖంటాపథంగా చెప్పాడు. కిరణచంద్రుడు రాత్రింబగళ్లు తన సోదరుని కనిపెట్టి యుండవచ్చునని ప్రభుత్వమువారు అనుమతినిచ్చారు. అందువల్ల అతడు యెల్ల వేళలను జైలు ఆసుపత్రిలో జతీంద్రదాసుయొక్క సేవలోనే మునిగి యుండెను.

గవర్నమెంటు లొంగుబాటు.

ఆగస్టు మాసాంతమునకు పంజాబు గవర్నమెంటు వారు లొంగుబాటుకు వచ్చారు. వారు మరొక ప్రకటన చేశారు. లహోరు కుట్రకేసు ముద్దాయిలను ప్రత్యేక తరగతి ఖైదీలుగా పరిగణించి, వారికి ప్రత్యేక సౌకర్యాలిచ్చారు. రోజుకు 12 అణాల చొ॥న భోజనం రేటు నిర్ణయించారు. అందరు కలిసి యుండుటకు అవకాశం యిచ్చారు. ఒక ఆంగ్ల దినపత్రిక, ఒక హిందీ లేక ఉర్దూ దిన పత్రిక, [illegible]క వార పత్రిక గవర్నమెంటు ఖర్చుపై [illegible]యబడ్డాయి. విప్లవకారు లందరను ఒక బ్లాకుల్లో చేర్చబడ్డారు. అక్కడ వారందరూ సమావేశమై, కొత్తగా [illegible]యబడ్డ ప్రత్యేక సౌకర్యములను గురించి ఆలోచించారు. యావద్భారత రాజకీయ ఖైదీలకు యీ ప్రత్యేక సౌకర్యాలు [illegible] తప్ప [illegible] దీక్షను విడిచి[illegible]

[illegible]ప్పం అని ఏకగ్రీవంగా నిర్ణయించి, గవర్నమెంటుకు, ప్రజలకు తెలియజేశారు.

మరొకసారి గవర్నమెంటుకు ఆఘాతంగం కలిగింది. కౌన్సిల్ ఠాకూర్, లాలా దునిచందు మొదలైన వారితో కూడిన విచారణ సంఘాన్ని ఒకటి గవర్నమెంటు నియమించింది. ఈ విచారణ సంఘంవారు కొన్ని సిఫార్సులు చేశారు. వాటిని యావద్భారత రాజకీయ ఖైదీలకు వర్తింప జేసుతవని అభిప్రాయం యిచ్చారు. గవర్నరు వీరి సిఫార్సులకు అంగీకారం తెలియజేశాడు. కాబట్టి, విప్లవకారులు మళ్ళీ సమావేశమై, తమ పంతము నెగ్గెనని భావించి, దీక్షను మానుటకు నిశ్చయించారు. కాని, జతీంద్రదాసు మాత్రం దీక్షను మాననని ప్రకటించారు. గవర్నరు యొక్క వాగ్దానం అమలులోనికి తేబడుననే ఆశ అతనికి లేదు. ఒక్క ప్రాణమైనా బలికానిదే ఆ వాగ్దానం చెల్లించబడదని అతడు తలచినాడు! తాను ఆహుతి యగుటకు నిశ్చయించి, మిగతావారిని వ్రతము మానుడని అతడు హెచ్చరించాడు. దానిపై తిరిగి చర్చలు జరిగాయి. చివరకు అందరును వ్రతమును మానుటకు నిశ్చయించారు. దాసు మాత్రం ద్విగుణీకృతోత్సాహంతో వ్రతం సాగిస్తూనే ఉన్నారు.

గవర్నమెంటు మాయోపాయం.

ఇదే సమయమని గవర్నమెంటు మరొక మాయోపాయం పన్నారు. ఊరు, పేరు లేని ఒక పెద్దన్నయ్యను పాటియాలానుండి లేవదీసి, అతని హామీపై జతీంద్ర దాసును జామీను విడుదల అన్నారు! దాసును యింటికి తీసుకొని పొమ్మని కిరణచంద్రునితో చెప్పారు. కాని కిరణచంద్రుడు తన అన్న అనుమతి లేనిదే అట్టిపని చేయనన్నాడు.

అప్పుడు జైలు అధికార్లు దాసుతో యీ వార్తచెప్పారు. "బెయిలులేదు, గియిలులేదు. పొమ్మ"ని జవాబు చెప్పారు. మృత్యుదేవత యొక్క ఆహ్వానం తప్ప మరొక ఆహ్వానంతో అతనికి పనిలేదు. కాని, యెట్లయినా అతనిని ఆవలకు పంపుటకు జైలు అధికారులు ఉపాయాలు ఆలోచిస్తున్నారు. కిరణచంద్రుని మాయచేసి, ఒప్పించాలని ప్రయత్నించారు. కాని, అతడు వారి వలలో పడలేదు. అన్ని ప్రయత్నాలు విఫలమయాక జతీంద్రుని దగ్గరకు అతన్ని రానియ్యకుండా దాసుని ఆవలకు పంపివేశారు.

జతీంద్రుని బయటికి పంపు సన్నాహములు జరుగుతున్నాయి. జతీంద్రునకిది సమ్మతం కాదు. జైలు ఆసుపత్రిలో, తన సోదరుల మధ్యనే ప్రాణములు విడుచుట కతడు నిశ్చయించుకొన్నాడు! దాసు విడుదల నెట్లయినను అడ్డగించాలని కపూర్, వర్మ ప్రభృతులు ఊహించారు. వారికొక ఉపాయం దొరికింది.

చక్కని ఉపాయం.

జతీంద్రదాసు మంచమును యితరులెవ్వరు సమీపించుటకు వీల్లేకుండా ఆసుపత్రి తలుపులు మూసివేశారు. ఒకదానిపై మరొకటిగా ఘనుపమంచాలు అమర్చారు. వాటికింద ఆసుపత్రిలో [illegible] గురు విప్లవకారులు పడుకున్నారు. [illegible] వారందరు చిక్కి శల్యములై యున్నారు.

దగ్గర కొన్ని సోడాబుడ్లుకూడా పట్టుకొన్నారు, ఈ మంచముల నేమాత్రం కదల్చినను విప్లవకారులమీద కూలుతాయి. వీరు విగతజీవులవుతారు.

జైలు సూపరెండెంటు యీ దృశ్యాన్ని చూచి మండిపడ్డాడు. జైలు డాక్టరుకూడా వచ్చి చూశాడు. అప్పుడు వారు దాసు అంగీకారం లేనిదే అతన్ని విడుదల చేయం అని వాగ్దానం చేశారు. "నన్ను విడుదల చేయుటకు ప్రయత్నిస్తే ప్రతిఘటిస్తాన"ని దాసు సవాలు చేశాడు. అట్టి బలహీన స్థితిలో దాసు ప్రతిఘటిస్తే అతని ప్రాణములు నిస్పందేహంగా పోతాయని జైలు అధికార్లందరికి తెలియును. దానితో జతీంద్రుని విడుదల ప్రయత్నం ఆపివేయబడింది. "రవి అస్తమించని సామ్రాజ్యము" నుపాలించే ప్రభుత్వం ఒక్క ఖైదీని విడుదలచేయుట కార్డరిచ్చి, వెంటనే దాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది!

జతీంద్రుని మరణము.

జతీంద్రుడు రోజురోజుకు కృశించిపోతున్నాడు. దృష్టి బొత్తిగా క్షీణించింది. ఎల్లప్పుడు స్మృతితప్పి పడియుండేవాడు. తెలివివచ్చిన కొద్ది నిమిషములు మాత్రం చిరునవ్వు నవ్వేవాడు. తిరిగి కిరణచంద్రుని ప్రవేశం జరిగింది. జతీంద్రుడు తన తమ్మునితోను, యితర విప్లవకారులతోను యేమో మాట్లాడ బోవును. కాని, శక్తి లేదు. డాక్టరు వచ్చి, "యెట్లున్నా"వని అడిగాడు, దాసు చిన్న మందహాసం చేసేవాడేగాని, "ఇక్కడనొప్పి, అక్కడ బాధ" అని చెప్పిన పాపం యెరుగడు. ఆ శాంతము, ఆ ఓరిమి, అనిశ్చింత ఎల్లరికి ఆశ్చర్యం పుట్టించేది. 10 రోజులు వరుసగా అతడిట్టి స్థితిలో ఉన్నాడు. ఒక్కసారి మాత్రమే అతడు మాట్లాడగలిగాడు.

"నీమరణమువల్ల మన పార్టీకిని, దేశానికిని ఏమి కలుగును?" అని కపూర్ అడిగాడు. జతీంద్రుడీ విధంగా సమాధాన మిచ్చాడు;

"నా పార్టీకిని, నా దేశానికిని నేను చేయగలిగిన ఉత్తమసేవ నా ప్రాణత్యాగమే."

ఎంతమందీ యువకులిట్టి సమాధానం చెప్పగలరు? చెప్పి, ధీరులవలె సంకల్ప సిద్ధులు కాగలరు?

జతీంద్రదాసు దత్తమించు దినం ఆసన్నమయింది. 1929 వ సం॥ సెప్టెంబరు 13వ తేదీని డాక్టరు వచ్చి, ఆసుపత్రిలో ఉన్న విప్లవకారులతో జతీంద్రుని అవసానకాలం వచ్చిందని చెప్పాడు. ప్రేమపూరితమైన నిండుహృదయాలతో వారతనిని సమీపించారు, "వందేమాతరం" గీతాన్ని నెమ్మదిగ పాడారు. శాంతిరస మొలుకు వదనారవిందముపై సుందరమైన మందహాసం వెలిగింది. జతీంద్రుడు ఆరోజుననే, అనగా 63వ దీక్ష దినాన్ని మృతి నొందాడు.

భారతదేశంలో జరుగుతూన్న స్వాతంత్ర్య సమరంలో జతీంద్రుని త్యాగదీక్ష తాండవమాడుతూ ఉంటుంది. జతీంద్రుడు ఖడ్గ[illegible] చేబూని, శత్రువుతో పోరాడి, దేశాన్ని[illegible] మునుండి [illegible] సంకల్పించిన [illegible] అయినను, అతడు చెరసాలలో [illegible] సాత్వికో[illegible]మైన ప్రాయోపవేశాన్ని [illegible] బించి, [illegible] మతమునే గాత [illegible] నలో [illegible] అద్వితీయుడని [illegible] న్నారు. [illegible] రాజకీయ ఖైదీల స్థితి [illegible] బడ [illegible] జతీంద్రుని [illegible] వారి [illegible]

తూర్పు గోదావరి జిల్లా ఆర్థికరాజకీయపాఠశాల రాజమండ్రి

పై పాఠశాల ప్రారంభించి యిప్పటికి 15 రోజులు గడచింది. అగస్టు 12 తేదీ సాయం కాలం వరకు పాఠశాల కార్యక్రమం సరిగా నడచును. 13 తేదీని పాఠశాల సాధారణ సమావేశము జరిగి రిపోర్టు చర్చించుటతో పాఠశాల ముగియును. ప్రస్తుతము యీక్రింది విషయములు ప్రతిదినము బోధించబడుచున్నవి.

1. భారతదేశ చరిత్ర 2. ప్రపంచ రాజకీయాలు 3. ఆర్థికశాస్త్రం 4. హిందీ సంభాషణ. ఇవిగాక వివిధవిషయాలపై యీ క్రింది వారు ప్రత్యేక ఉపన్యాసాలు గావించారు.

1. కామ్రేడ్ జొన్నలగడ్డ రామలింగయ్యగారు, (యువజనోద్యమం, రైతు ఉద్యమం, వ్యవసాయ కూలీ ఉద్యమం, ఫెడరేషను)
2. కామ్రేడ్ జి. రామచంద్రరావుగారు (జీవశాస్త్రము)
3. కామ్రేడ్ అశ్వినీకుమారదత్తు (ప్రొలిటేరియన్ లిటరేచర్)
4. కామ్రేడ్ ఇనటూరి శరభరాజు (విద్యార్థి ఉద్యమం, విప్లవ సిద్ధాంతాలు)
5. కామ్రేడ్ కనివారపు సుబ్బారావుగారు (వయోజనవిద్య, సామ్రాజ్యాలు, యుద్ధాలు, గ్రామ స్వపరిపాలన)

(ప్రతిదినము 1 గంట వ్యాయామ క్రీడలు. 3 గంటలు పాఠాలు, మధ్యాహ్నం 2 గంటలు పాఠాలు, సాయంకాలం ఆటలు, రాత్రి $1\frac{1}{2}$ గంటలు పఠనము జరుగుచున్నవి. ప్రతి రోజు మధ్యాహ్నం చర్చలు సాగుచున్నవి. యిప్పటివరకు "కాలము లవసరమా" "వర్గ సంఘాలు కాంగ్రెసును బలపరచునా" "ఆంధ్ర రాష్ట్రమునకై వెంటనే ఆందోళన అవసరమా" మొదలగు అనేక విషయాలపై చర్చలు జరిగినవి. విద్యార్థులందరు "ఇజ్జత్" అను సినిమాకు తీసుకు వెళ్ళబడిరి. ఆ మరుసటి దినము "సినిమాలే దృష్టితో చూడాలి" అనే విషయంపై చర్చ సాగించబడెను. [illegible] సాయంకాలం $\frac{1}{2}$ గంటకాలము యోగించ బడుతోంది.

పట్టణములో జరుగు ప్రతి మీటింగులను పాఠశాలోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. వాడలలో మీటింగులు కూడ పెట్టబడుచున్నవి. విద్యార్థులందరు ఆరోగ్యముగను, ఉత్సాహముగను ఉన్నారు.

రాజమండ్రి, 31—7—38. } పెన్మెత్స సూర్యనారాయణ, పబ్లిసిటీ సెక్రటరీ.

మునగాల.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘంవారు నియమించిన జమీందారీ విచారణ సంఘ సభ్యులగు పేట బాపయ్య, కాకాని వెంకటరత్నం, అన్నే అంజయ్య, బారిష్టరు ఎనిగళ్ళ వెంకటరత్నం, సంపూరి ప్రసాదరావు, అః రాః గోవిందశర్మగారలు మునగాల వెళ్ళి, ఎస్టేటు రైతుల కష్టాలను గురించి సమగ్రమైన విచారణను జరిపిరి. 7 వ తేదీన జరుగబోవు జిల్లా కాంగ్రెసు సంఘ సమావేశంలో వారి రిపోర్టు చర్చింపబడును. మునగాల కాంగ్రెసు కమిటీలో చంద్రి రాజేశ్వరరావుగారు, వెల్లంకి విశ్వేశ్వరరావుగారు మొదలైనవారు యువక వాలంటీర్లతో జట్టులుగా బయలుదేరి, ఎస్టేటు గ్రామములలో కాంగ్రెసు ప్రబోధం చేయుచున్నారు.

వీరు చేయుచున్న తీవ్రప్రచారంవల్ల కలుగుచున్న కదలికను అణచుటకై జమీందారీ ఉద్యోగస్థులు అనేక అక్రమ పద్ధతుల నవలంబిస్తున్నట్లు తెలియుచున్నది. ఎస్టేటు మేనేజరు మొదలైనవారు గ్రామాల వెంబడి తిరిగి, ప్రజలను కాంగ్రెసులో చేరవద్దని హెచ్చరిస్తున్నారు. కాంగ్రెసు ఉపసంఘం యెదుట సాక్ష్యమిచ్చిన గ్రామస్థుల పశువులను చెరువులకు రానివ్వటలేదు. జమీందారుగారి బీళ్లలోను, పొలముల లోను పడుచున్నవని అక్రమంగా రైతుల గొడ్లను బందెల దొడ్లలో పెడుచున్నారు. కేసులుకూడా అనేక మందిపై బనాయిస్తున్నారు.

ముక్త్యాల ఎస్టేటు.

చెవ్వుకొమ్ముపాలెంలో రైతులపై 144 వ సెక్షన్ ప్రయోగింపబడిన తరువాత సంచలనము ప్రారంభమైనది. వాసిరెడ్డి నారాయణరావు, శివలింగప్రసాద్‌గారలు ఎస్టేటు గ్రామాలలో ప్రచారం చేశారు. జమీందారు అక్రమాలను నిరోధించుటకై రైతులను సంఘటన పరుస్తున్నారు. తమ హక్కులను నిరోధిస్తున్న యీ 144 వ సెక్షన్ తొలగించబడనిచో, సత్యాగ్రహంకూడా చేయుటకు రైతులు సంసిద్ధులుగా ఉన్నారు. జయంతి గ్రామంలో 10 యేండ్లనుండి యెస్టేటు ఉద్యోగస్థులు గ్రామస్థులచే అర్జీలు పెట్టించుకొని చేలకు నీళ్లిచ్చు పద్ధతి అవలంబిస్తున్నారు. ఈయేడు నందిగామనుచ్చి. ఒకొక్కరైతే అర్జీలు పెట్టుకోవలసిందిగా నిర్బంధిస్తున్నారు. రైతులు 12 మైళ్ల దూరంలోఉన్న నందిగామ వెళ్ళలేక, అనేక యిబ్బందులు పడుతున్నారు. కీసరలో, మాదిగ గూడెంనుండి వచ్చు 2½ గజముల వెడల్పుగల పుంతలో 1 గజం జమీందారు ఆక్రమించి, దాన్ని పైరు చేసుకొంటున్నాడు. హెంపాటున ఆ చేలలోపడు రైతుల గొడ్లను బందెలదొడ్లలో పెడుతున్నారు.

లంచాలు.

కాజ గ్రామ కరణం రైతులపై అక్రమంగా 6 నెంబరుక్రింద సొగులనుచేర్చి వసూళ్లు చేసినందుకు రైతులనుండి రిపోర్టు వెళ్లగా, కలెక్టరుగారు ఆ కరణాన్ని సస్పెండు చేశారు. ముదునూరు గ్రామస్థులు మామూళ్ళివ్వలేదని క్రోధంచేత కాలువనీరు యివ్వలేదని జిల్లా కాంగ్రెసు కమిటీనుండి రిపోర్టులు వెళ్లగా, గుడివాడ సబ్ డివిజనల్ ఆఫీసరు ఆకేసును విచారించుచున్నాడు. తిరువూరు పాత సబ్ రిజిస్ట్రార్ తమవద్ద మామూళ్లు పుచ్చుకున్నాడని ప్రజలు రిజిస్ట్రార్ జనరల్‌వద్ద సాక్ష్యములీయగా, ఆ సబ్ రిజిస్ట్రార్ తాత్కాలికంగా సస్పెండ్ చేయబడ్డాడు.

తిరువూరు తాలూకా.

తిరువూరు తాలూకా, కొండపర్వ మొఖాసాదారు కుమారుడున్నూ, వారి నౌకర్లును కలసి మరదు శ్రీరాములుగారిని పైరును ఘోరంగా కొట్టి వెళ్ళి పోయినట్లునూ, మరునాడు శ్రీరాములుగారి బంధువులు నూజివీడు పోలీసు సర్కిల్ ఇనస్పెక్టర్‌గారివద్ద రిపోర్టు యిచ్చినట్లును, విస్సన్నపేట పోలీసు స్టేషన్లో పోలీసువారు దెబ్బలుతిన్న శ్రీరాములుగారివద్ద స్టేటుమెంటు తీసుకొని, ఆసుపత్రిలో ఆయనకు చికిత్స చేయించుచున్నారనియు శ్రీ వి. నారాయణరావుగారు (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యుడు) మాకు వ్రాయుచున్నారు.

సత్తెనపల్లి.

సత్తెనపల్లి తాః కాంగ్రెసు కమిటీవారి యాజమాన్యమున కూలీ రైతుల సమావేశం ఒకటి 25-7-38 వ తేదీని యిరుకు పాలెం వనంలో జొన్నలగడ్డ రామలింగయ్యగారి అధ్యక్షత క్రింద జరిగింది. గ్రామముల నుండి సుమారు 600 మంది వ్యవసాయ కూలీలు రైతులు వచ్చారు. సమావేశంలో యీ క్రింది తీర్మానం ఆమోదించబడింది.

"రైతుల దారిద్ర్యానికి ముఖ్యకారణం బ్రిటిష్ ప్రభుత్వపు భూమిశిస్తు విధానం, ఎంత చెల్లించినప్పటికీ తీరని బాకీలు, ఉద్యోగుల లంచాలేగాని, కూలీలకిచ్చే కూలి కాదని అభిప్రాయపడుచు, రమరమంటె అతి బీదరికాన్ని అనుభవిస్తూన్న వ్యవసాయ కూలీల యెడల రైతులు గౌరవంగా ప్రవర్తిస్తూ, తమ ఆర్థిక పరిస్థితుల ననుసరించి కూలీలకు కనీసపు వేతనములు అంగీకరిస్తూ, దీనరైతు—కూలీలుకలసి సామ్రాజ్య ప్రభుత్వముతోను, వడ్డీ వ్యాపారస్థులతోను, పెద్ద భూస్వాములతోను పోరాటాన్ని సాగించుటకే సభవారు తీర్మానించుచున్నారు".

చల్లపల్లి

చల్లపల్లి జమీందార్లుగారు చట్టం ప్రకారం ప్రత్యేక హక్కులు లేకుండా, మంగళాపురం, రామానగరం మొదలైన గ్రామాలలో అనాదినుండి ఉన్న గోభూములను, సాముదాయిక భూములను స్వాధీనం చేసుకొని, అన్యాక్రాంతం చేస్తున్నారు. పెంపువడ్డీలను తరతరముల నుండి సేకరించిన ధనంతో, విచక్షణలేక, భాగ్యవంతులా భూములను కొనుక్కొంటున్నారు, భూమ్యాక్రమణ, అన్యాక్రాంత తృష్ణ కాహుతిగాని సాముదాయిక భూములు సాధారణంగా లేవనియే చెప్పవచ్చు. ఇదే విధముగా రాజాగారు పోతార్లంక సరిహద్దులో మొట్టమొదట ఉండే 15 యకరములను పేలకొలది యకరములుగా మార్చివేసుకున్నారు. లంక భూములను కూడా అక్రమంగా తమ స్వాధీనం చేసుకొని, వాటిలోని తోవలను అరికట్టుచున్నారు.

మెట్టిమానుగడ్డ

చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, మెట్టిమానుగడ్డ గ్రామంలో వడ్డీ వ్యాపారస్థులు ఋణనివారణ చట్టమునకు పూర్వం వ్రాయించుకున్న ప్రామిసరీ నోట్లు యిప్పుడు ఋణం తీసుకొన్నట్లుగా రైతులవద్ద

కర్షకు[డే భారత] దేశానికి [వెన్నెముక]

భారతదేశమంత[...] వృష్టము[...] [...]నా, దినదినమూ రైతు [...]లభించుతున్నది.

వ్రాయించుకొంటున్నారు. వ్రాయుటకు నిరాకరిస్తే యిండ్లనుండి వెళ్లిపోవలసిందని నిర్బంధిస్తున్నారు. 1347 వ ఫసలీకి రైతులకు రావలసిన మక్తా[...] మళ్ళములలోనే ముద్రయువేసి ఉంచివేశారు. అందువల్ల రైతులు వస్తులతో మాడుతున్నారు.

విజయనగరం

అనకాపల్లి తాలూకా, కశిపాక గ్రామస్థులు నలుగురు గొల్లలను ఎస్టేటు అమీనా ఎర్రపల్లి పేరాజుగారి ఉత్తరువుపై, రాజకోవెలముందు పందిరి స్తంభాలకు విరుగగట్టి, నౌకర్లు పొద్దుపోయేవరకు వారినట్లే యుంచిరనియు; రెవిన్యూ మంత్రిగారికిని, అధికారులకును అర్జీలు పెట్టుకొన్నందుకే వీరిని యీవిధంగా హింసించుచున్నారనియు, వి. జె. గుప్తగారు మొదలైన కాంగ్రెసు నాయకులచ్చటికి వెళ్లి విచారించి నప్పటికీ ఏమియు లాభంలేదనియు, రైతులపై క్రిమినల్ కేసులు కూడా కొన్ని జరుగుచున్నవనియు ఆం. రా. కాంగ్రెసు జమీన్ రైతుల ఉపసంఘ కార్యదర్శి శ్రీ [...] ప్రగడ మందేశ్వరశర్మగారు ప్రకటించుచున్నారు.

వ్యవసాయ కూలీలు

22—7—38 వ తేదీనుండి నెల్లూరుజిల్లా, పడవలూరు గ్రామంలో 1500 మంది వ్యవసాయ కూలీలు సమ్మె చేస్తున్నారు. ఏ కొద్దిమందోతప్ప, మిగిలినవారు పనిచాలించారు. కొందరు రైతులు సమావేశమై, కూలీలకు సహాయపడే బీదరైతులపై సంఘ బహిష్కారం చేయాలని ప్రయత్నిస్తున్నారు.

నెల్లూరు తాలూకాలో తోటపల్లి, గూడూరు, పెంకలిపూడి, మామిడిపూడి, పైనాపురం, వేల[...], సోమరాజుపల్లె మొదలైన గ్రామాలలో మూడు [...] రోజులనుంచి 3000 మంది కూలీలు సమ్మెచేస్తున్నారు. వీరి ముఖ్యమైన కోరికలు: పిచ్చుముంతలరద్దు, పోగు బోసులలో తుంగ, కట్టె వగైరాలు తెచ్చుకొనుటకు హక్కు, నాముపద్ధతి రద్దు; ఏ గ్రామంలో పండిన ధాన్యం ఆగ్రామంలో కూలీలకిమ్మట. ఈ సామాన్యమైన కోర్కెలకుకూడ ధనిక రైతులు ఒప్పుకోవడంలేదు.

ఊరేగింపులు.

నెల్లూరు, కోవూరు తాలూకాలలో సుమారు 50 గ్రామాలలో వ్యవసాయ కూలీలు సమ్మెచేస్తున్నారు. సోమరాజుపల్లె, పంచాగ్నుల కాంద్రిక, ఇందుకూరుపేట, కొత్తూరు మొదలైన గ్రామాలలోను, కోవూరు తాలూకాలో ఊటుకూరు, కొడవలూరు మొదలైన గ్రామాలలోను శ్రీవెన్నెలగంటి రాఘవయ్య, గండవరపు హనుమారెడ్డి, వేమూరు లక్ష్మయ్యగార్లు సంచారం చేశారు. యానాది సంఘంవారు, హరిజన కూలీలు

ఊరేగింపులుగా బయలుదేరి, సమ్మెదార్లకు ప్రబోధం చేస్తున్నారు. కార్మికుల కనీసపు వేతనములు యిచ్చే వరకు సమ్మెను ఆపవద్దని ప్రచారం జరుగుతోంది. స్త్రీ కార్మికులుకూడా యీ ప్రచారంలో పాల్గొంటున్నారు.

కృత్తివెన్ను జమీ.

కృత్తివెన్ను జమీలో చేరిన నిడమర్రు గ్రామములో అనాది బంజరు భూములలోనికి రైతుల పశువులను రానీయకుండా, జమీందారు ఆమరకం చేసుకోవాలను ఉద్దేశంతో ఆటంక పరచుచున్నాడు. జమీందారుయొక్క ఉద్యోగస్థులు పశువులను దొడ్డిలో పెట్టుటకు పూనుకొంటున్నారు.

బరోడా

బరోడా సంస్థాన రైతులు "రైతు దినోత్సవా"న్ని ఉత్సాహంతో జరిపారు. జూలై 3 వ తేదీని బహిరంగ సభలు నిషేధించినందుకు యీసభలు జరిపి తమ హక్కును ప్రకటించారు. బరోడా ప్రభుత్వానికి భయంపుట్టింది. ఎట్లయినా రైతు ఉద్యమాన్ని అణచుటకు నిశ్చయించుకొంది.

గుజరాత్ రైతుసంఘ కార్యదర్శి డి. యం. వంగార్‌కార్‌గారిని నవసారి జిల్లాలో ప్రవేశించకూడదని నిషేధించారు. ఇందూలాల్ యాగ్నిక్‌గారికి కూడా యిదే ఉత్తరువు. దీనితో సంతృప్తిపడక, బరోడా ప్రభుత్వం 50 మంది పోలీసులను నియమించి రైతులను లోబరుచుకొనుటకు పూనుకొంది, ప్రభుత్వ సహాయంతో జమీందార్లు రైతులమీద కేసులు సృష్టించి అవమానం చేస్తున్నారు.

అయినప్పటికీ, రైతులు తమ భూములను విడచుటలేదు. సేద్యము చేసుకుంటూనే ఉన్నారు. కొందరి చేతమట్టుకు నిర్బంధంగా పత్రాలు వ్రాయించుకొంటున్నారు. మిగిలిన రైతులు భూములపై స్వేచ్ఛగా ఉన్నారు.

సరిహద్దు రాష్ట్రం

ఇతర రాష్ట్రముల రైతుల కేమాత్రం తీసిపోరు సరిహద్దు రాష్ట్రమందలి రైతులు. గత 5 సంవత్సరములనుంచి 'సేరి' యందలి, 'ఘల్లాధీర్' యందలి రైతులు తమ భూములపై పంటలు పండించుకొనే హక్కుకొరకు హోరాహోరీగా పోరాడుచున్నారు. 'తోరూ' జమీందారు కియ్యవలసిన శిస్తులను ఆర్థిక మాంద్యమువల్లను, ధరల పతనమువల్లను చెల్లించలేక పోతున్నారు.

గడచిన మాసంలో యీపోరాటం తీవ్రరూపం దాల్చింది. జమీందారుయొక్క మనుష్యులు పెద్ద పోలీసుదళంతో గ్రామాలమీదపడి, రైతులను భూముల నుండి తరుముటకు ప్రయత్నించారు. ఈవిధంగా హింసింపబడే పురుషుల అగచాట్లు చూడలేక, స్త్రీలు బయటికివచ్చి, పొలములలో అడ్డగించారు.

పోలీసులు 18 మంది రైతులను ఎరెస్టుచేశారు. కాంగ్రెసు నాయకులు ప్రతిదినం బహిరంగ సభలుజరిపి రైతుల పోరాటాన్ని బలపరిచారు. జూలై 4వ తేదీని రైతులంతా సమావేశమై, జమీందారుమీద సత్యాగ్రహం చేయాలని తీర్మానించుకున్నారు, 8వ తేదీని ఉద్యమానికి ప్రారంభోత్సవం జరిగింది. ఆచిన్న గ్రామంలో వేలకొలది రైతులు, యెర్రచొక్కాల దళంవారు చేరి సత్యాగ్రహం ప్రారంభించారు. నూరు సంవత్సరములనుండి రైతులచే అనుభవింపబడుతూన్న భూములను ఆక్రమించుకొనుటకు నవాబు మనుష్యులుగాని, పోలీసులు గాని ఆవైపే రాలేదు. రైతులు ఎర్రజెండాలతో బయలుదేరి, రైతుకేకలతో ప్రయాణమై, చట్టాన్ని ధిక్కరించి జమీందారుచే ఆక్రమింపబడిన భూములనుదున్ని సాగు చేశారు.

బీహార్.

శాంతి భద్రతలను కాపాడు నెపంమీద 50 మంది గూర్ఖా సైనికులు ఆయుధములతో బెహాం, ఆర్వాల్ మొదలైన గ్రామాలలో ఉంచబడ్డారు. జహానుబాద్‌వద్ద స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌క్రింద 25 గురు గూర్ఖాలు హాజరు. ఈ కలెక్టరుగారు కేసులను సృష్టించే పనిలో నిమగ్నులై ఉన్నారు. వందలకొలది రైతులమీదను, రైతు శ్రేయస్సుకొరకు పనిచేయువారి మీదను కేసులు బనాయించారు. జమీందార్లే దీనికంతటికీ కారణం. ఈ సంవత్సరం బీహార్ రాష్ట్రంలో కొన్ని వేలమంది రైతులు జైలుకు పంపబడ్డారు. బంజరు భూములపై హక్కుకొరకు పోరాడినందుకు అనేకమంది రైతులు ఒక్క గయా జిల్లాలో జైలుకు పంపబడ్డారు. ఇద్దరు జైలులోనే ప్రాణం విడిచారు.

గ్రామాలలో గూర్ఖా సైనికులను స్పెషల్ ఆఫీసర్లు ఊరేగించడం ప్రారంభించారు. రైతులలో కోపాన్ని చెలరేగిపోయింది. కాంగ్రెసు మీదకూడా వారికి అనుమానం కల్గింది. కాంగ్రెసులో సభ్యులుగా చేరుటకు నిరాకరిస్తున్నారు. బాధలు, అవమానములు, అపనిందలు, జైళ్లు-యివి కాంగ్రెసు మంత్రుల హయాం ఉన్నా ఎక్కువ అయాయనిమొర పెట్టుకుంటున్నారు.

బెంగాల్.

బెంగాల్ శాసన సభలో రైతులకు సంబంధించిన టెనెన్సీ బిల్లు ప్యాసు చేయబడినప్పటికిని బెంగాల్ గవర్నరు అనుమతి నిచ్చుటలేదు, మంత్రివర్గమువారు కూడా ఉపేక్షచేస్తూ కూర్చున్నారు. ఇందు విషయమై ఆందోళనచేయుటకు మొన్న 29 వ తేదీని కలకత్తాలో అఖిల బెంగాల్ రైతు దినోత్సవం చేయబడింది. వేలకొద్ది రైతులు, ఫ్యాక్టరీ కార్మికులు, విద్యార్థులు ఊరేగింపులోను, బహిరంగ సభలోను పాల్గొన్నారు. కాంగ్రెసు భవనంలో సాయంత్రం పెద్ద సభ జరిగింది. సుమారు 25,000 మంది ప్రజలు హాజరయ్యారు. సభలో సుభాష్‌బోసు ఉపన్యసిస్తూ బెంగాల్ మంత్రివర్గమును చాలా తీవ్రంగా ఖండించాడు.

తమచే ఈయబడ్డ వాగ్దానములనే బెంగాల్ మంత్రివర్గమువారు చెల్లించనందుకు మంత్రివర్గమును ఖండిస్తూ రెండు తీర్మానములు చేయబడ్డాయి. కార్మికోద్యమమునకు ప్రభుత్వం శత్రుత్వము వహించినందుకు సభవారు తమ అసమ్మతిని తెలిపారు.

ఈ ఊరేగింపులు, ఈ సభలు, ఈ తీర్మానములు చూచి బెంగాల్ ప్రధానమంత్రి ఫజ్లుల్‌హక్ ఒక ప్రకటన చేశాడు. బెంగాల్‌లో కాంగ్రెసువారంతా తన మంత్రివర్గాన్ని పడగొట్టుటే ఉద్దేశంగా పెట్టుకొని పనిచేస్తున్నారనియు, ప్రజలను దౌర్జన్యానికి పురిగొల్పుచున్నారనియు ఆ ప్రకటనలో చెప్పాడు.

అదే రోజున బెంగాల్ శాసనసభ సమావేశమయింది. టెనెన్సీ బిల్లును గవర్నరు రెండు శాసన సభలకు తిరుగగొట్టినట్లు గవర్నరునుండి వచ్చిన సందేశం చదువబడింది. ఈ బిల్లును రెండు శాసన సభలును ఆమోదించి గవర్నరు అనుమతికై పంపింది. దానిలో రెండు క్లాజులను సవరించవలసిందంటూ గవర్నరు బిల్లును తిరిగి శాసనసభలకు పంపాడు. బిల్లు అమలులోనికివచ్చు తేదీ 1938 వ సంవత్సరం, మే 31 అని ఉంది. ఈ తారీఖు గడచిపోయింది. కాబట్టి మే 31 వ తేదినుండి అమలు చేసినచో అనేక తగాదాలు, దావాలు వస్తాయి. కాబట్టి ఆ క్లాజును తీసివేయవలసిందని గవర్నరు సలహా యిచ్చాడు. రెండవ విషయం 10 సం॥ల వరకు శిస్తు హెచ్చించుటను ఆపియుంచు షరతునుకూడా తొలగింప వలసినదిగా సలహా యిచ్చాడు.

పంజాబ్.

లయల్పూరు జిల్లాలో రైతులకు భూములకు కావలసిన నీటిని ప్రభుత్వం సరఫరా చేయనందున ప్రారంభింపబడ్డ సత్యాగ్రహం అమృతసర్‌లో జయప్రదంగా సాగుతోంది. ప్రతిదినం అనేకమంది జట్టులు జట్టులుగా బయలుదేరి, శాసన ధిక్కారం చేస్తున్నారు 144 వ సెక్షన్‌ను రైతులు లక్ష్యం చేయుటలేదు. శాసనం ధిక్కరించిన వారందరినీ ఎరెస్టు చేస్తున్నారు.

శ్రీ॥ శే॥ గుత్తికొండ సత్యనారాయణగారు

ఈయన వయస్సు 30 సంవత్సరాలు. చినకళ్లేపల్లి నివాసులు. నిరాడంబర జీవి. దివితాలూకా రైతు సంఘ కార్యదర్శిగా నున్నారు. 1930, 32 జాతీయోద్యమములో పాల్గొని శిక్షను అనుభవించారు. గాంధీ మహాత్మని [...]కూడ కొంతకాలం చేసిరి. తిరిగి కృష్ణాజిల్లాకువచ్చి హరిజన ఉద్ధరణకై అమోఘకృషి చేసిరి. రైతుల పురోభివృద్ధికై కంకణం కట్టుకొని దివి తాలూకాలో ఆయకట్టు నజరానాలు, రద్దుచేయుటకు, నూతన పల్లపుభూమి సాగుకు లాంగుక్రాపుకు నీటిని సప్లయిచేయించుట తీవ్రమగు ఆందోళన సాగించెను. జమీందారీ విధానం రద్దుచేయించుటకు గట్టి పట్టుదలతో పనిచేసేవారు. దివితాలూకా రైతు మహాసభ జరిపించుటకు, ఏర్పాట్లుచేస్తూ గ్రామాలలో సంచారం చేయుచుండగా టైఫాయిడ్ జ్వరమునకు పాల్పడిరి. దానితోనే 17—7—1938 తేదీని మరణించిరి. వీరి మరణము కృష్ణాజిల్లా రైతుసంఘానికి, దివితాలూకా రైతు సంఘానికి తీరనికొరంత. వీరి జీవితము రైతు సేవయందే ముగిసింది.

వీరి మరణానికి విచారిస్తూ కామినేని వెంకటప్పయ్యగారు, కొకర్ల చంద్రశేఖరరావుగారు, చిట్టూర్పు రైతుసంఘ నోన్నరులు వ్రాశారు.

(స్వార్థత్యాగి, నిరాడంబరజీవి, రైతు సేవకులు అగు సత్యనారాయణగారి మరణానికి విచారిస్తూ వారి కుటుంబానికి మా సానుభూతిని తెల్పుచున్నాము.

—సంపాదకుడు)

కార్మికుల వర్గ పోరాటం స్వాతంత్ర్య సమరానికి దారి తీస్తుంది

సామర్లకోట

పంచదార ఆబ్కారీ కంపెనీ కార్మికుల సమ్మె.

(నవశక్తి విలేఖరి)

పై కంపెనీ కార్మికులు సుమారు 736 మంది యీ జూలై నెల 25 వ తేదీ నుండి సమ్మెను సాగించుచున్నారు. చిరకాలము నుండి వారు పడుచున్న యిబ్బందులను కంపెనీ యజమానులకు నివేదించుకొని వాటిని తీర్చుడని వేడుకున్నా యింతవరకు వారు వాటిని పెడచెవిని బెట్టినందున కార్మికులు గత్యంతరములేక సమ్మెకు దిగవలసినవారైరి. ఈ కార్మికులలో ననేకులు రెండు, మూడేళ్ళనుండి కార్మిక సంఘముగా నేర్పడి సంఘమును రిజిష్టరుచేసికొని పనిచేయుచున్నారు. దీనికి అధ్యక్షులు తూర్పుగోదావరి విశాఖపట్నం జిల్లాల కార్మికులను ప్రతినిధియైన వరహాగిరం సుబ్బారావు యం. యల్. ఏ. (కాంగ్రెసు) గారు. వీరి నాయకత్వముక్రింద యూనియను సక్రమ పద్ధతులపై కార్మికుల కష్టముల నివారించుటకు పోరాడుచున్నది. పనివారలకు అనేక యిబ్బందులున్నా ముఖ్యమైన వాటినే వారు పేర్కొని వాటిని కనీసపు కోర్కెలుగాచేసి పోరాడుచున్నారు.

కార్మికుల కోర్కెలు.

(1) సాలుకొక జీతము గ్రాట్యూటీ (2) పెన్షనులు (3) ప్రావిడెంటు ఫండు (4) అనారోగ్యముగా నున్నప్పుడు శెలవులు (5) నిరుద్యోగవృత్తి (6) కంట్రాక్టు కూలీ పద్ధతిని రద్దుచేయుట (7) జీతముల అభివృద్ధి (8) నెల విడిచి నెల పనిచేయు కూలీలకు పనిలేని సమయమున యిప్పించుచున్న పద్ధతి (9) నెలల పద్ధతి కూలీలను సర్వీసులోనికి తీసికొనుట (10) యీ యూనియనును గుర్తించుట.

ఈ కోర్కెలను చెల్లించవలసినదని కార్మికులు ఎన్నిమార్లో కంపెనీ యజమానులను వేడియుండిరి. కాని వారు లక్ష్యపెట్టలేదు. కార్మిక మంత్రి గిరిగారికి 26-6-38 వ తేదీని ఒక పిటీషను, 8-7-38 వ తేదీని ఒక పిటీషను పెట్టియుండిరి. అంతకు ముందుకూడ యూనియను అధ్యక్షుడు వరహాగిరం సుబ్బారావుగారు ఎన్నోసార్లు కంపెనీ అధికారులతోను, ప్రభుత్వముతోను మాట్లాడి యుండిరి. కాని లాభించ లేదు.

గిరిగారి యెదుట రాయబారం.

ఆఖరికి జూలై 20వ తేదీని కార్మికుల తరపున యూనియను ఉపాధ్యక్షులగు శ్రీ దవ్వూరి సత్యనారాయణ, బి. యస్. లక్ష్మణస్వామిగార్లు మదరాసు కేగి శ్రీ గిరిగారిని సందర్శించి అన్ని విషయములను నివేదించిరి. వ్రాతమూలకమైన మెమొరాండమును సమర్పించిరి. మేనేజింగు డైరెక్టరుగారిని చూడమని గిరిగారు సలహా నిచ్చిరి. గిరిగారి శిఫార్సువల్ల మేనేజింగు డైరెక్టరుగారి దర్శనము కార్మిక ప్రతినిధులకు లభించింది. మూడు ముక్కలలో ముగిసింది మేనేజింగు డైరెక్టరుగారి సంభాషణ. "మిమ్మాటికిని లేదు" అని ఒకటే జవాబిచ్చారు కార్మిక ప్రతినిధులకు.

ఆశాభంగంతో తిరిగి వచ్చారు. మదరాసు నుండి జూలై 23 వ తేదీని రాజమండ్రికివచ్చి మోబాకువర్కర్ల సభకేతెంచిన కార్మికశాఖ కార్యదర్శియైన శ్రీ వి. యస్. మూర్తిగారిని కలసి అన్ని సంగతులు వారికి మనవి చేసిరి. "చేయగల్గిన సహాయాన్ని తప్పక చేస్తానని" మూర్తిగారు వాగ్దానముచేసి, నాడే మదరాసు వెళ్ళిపోయిరి.

సమ్మెయే అంతిమ సాధనము.

21 వ తేదీ రాత్రి యూనియను జనరలుబాడీ మీటింగు జరిగింది. మదరాసునుండి రిక్తహస్తాలతో మరలివచ్చిన ప్రతినిధులు తమ అనుభవమును సభికుల కెరుకపరచిరి. కార్మికులందరు యేకగ్రీవంగా సమ్మెచేయ శపథముచేసిరి. 500 మంది సభ్యులకు పైగా నుండిరి. అందరు ఒకే మాటతో పుచ్చుకున్నారు దీక్ష. విధిలేక వారు యీ అంతిమ సాధనమునకు గడంగవలసివచ్చింది.

కలెక్టరు రాక.

25 వ తేదీ ఉదయము కార్మికుల ప్రతినిధులు శ్రీ గిరిగారికిని, కంపెనీ మేనేజింగు డైరెక్టరుగారికిని సమ్మె సంగతి తెలియచేస్తూ తంతి యిచ్చారు. జిల్లా మేజిస్ట్రేటు శ్రీ యం. వి. సుబ్రహ్మణ్యంగారున్నూ జిల్లా సూపరింటెండెంటుగారున్నూ పోలీసు బలగంతో 25 వ తేదీ పది గంటలకే విచ్చేసినారు. కార్మిక నాయకులు ... వారి నేనేమ్మని కలెక్టరుగారు కంపెనీ మేనేజరు కెల్సోగారికి సలహా యిచ్చినారు. పిలిపించి మాట్లాడుతానని చెప్పి కూడా కెల్సోగారు కార్మిక నాయకులకు కబురే పంపలేదు. అప్పుడు కలెక్టరుగారి సలహామీద కార్మిక ప్రతినిధులే కెల్సోగారిని కలసికొన్నారు. ఆయన అందకుండా పోకను పొందకుండా "నేనేవో కొన్ని సూచనలు (suggestions) శిఫార్సులు (recomendations) చేస్తాను. పైన మదరాసులోనున్న మేనేజింగు డైరెక్టరుగారు యేమంటారో" అని మాత్రం మేనేజరుగారు అన్నారు. ఈ వాగ్దానం పుచ్చుకొని రెండు వారాలవరకు వేచియుండి యీలోగా అధికారులు రాజీకి రాకపోతే అప్పుడు చేయవచ్చు కదా మీ ప్రయత్నము" అని కలెక్టరుగారు కార్మికులతో నన్నారు. "ఇట్టి వాగ్దానాలు లొంభయి అయినాయి; మాటయిచ్చి నిలబెట్టుకొనే అలవాటు మావారివారి దగ్గరలేదు" అన్నారు కార్మికులు.

రాత్రికి గిరిగారి నుండి తంతి వచ్చింది, కలెక్టరుగారికి. "వెంటనే కార్మికులు పనిలో చేరాలి. మదరాసులో జరిగిన రాయబారం వ్యర్థమైతే గవర్నమెంటుకు విజ్ఞప్తి చేసికోవాలి" ఇదీ టెలిగ్రాములోని విషయం. కలెక్టరుగారీ విషయం 26వ తేదీ ఉదయం కార్మికులకు తెలియపరచి యూనియను సభ్యులను పనిలోకి వెళ్ళండని హెచ్చరించారు. మదరాసు రాయబారం యిదివరకే వ్యర్థమైనది. మేనేజింగు డైరెక్టరు తమ ప్రతినిధులతో సరిగా మాట్లాడనైనా లేదు. ఎంతకాలం నుండి ఎన్ని అర్జీలో ప్రభుత్వానికి పెట్టుకొంటే లాభం లేకపోయినది. సమ్మె ద్వారా ఒత్తిడి చేస్తేనే ప్రభుత్వం యజమానులను లొంగదీయడాని కెక్కువ అవకాశముంటుందని నమ్మి కార్మికులు సమ్మెను మానలేదు. కలెక్టరుగారు, జిల్లా పోలీసు సూపరింటెంటు మాత్రం 50 మంది రిజర్వు పోలీసు దళంతోను, ఒక పాతికమంది మామూలు పోలీసులతోను మకాం వేశారు. అయితే పోలీసులేమియు యింతవరకు తొందర కలుగ చేయలేదు. సమ్మెదారులు శాంతంగా నడుపుతున్నారు సమ్మెను.

మిల్లులో చాలవరకు పని ఆగిపోయింది.

ఏ యిరవైమందో వెళ్ళారుపనిలోకి. బయట కార్మికులు శాంతంగా పికెటింగు చేస్తుండడం చేత యీ యిరవైమందికూడా రారేమోయని వాళ్ళను బయటికి పోనియ్యకుండా లోపలే వాళ్ళకు భోజన సౌకర్యాలు చేస్తున్నారు. కంపెనీ యజమానులు. ఫ్యాక్టరీలోని నాల్గు డిపార్టుమెంటులలోను మూడు పూర్తిగా మూతపడ్డాయి. గుమాస్తాల సహాయంతోను, నాలుగవ డిపార్టుమెంటు కొద్దిగా నడుస్తోంది. కొందరు మామూలు పనివాళ్ళను (Unskilled labour) యంత్రాల పని బాగా తెలిసిన వారికి (skilled labour) బదులుగా పెట్టినారు. వెంటనే సమ్మె కమిటీవారు ఫ్యాక్టరీల యినస్పెక్టరుకు తెలియజేశారు.

కార్మిక సమస్యలు

మరల రాజీ ప్రయత్నం.

జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ మండపాక రంగయ్య నాయుడుగారు వచ్చి కంపెనీ మేనేజరుతోను, సమ్మె కమిటీ సభ్యులతోను సంప్రదించి మరల రాజీ ప్రయత్నం ప్రారంభించారు. మొదటి రోజున కొంత రాయబారం నడిపినారు. కార్మికుల కనీస కోర్కెలు పదింటిని నాల్గింటి క్రింద తగ్గించేశారు. ఆ నాల్గు యేమనగా. (1) కంట్రాక్టు కూలీ పద్ధతిని రద్దుచేయుట (2) వేతనాల అభివృద్ధి (3) నెల విడిచి నెల పనిచేయు వారికి అలవెన్సు (4) సంచుల కుట్టువారిని సర్వీసులోనికి తీసుకొనుట. నాల్గవది కంపెనీ మేనేజరు యీ రాయబారికి ముందే ప్రవేశపెట్టినారు. మిగతా మూడింటిలో "కంట్రాక్టు కూలీ పద్ధతిని రద్దు చేయుటకు" మాత్రం పూర్తిగా ఒప్పుకున్నాడు మేనేజరు. వేతనాల అభివృద్ధి విషయంలో రోజుకొక అర్ధణా చొ॥న కూలిని హెచ్చించమన్నారు కూలీలు. కాని ఒక కానీ మాత్రం హెచ్చిస్తానంటాడు మేనేజరు. అదైన నెల జీతాల వాళ్ళకు లేదంటాడు మేనేజరు. నెల విడిచి నెల పనిచేసే వాళ్లకు పనిలేని 6 నెలలకు 2 నెలల జీతమైనా యివ్వమంటారు కార్మికులు. ఒక్క నెల వేతనమే యిస్తానంటాడు మేనేజరు. ఈ మాటలైనా ఖాయంగావు. నేను మదరాసులోని మేనేజింగు డైరెక్టరుకు వ్రాసి ఆదివారం నాడు (31-7-38) తుది జవాబు చెప్పుతానన్నాడు. ఇది వ్రాయునరికి (31-7-38) యింకా ఆ తుది జవాబు రాలేదు.

ఈ విధంగా రాజీ జరిగితే నిజంగా కార్మికుల కోర్కెలలో శతాంశమైనను తీరనట్లే భావించాలి. అయితే యీవేళ ఆ "తుది జవాబు" రాకపోతే మాత్రం రాజీ విఫలమైనట్లే. అప్పుడు కార్మికులు తమ పూర్తి కోర్కెల కోసం నిలబడతారు.

గవర్నమెంటు జోక్యము.

మదరాసు గవర్నమెంటువారు "చేయగల సహాయం చేస్తానని 23 తేదీని వాగ్దాన మిచ్చిన శ్రీ వి. యస్. మూర్తిగారిని యీ వ్యవహారం పరిష్కరించడానికి నియమించడం శుభసూచకం. 1వ తేదీకి వారు వస్తారు. చీరాల వ్యవహారంలో వారు మొదట వెళ్ళి విచారణ చేసి వ్రాసియిచ్చిన రిపోర్టు కార్మికులకు అనుకూలంగా ఉన్నదని ప్రతీతి. శ్రీ మూర్తిగారు కూలీల న్యాయమైన కనీస కోర్కెలను సంరక్షిస్తారని నమ్ముచున్నాను.

సమ్మె యేర్పాట్లు.

సమ్మెదారులు ఉత్సాహముగాను శాంతంగాను ఉన్నారు. రోజూ సభలు, ఊరేగింపులు జరుగుచున్నాయి. మద్దూరి అన్నపూర్ణయ్య, సత్యనారాయణాచారి గారు మొదలైన సోషలిష్టులు, కాంగ్రెసు ప్రముఖులు ఉపన్యాసములిచ్చి కార్మికులను హెచ్చరించు చున్నారు. రాజమండ్రినుండి మరికొందరు సోషలిష్టులు వెళ్లుచున్నారు. సమ్మెవల్ల ఆహారానికి యిబ్బంది పడుచున్న కార్మికులకు సహాయము చేయుటకు యేర్పాట్లు జరుగుతున్నాయి.

నంద్యాల

మూలసాగరం సమీపమునందున్న శ్రీ సత్యనారాయణ ఆయిల్ మిల్లునందు 100 మందికి పైగా కార్మికులు సమ్మెచేస్తున్నారు. ఫ్యాక్టరీ ఆక్టు ననుసరించి కాలపరిమితి, విరామకాలము హెచ్చించుట. కూలీలను తగ్గింప నాలోచించుటను మానుట. హమాలీలకు రేటును తగ్గింపవలదనియు, ఇంజనీరింగు డిపార్టుమెంటులో పనిచేయువారి జీతములను హెచ్చించుట మొదలైన కోరికలతో సమ్మెను ప్రారంభించిరి. మిల్లు యజమానులు అన్నిటిని అంగీకరించి, హమాలీల వేతనములను మాత్రము తగ్గించివేశారు, కనుక కార్మికులు సమ్మెను ప్రారంభించారు.

మూలసాగరమందలి నూనె మిల్లులలో సమ్మె యింకా సాగుతూనే వుంది. స్థానిక సబ్ కలెక్టరుగారు ఇరుపక్షాల ప్రతినిధులను 27 తేదీ రాత్రి సమావేశపరచి వారివాదనలను ...

(మిగతా 17 వ పేజీలో)

"కొన్ని సంస్థానాలలో ఫేసిస్టు లక్షణాలు స్పష్టంగా కన్పించుచున్నాయి" —జవహర్‌లాల్

సంస్థాన ప్రజా ఉద్యమ తీవ్రత హెచ్చుతోంది

సంస్థాన ప్రజల కాంగ్రెసు

అ. భా. సంస్థాన ప్రజల కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం యీనెల 28 వ తేదీని బొంబాయిలో సమావేశమై, రాబోవు వార్షిక సమావేశానికి జవహర్లాలు నెహ్రూగారిని అధ్యక్షునిగా ఎన్నుకొంది.

తీర్మానములు.

డా. పట్టాభి సీతారామయ్యగారిని హైదరాబాదు సంస్థానంలో కాలుపెట్టకూడదని నిషేధించినందుకు, భూలాభాయి దేశాయిగారు వకీళ్ళ సంఘము యెదుట ఉపన్యసించరాదని నిషేధాజ్ఞ యిచ్చినందుకు హైదరాబాద్ ప్రభుత్వమును ఖండిస్తూ తీర్మానించబడింది.

నిర్బంధ విధానం.

ఈ క్రింది తీర్మానాలు కూడా కార్యనిర్వాహక వర్గంవారు ఆమోదించారు.

"సంస్థాన ప్రజల సంస్థ అయిన ప్రజామండలికి చెందినవారిపై నిషేధాజ్ఞలను కురిపించి, వారిని జైళ్లలో నిర్బంధించుట చాలా సంస్థానాలలో జరుగుతోంది ఇట్టి నిరంకుశ చర్యలు ప్రజల పౌరసత్వ హక్కులకు విరుద్ధం. కాబట్టి యిట్టి చర్యలను సంస్థాన ప్రభుత్వాలు వెంటనే మానాలి.

రాజ్యాంగ సంస్కరణలు.

"కొన్ని సంస్థాన ప్రభుత్వాలు తమ సంస్థానములలో యెట్టి రాజ్యాంగ సంస్కరణలను తీసుకొనిరావాలో విచారించుటకు కమిటీలను నిర్ణయించాయి. కమిటీ నివేదికలు చేరినతరువాత, పలుకుబడిగల ప్రజానాయకులను పిలిచి వారి అభిప్రాయమడిగి, వారి సలహాలను పాటించుట చాలా ముఖ్యం: అనేక సంస్థానాలలో రాజ్యాంగ సంస్కరణ ప్రయత్నములే మొదలు పెట్టలేదు. పరిపాలనలో బాధ్యతకావాలని తపిస్తున్న ప్రజల ఆశయాలను గుర్తెరిగి, యీ సంస్థానాల ప్రభుత్వాలుకూడా రాజ్యాంగ సంస్కరణలను ప్రవేశ పెట్టుటకు కృషిచేయాలి. తిరువాన్కూరు ప్రభుత్వం వారు ప్రజా నాయకులలో సంప్రతించి, వెంటనే బాధ్యతాయుత పరిపాలన ప్రవేశపెట్టాలి."

హైదరాబాద్.

భులాభాయి దేశాయిగారు హైదరాబాద్ మత కలహముల కేసులో ముద్దాయిల తరపున వాదించుటకు హైదరాబాద్ వెళ్లారు. అక్కడ, న్యాయవాది సంఘ సభలో ఉపన్యాసమియ్యడానికి నిశ్చయింపబడింది. కాని, అట్టి ఉపన్యాసం ఈయకూడదనియు, మీటింగే జరుగకూడదనియు పోలీసు అధికారులు ఉత్తరువులు జారీ చేశారు. తన ఆత్మగౌరవమునకే ఆ వుత్తరువులు భంగకరమనిన్నీ, ప్రజల సామాన్య పౌరసత్వ హక్కులకే హానికరమనిన్నీ దేశాయిగారు ఆక్షేపణ తెలిపి, హైదరాబాదునకు తిరిగి ప్రస్తుతంతో రాకూడదని నిశ్చయించుకొని, వెళ్ళిపోయారు.

హైదరాబాదు ప్రభుత్వంవారు బహిరంగ సభలను గురించి చేసిన కొత్త నిబంధనలను ఖండిస్తూ, దేశాయిగా రీవిధంగా ప్రకటించారు.

"పైచెప్పిన రూల్సును పరిశీలించి చూడగా వ్యాపార విషయమైగాని, సాంఘిక ప్రయోజనముల కొరకుగాని జరిగే యే సమావేశమైననుకూడా పోలీసువారు నిషేధించుటకు అవకాశముగలదు. ప్రభుత్వమువారు తమకు తోచిన రీతిగా రూల్సును అన్వయించవచ్చును. తాము అణచివేయదలచిన యే సంస్థనైనను అణచివేయవచ్చును. ఈ విధంగా, పౌరులకుండవలసిన సభా స్వాతంత్ర్య హక్కును నైజాం గవర్నమెంటు తొలగించుచున్నది."

నీలగిరి.

నీలగిరి సంస్థాన ప్రభుత్వమువారిచే కొత్తగా జారీ చేయబడిన ఉత్తరువులను ధిక్కరిస్తూ ప్రజలు సత్యాగ్రహం, శాసనోల్లంఘనం ప్రారంభించారు. బాలసూర్ జిల్లాలో, ఓయామాల్ అనే గ్రామంలో సంస్థాన ప్రజల మహాసభ జరిగింది, ప్రభుత్వోద్యోగుల నిరంకుశ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ఉపన్యాసములు, తీర్మానాలు చేయబడ్డాయి. సంస్థానమందలి ప్రజలకు పౌరసత్వ హక్కులీయబడువరకు సత్యాగ్రహోద్యమాన్ని సాగించవలసినదిగా ప్రజలను కోరుతూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

అనేకమంది ప్రభుత్వ శాసనాలను ధిక్కరిస్తున్నందుకు అరెస్టు చేయబడుతున్నారు. జైలు శిక్ష విధించబడుతోంది. జుల్మానాలు కూడా వేస్తున్నారు. కాని ప్రజలు చెల్లించటంలేదు. పోలీసులు ఆస్తులను జప్తుచేయుటకై వెళ్లితే, వారిని ప్రజలు శాంతంగా నిరోధిస్తున్నారు. ఒకరోజున జుల్మానాలు వసూలు చేయుటకై పోలీసులు పాట్నా అనే గ్రామం వెళ్ళారు. ప్రజలు ఇచ్చుటకు నిరాకరించారు. ఆస్తులను జప్తు చేస్తాం అన్నారు. వెంటనే 500 మందివచ్చి సత్యాగ్రహ పద్ధతివల్ల జప్తుచేయకుండా నిరోధించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి కూడా సత్యాగ్రహం చేయుటకు వందలకొలది ప్రజలు అక్కడికివస్తున్నారు.

చుట్టుపక్కల గ్రామాల్లో కూడా యీవిధంగానే సత్యాగ్రహం జరుగుతోంది. పోలీసులు వస్తున్నారని తెలియగానే, పెద్ద శంఖం ఒకదాన్ని పూరిస్తారు; తక్షణమే కొన్ని వందలమంది పోగుపడతారు. పోగుపడి ఆస్తులను జప్తుచేయకుండా నిరోధిస్తారు.

ఈ ఉద్యమంలో అనేక మంది నిరెస్టుచేశారు. వెట్టిపనిమానుట, అదనపు పన్నులను తొలగించుట, ప్రజామండలిని ప్రభుత్వం గుర్తించుట, ప్రజల ప్రధాన కోరికలు. వీరితరఫున వనమాలి దాసుగారు సంస్థానపు ఏజంటుతో సంప్రతిస్తున్నారు. 5000 మంది సత్యాగ్రహులు హాజరై ఉన్న సభలో జుల్మానాలు తాత్కాలికంగా వసూలు చేయబడవని ఏజంటు వాగ్దానం చేశాడు. అయినప్పటికి ప్రజలు పాట్నా గ్రామం విడిచిపెట్టి వెళ్లుటలేదు.

చుట్టు ప్రక్కల సంస్థానాలనుంచి అదనపు పోలీసుదళం దిగింది. సంస్థాన ప్రజామండలి తరపున అధ్యక్ష, కార్యదర్శులు పొలిటికల్ ఏజంటుతో సంప్రతిస్తున్నారు. రాజీ కుదురువరకు తాత్కాలికంగా సత్యాగ్రహం విరమింపబడింది.

మిరాజ్

కొన్ని మాసములనుంచి బొంబాయి రాజధానిలోని మిరాజ్ సంస్థానంలో ప్రజలు ఆందోళన చేయగా చేయగా, ప్రజాప్రతినిధులును, ప్రభుత్వ ప్రతినిధులును గల సమావేశం ఒకటి ఏర్పాటు చేయబడింది. సంస్థానంలో కొన్ని సంస్కరణలు చేయుటకు ప్రభుత్వ ప్రతినిధు లంగీకరించారు. వాటిలో ముఖ్యమైనవి: స్థానిక సంస్థలలో ఎన్నిక సభ్యుల సంఖ్యను హెచ్చు చేయుట, రైతులీయవలసిన పన్నులను 100 కి 25 వంతుల చొప్పున తగ్గించుట, పాత బకాయీలను 1 లక్ష రూపాయలవరకు వసూలు చేయకుండ ఉండుట, హరిజనులకు ప్రభుత్వం నౌకరీయిచ్చుట, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని కొద్దికాలంలో నెలకొల్పుట.

మైసూర్

ప్రభుత్వముచే నియమింపబడ్డ సంస్కరణల ఉపసంఘానికి బెంగుళూరు లాయర్ల సంఘం యీ క్రింది పద్ధతులతో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నెలకొల్ప వలసిందిగా సిఫార్సు చేసింది:

యుక్తవయస్కులందరికి వోటుహక్కు. సంస్థానమునకు ఒకే శాసనసభ. ప్రాథమిక హక్కులను నిర్వచిస్తూ ఒక ప్రకటన. ఎసంబ్లీ అధ్యక్షుని ఎసెంబ్లీ సభ్యులే ఎన్నుకోవాలి. ఎసంబ్లీ సభ్యులచే ఎన్నుకొనబడు 5 గురు మంత్రులు. ప్రధానమంత్రి మైసూరు మహారాజాచే నియమింపబడుట. ఎసంబ్లీలో అధిక సంఖ్యాకుల బలం లేనప్పుడు మంత్రుల రాజీనామా. న్యాయ, కార్యనిర్వాహక శాఖల విభజన. ఫెడరల్ ఎసంబ్లీకి ప్రతినిధులను సంస్థాన ప్రజలు ఎన్నుకొని పంపాలి. కౌన్సిల్ ఆఫ్ స్టేట్‌కు శాసనసభనుండి ఎన్నుకోవాలి.

శిర్‌మూర్

శిర్‌మూర్ సంస్థాన ప్రజామండలి యొక్క సమావేశంలో బాధ్యతాయుత ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం నెలకొల్పవలసిందంటూ ఒక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

(మిగతా 21 వ పేజీలో)

మన-రాజకీయాలు

(3 వ పేజీ తరువాయి)

ఒక నిందమోపుతూనే ఉంటారు. ఇప్పుడు మాత్రం ఊరుకున్నారా? ఊరుకోలేరని రాజకీయ ఖైదీల విడుదల, హిందీ, ఋణపరిష్కార చట్టం మొదలైన వాటి నన్నిటినీ ప్రవేశపెట్టకుండా ఉన్నామా?

బొంబాయి మంత్రివర్గంయొక్క తీర్మానాన్ని చూచి అయినా మన రాజాజీ అనవసరపు శంకలను విడిచిపెట్టి జాతీయ స్వాతంత్ర్య సైనికుల ఆస్తులను, ఉద్యోగాలను, ఫించన్లను తిరిగి యిప్పించుటకు వెంటనే పూనుకోవాలి.

జమీందార్లకు ప్రత్యేక సంస్థ.

ఇండియాలో బ్రిటిషువారి పెత్తనం యేర్పడినప్పటినుంచీ జమీందార్లకు భూమిపై అసాధారణమైన అధికారములిచ్చి, వారి క్రిందనున్న రైతులను హద్దులేని దోపిడీ విధానానికి గురిచేస్తున్నారు. సంయుక్త పరగణాలు, బీహార్, బెంగాల్ రాష్ట్రములలో భూమికి యజమాని జమీందారు. గవర్నమెంటుకు వీరిచ్చే పేష్కష్ బహుస్వల్పం. కాని రైతులనుండి గుంజుకొను శిస్తు దీనికి అనేకరెట్లు హెచ్చు. మదరాసు, బొంబాయి మొదలైన రాజధానీలలో జమీందార్లే భూమిపై పూర్తియైన పెత్తనం గలిగి యుండనప్పటికీ వారి క్రౌర్యం, వారి దురాశ మిన్ను ముట్టుచున్నాయి.

నేడు ఇట్టి జమీందార్ల హక్కులకు కాంగ్రెసు అడ్డుపస్తోంది. ముఖ్యంగా ఎసంబ్లీ ఎన్నికలలో వీరి బలం గడ్డిపోచ ప్రాయం అని అందరికీ వెల్లడి అయింది. సామ్రాజ్యవాదుల అండలేకపోతే వీరి అధికారములు యిదివరకే మాయమై ఉండేవి.

ఇప్పుడు ఏడు రాష్ట్రాలలో కాంగ్రెసువాదులే మంత్రులుగా ఉన్నారు. రైతుల పేదరికాన్ని సాధ్యమైనంత వరకు తొలగించుట కాంగ్రెసు ప్రణాళికలోని ప్రధానాంశము. ఇది జరగాలంటే, జమీందార్ల అధికారాలు కొంతవరకైనా తొలగించబడాలి. మదరాసు, యు. పి. బీహార్, బొంబాయి, మొదలైన రాష్ట్రములలో టెనెన్సీ బిల్లులు, ఋణ పరిష్కార చట్టములు ప్రవేశ పెడుతున్నారు. యు. పి. రాష్ట్ర కాంగ్రెసు కమిటీ జమిందారీ రైతుల శిస్తులకు 100 కి 50 వంతు చొ॥న తగ్గించాలని తీర్మానించింది. బీహారులో జమీందార్లకు—కాంగ్రెసుకు మధ్య జరిగిన ఒడంబడికల వల్ల రైతులకు అపకారం జరుగుతోందని విపరీతమైన అందోళన చేస్తున్నారు రైతులు. ఆంధ్ర రాష్ట్రంలో యే రైతు సమావేశం చూచినా, జమీందారీ పద్ధతి నశించాలి అంటూ తీర్మానాలు ప్యాసవుతున్నారు.

ఇవన్నీ చూచి జమీందార్లు గాభరా పడుతున్నారు. సత్యాగ్రహం చేస్తాం అంటున్నారు. తమ హక్కుల కొరకు ప్రాణములైనా అర్పిస్తాం అని బెదరిస్తున్నారు. ఇంతవరకు జస్టిసుపార్టీ, పీపుల్సుపార్టీ మొదలైన పార్టీలు యించుమించు ప్రతి రాష్ట్రములోనూ ఉన్నాయి. కాని, అఖిలభారత సంస్థలేదు. అట్టి దొకటి స్థాపించాలని జమీందార్లు ఆలోచిస్తూన్నట్లు వార్తలు తెలుపుచున్నాయి. సంస్థయొక్క ప్రధానోద్దేశాలు: ఫెడరేషను త్వరలో వచ్చేటట్లు ప్రయత్నించుట, వర్గకలహ సిద్ధాంతమును బోధించు కార్యక్రమాలన్నిటిని అణచివేయుట, చట్టంలో తమకున్న అధికారాలు పోకుండా కాపాడుట-అని తెలియజేశారు.

చైనాకు ఇండియా వైద్యసహాయం

కాంగ్రెసు ఆదేశానుసారం, "చైనా దినోత్సవం" నాడు చాలాచోట్ల సొమ్ము వసూలుచేశారు. కాంగ్రెసు అధ్యక్షుడు కోరిన ధన సహాయము కంటె రు 35,000 లు అధికంగా వసూలయింది. ఈసొమ్మును చైనాలో గాయ పడిన స్వాతంత్ర్య వీరులకు వైద్యసహాయానికి వినియోగిస్తారు. నలుగురు డాక్టర్లతోను, ఒక పత్రికా విలేఖరితోను, వైద్య సామగ్రితోను మెడికల్ యూనిట్ ఒకటి ఈనెల 15 వ తేదీని ఇండియానుండి బయలుదేరి చైనా వెళ్ళబోతుంది. ఈ యూనిట్‌కు నాయకుడు డాక్టర్ మదన్‌చంద్ అతుల్‌గారు, నాగపూర్‌నుంచి ఒక డాక్టర్, షోలాపూర్ నుంచి మరొకరు, కలకత్తానుంచి మూడవవారు ఈ యూనిట్‌లో కలుస్తారు. డాక్టర్ అతుల్‌గారు స్పెయిన్‌లో ప్రభుత్వం తరపున సైనికులకు వైద్య సహాయం యిస్తూ సుమారు ఒక సంవత్సరం అనుభవం సంపాదించారు. మొన్న ఆయన ఇండియాకు వచ్చినప్పుడు ఆయన పుస్తకాలు గవర్నమెంటు లాక్కుంది. ఈ మెడికల్ యూనిట్‌లో చేర్చుకొనుటకు ఇండియా, తూర్పు ఆఫ్రికా, సిరియా, ఇంగ్లడ్ దేశాలనుండి మొత్తం 700 అప్లికేషన్లు వచ్చాయి. అనేకమంది కాలేజి విద్యార్థులు డాక్టర్లుకూడా అప్లికేషన్లు పంపినారు. కాని, పై నలుగురు డాక్టర్లు మాత్రమే ఎన్నుకోబడ్డారు. అనుభవంలోను, తెగింపులోను, క్లిష్ట పరిస్థితుల సహనశక్తిలోను వీరే మొదటివారని నిర్ణయించబడింది.

ఈ మెడికల్ యూనిట్ చైనాలో ఒక సంవత్సరం ఉంటుంది. ఆంబ్యులెన్సుకారు, ఎక్సురే యంత్రం, మందులు, వగైరా 15 వ తేదీని పంపబడుతాయి.

సంయుక్త పరగణాలలో నిర్బంధ విద్య.

సంయుక్త పరగణాలలో విద్యా విధానమునందు మార్పులు సూచించుట కొరకు ఉపసంఘాన్ని నియమించింది ప్రభుత్వం. సంఘంవారు విద్యా విధానంలో కొన్ని ప్రధానమైన మార్పులు సూచించారు. వాటిలో ముఖ్యమైనది 7-14 సంవత్సరముల మధ్య వయస్సుగల పిల్లలందరికీ ఉచిత ప్రాథమిక విద్య. ఈ విద్య బాలుర నిత్య జీవితంతోను, సామాజిక వ్యవస్థతోను దగ్గర సంబంధము గలిగియుండాలి, సమిష్టి జీవితం, జాతీయైక్యత మొదలైన ఉన్నతాదర్శములవైపు పిల్లల దృష్టిని ఆకర్షిస్తూ పాఠములు బోధించాలి, అట్టి తరిఫీదు తరగతులనుకూడా ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలి.

ఇంతేగాక, విద్యార్థులు స్వేచ్ఛగా అన్ని సమస్యలపైనను తమ అభిప్రాయములను ప్రకటించుటకు వాక్స్వాతంత్ర్యం ఉండాలి. విద్యార్థులది చురుకుతనం, తెగింపు, తమపై తాము ఆధారపడు స్వభావం, ప్రజాపరిపాలనలో నాయకత్వం సంపాదించుటకు తరిఫీదు, జీవితములో న్యాయదృష్టి, సమిష్టి ప్రయోజనమునకై స్వార్థమును విడనాడుట-మొదలైన ఆశయాలను అభివృద్ధి పరచుటకు విద్యాలయముల బయటకూడా కొత్త కొత్త కార్యక్రమాలను ఈయాలి.

ఈ సూచనల నన్నిటినీ సంయుక్త పరగణాల ప్రభుత్వం అంగీకరించి, ఆచరణలో పెడితే, నిజంగా మన విద్యావిధానంలో కావలసినంత మార్పు వచ్చినదని చెప్పవచ్చు. చదువెందు కంటే, పరీక్ష ప్యాసు కావడానికి; ప్యాసుకావడం ఎందుకంటే, నిరుద్యోగానికి, ఇది నేటి విద్యావిధానం. ఈ విద్యావిధానంవల్ల ఎట్టి ప్రయోజనం లేకపోగా, చాలామంది విద్యార్థులు అహంభావము, స్వార్థపరత్వము మొదలైన గుణములతో తయారవుతున్నారు. సంయుక్త పరగణాల ప్రభుత్వం పై సూచనలను ఆచరణలో పెట్టితే రాష్ట్రమున కెంతో మేలుచేసిన వారౌతారు. ఇతర కాంగ్రెసు రాష్ట్రములలో కూడా వెంటనే యీపనికి పూనుకోవాలి.

బన్నూలో దోపిళ్లు

బన్నూ అనే పట్టణం సరిహద్దు రాష్ట్రంలో ఉంది. ఆఫ్ఘను దేశానికి మన దేశానికి మధ్యఉన్న కొండ ప్రాంతాలలో కొండ జాతులు నివసిస్తూఉన్నారు. వారిలో కొందరు గతవారము బన్నూ పట్టణముపై దాడిసల్పారు. పోలీసు స్టేషనులు ఆక్రమించుకొన్నారు. బజారులను కొల్లగొట్టారు. ప్రజలకు, వీరికి తుపాకులతో యుద్ధము జరిగింది. సుమారు 10 మంది చనిపోయారు. బహుశః కొండజాతులపై బ్రిటిషు ప్రభుత్వము బాంబులు వేసినదానికి ప్రతికారము క్రింద ఈలా చేస్తున్నారేమో? అయితే నిర్దోషులైన ప్రజలను దోచుకోవడము, వారిని కాల్చడమువల్ల ప్రజల ద్వేషానికి గురిఅగుతారు.

బర్మాలో అల్లరులు

మహమ్మదీయ డొకడు బౌద్ధ మతస్థులను నిందిస్తూ ఒక పుస్తకమును రంగూనులో ప్రకటించాడు. దానిని ఖండిస్తూ బర్మాదేశస్థులు (వీరందరూ బౌద్ధమతస్థులు) ఒక బ్రహ్మాండమైన సభజేశారు. సభనుండి వస్తూఉన్నప్పుడు వీరికీ మహమ్మదీయులకు ఘర్షణజరిగింది. ఇది ఇప్పుడు తీవ్రరూపము దాల్చింది. రంగూనులోని మహమ్మదీయులు ఎక్కువమంది భారతీయులగుటచే ఇది భారతీయులపై ద్వేషమును బర్మనులకు కల్గించడానికి కారణమయింది. ఈ అల్లరుల మూలంగా ఇప్పటికి 70 మందికి పైగా చంపబడ్డారు. 500 మందికి పైగా గాయపడ్డారు. శాంతంగా ఉండమని భారతీయులపై కకకట్టవలదని బర్మానాయకులు బర్మను దేశస్థులను కోరుతూ ఒక ప్రకటన గావించారు.

కార్మిక సమస్యలు

(11 వ పేజీ తరువాయి)

పిన్నారు. తిరుపతి పూర్తియైన నిర్ణయము ఇస్తామన్నారు. యీలోపుగా పనిలో ప్రవేశించవలసినదని కూలీలకు, వారినందరిని పనిలోకి చేర్చుకోవలసిందని యజమానులకు సలహాయిచ్చారు.

వారి సలహా ప్రకారం కూలీలు మరునాడు పనిలోకిపోయారు. యజమానులు తమయిష్టము వచ్చినవారిని మాత్రమే పనిలోకి తీసుకుంటామని చెప్పి, ఎసిస్టెంటుగారి సలహాను నిరాకరించారు. అందుచే కూలీలందరూ పనిలోకి పోనిరాకరించారు. సమ్మె యింకా జరుగుతూనేవుంది. యీ విషయాన్ని కూలీల ప్రతినిధులు ప్రభుత్వాధికారులకు తెలుపగా యజమానులచే అంగీకరింప జేయుదుమని చెప్పిరి.

తణుకు ప్రాంతం

యీ గ్రామంలో 3 ఫ్యాక్టరీ లున్నాయి. యజమానులు ఫ్యాక్టరీ చట్టానికి వ్యతిరేకంగా పోతూ కూలీలను నానాబాధలు పెడుతున్నారు. జీతాలు సగానికి తగ్గించారు. కూలీలు చేయవలసిన పనికి వేళాపాళా లేదు. సెలవు, విరామంలేదు. ఫ్యాక్టరీలలో రాత్రి కాపలాలకు కూలీలువచ్చి తీరాలి. ఆఫ్యాక్టరీలలో పనిచేసే కూలీలందరు చుట్టుపట్ల పల్లెటూళ్ళనుంచి రావాలి ప్రయాణ సౌకర్యాలు సున్నా. వీటి విషయమై చిగురచర్య తీసుకోవలసినదని ఫ్యాక్టరీ యిన్స్పెక్టరుగారికి కూలీలు మనవి చేసుకుంటున్నారు.

గుడివాడ

యీ పూళ్లో మొత్తం 16 ఫ్యాక్టరీలున్నాయి. కూలీలు సుమారు 1000 మంది పనిచేస్తున్నారు. యిందులో 120 యింజనుతో సంబంధం వున్నవారు.

ఈ కూలీలకు రోజుకు 16 గంటల పని (ఉదయం 4 మొ—రాత్రి 8 వరకు) వారానికి అధమం రెండు రోజులయినా 20 గంటల పని వుంటుంది. కూలిమాత్రం రోజుకు 3, లేక 4 అణాలకంటె ఎక్కువ గిట్టుటలేదు. యింజనులకు మరమ్మతులువస్తే, మళ్ళా మిల్లు బాగుపడేవరకు యింజను కూలీలకు కాళీయే వుండదు.

జబ్బుచేసినప్పుడు కూలీలకు సౌకర్యాలు ఏమీలేవు. వారము రోజులనుండి ఒక మిల్లులో ఒక కమ్మరి జ్వరములోనే, మూల్గుతూ పనిచేస్తున్నాడు. అతని ఆతీ-గతీ యజమానులు కనుక్కోవడంలేదు.

ఇంకొక మిల్లులో యీ మధ్యనే ఒక ఆదిమాంధ్ర కూలీకి వేళ్ళు నలిగిపోయాయి. అతని చేయి మోచేయివరకు తీసివేశారు. అతనిగతి యేమిటని యజమానివద్ద తలిదండ్రులు మొరపెట్టారు. ఏదో యిస్తానని అప్పటికి సర్ది చెప్పివేసి, యజమాని యిప్పుడు వారి వంకకే చూడడంమాని వేశాడు.

పనివారిలో లోపమున్నా లేకపోయినా, ఏదో వంకపెట్టి కూలీలను బండబూతులు తిడుతూంటారు. యజమానులు ఇంటిపనులు కూడా చేయించుకుంటూ వుంటారు. ఫ్యాక్టరీ ఆవరణలో మంచినీళ్ళులేవు. పాకీదొడ్లూలేవు. యీ విధంగా యజమానులు ఫ్యాక్టరీ ఆక్టును ఉల్లంఘించి కూలీలను హింసిస్తున్నారు.

విశాఖపట్నం

విశాఖపట్నం హార్బరులో సుమారు 10 సంవత్సరాలనుండి పనిచేస్తూవున్న మహమ్మద్ సిరాజుద్దీన్ అను ఆయన ఒక క్రేనుకో లయిలు వేయడం, డ్రైవు చేయడం, అన్నీ ఒక్కడే చూచుకోవాలి. ది 23-7-1938 తేదీ మధ్యాహ్నం 12 గంటలప్పుడు అయిలు వేస్తూంటే అతని తల క్రేను మధ్యపడి నలిగిపోయింది. 20 అడుగుల దూరంలో పనిచేస్తూవున్న ఫైర్ మన్ వచ్చి స్టీముమూసి మూర్ఛపోయాడు. 25వ తేదీ సాయంత్రం సానుభూతి సభ జరిగింది.

ఏలూరు

పశ్చిమ గోదావరి జిల్లా మోటారు బస్సు డ్రైవర్లు తమ కష్టాలను నివేదించుకొనుటకు మద్రాసు ప్రధాన మంత్రిగారు ఏలూరు వచ్చినపుడు వారికి వినతి పత్రమును సమర్పించిరి.

రాజమండ్రి

ప్రథమ, తూర్పు గోదావరి జిల్లా బస్సు డ్రైవర్ల మహాసభ ది 23-7-38 వ తేదీని జరిగింది. అధ్యక్షులు దేవత శ్రీరామమూర్తిగారు. టి. యస్. మూర్తిగారు సభను ప్రారంభించారు. సుమారు 1000 మంది సభకు వచ్చారు. జాతీయ పతాకమును, ఎర్రజండాను, శ్రీ ప్రతివాద భయంకర వెంకటాచార్యులు గారు ప్రతిష్టించిరి—అనేకులు ఉపన్యసించారు. టి.యస్. మూర్తిగారు ఉపన్యసిస్తూ, యీ విధంగా చెప్పారు. "కాంగ్రెసు మంత్రివర్గంవారు అధికారంలోనికి వచ్చిన తరువాత 70 సమ్మెలు జరిగాయి. అందులో 69 జయప్రదంగా ముగింపగలిగిరి .... తీర్మానాలతో, గవర్నమెంటుకు విజ్ఞాపనలతో, పత్రికలలో ప్రకటనలతో సంతృప్తి పడక, కష్టపడి పనిచేసి, మీ తీర్మానాలను మీరైన అమలులో పెట్టవలెనునది. కాంగ్రెసు ప్రభుత్వమువారు మీకు చేయవలసిన సహాయం చేసెదరు" బస్సు వర్కర్లలో నున్న లోపాలను సర్దుకొన వలసినదని కూడా వారు హెచ్చరించారు.

తీర్మానాలు.

రోడ్లు త్వరగా బాగు చేయించాలనీ, ఫైనెన్సులు తగ్గించమనీ, సాక్ష్యం లేకుండా కేసులు పెట్టకూడదనీ, 'జీ'పెర్‌మిట్లు విషయంలో ఆస్తి నియామకం వుండకూడదనీ, అడుగడుగునకు పోలీసు స్టేషన్ సంతకాలు ఆపుచేయ వలసినదనియు, 'జీ'పెర్మిట్లు సస్పెండు చేసే అధికారం జిల్లా కలెక్టరుగారికే వుండాలనీ, స్పీడు కేసులు తీసివేయమనియు, స్టాండులలో సౌకర్యాలను ఏర్పాటు చేయించ వలసినదనియు కోరుచు తీర్మానాలను గావించిరి. యింకా కొన్ని తీర్మానాలు చేశారు. బారిష్టరు కె. శేషగిరిరావుగారు అధ్యక్షులుగాను, చిలకమర్రి సత్యనారాయణాచారిగారు ప్రధాన కార్యదర్శిగను ఎన్నుకోబడ్డారు. సభకు పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల నుండి కూడా డ్రైవర్లు వచ్చారు.

మదరాసు

చూళై బట్టలమిల్లు తగాదా విషయమై యజమానుల ఎక్కౌంట్లు పరిశీలించుటకు ప్రభుత్వంవారు శ్రీ యస్. వి. రామమూర్తి ఐ. సి. యస్. గారిని నియమించారు.

అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ.

అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో యజమానులకు—కార్మికులకు వచ్చిన తగాదాను గురించి విచారించుటకు మదరాసు జిల్లాకలెక్టరును ప్రభుత్వం విచారణోద్యోగిగా నియమించినది. ఇతడు చేయవలసిన పని:

1. కార్మికులకిచ్చు జీతములు రాజధాని యందలి ఇతర పరిశ్రమలలో, ముఖ్యంగా యితర అగ్గిపెట్టెల పరిశ్రమలో, ఈయబడు జీతములతో పోల్చిచూచుట.

2. ప్రభుత్వమునకు సిఫార్సులు.

రైల్వే యూనియన్.

యం. యస్. యం. రైల్వే పనివారల సంఘపు సాధారణ సమావేశం పెరంబూర్‌లో యూనియన్ కార్యాలయంలో జరిగింది. యూనియన్ కార్యదర్శి శ్రీ టి. కృష్ణమూర్తిగారు సభలో ఉపన్యసిస్తూ, తాను మొదట శాసనసభలో కార్మికబిల్లు ఒకటి ప్రతిపాదింపదలచితిననియు, కాని ప్రభుత్వమే మరొకబిల్లు ప్రవేశపెడతాం అని వాగ్దానం చెయ్యటంవల్ల తాను ఉపసంహరించు కొంటిననియు, కాంగ్రెసువారు మంత్రి పదవులను స్వీకరించి సంవత్సరమైనను యింకా కార్మికచట్టం చేయబడక పోవుట ఆశ్చర్యకరమనియు చెప్పెను.

కార్మిక చట్టం

ప్రభుత్వంవారిచే ప్రవేశపెట్టబడు కార్మిక చట్టమును గురించి సిఫార్సులు చేయుటకు కార్మిక ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు గల కమిటీ నొకదానిని నియమించుటకు యిదివరలో ప్రభుత్వంవారు నిశ్చయించారు. కాని యీ ప్రయత్నం మానుకొన్నామనియు మొదట బిల్లును ప్రకటించి ప్రజాభిప్రాయమును తెలుసుకొంటా మనియు యిప్పుడు ప్రకటిస్తున్నారు.

కోయంబత్తూరు

రాధాకృష్ణ మిల్సు మొదలైన మిల్లులలో సమ్మె సాగుతూనే ఉంది. లోనికివెళ్ళ కార్మికులకును సమ్మెదార్లకును సంఘర్షణలు జరుగుతున్నాయి. పనిలోనికి వెళ్లువారిని సమ్మెదార్లు రాళ్ళతో కొట్టిరని, పోలీసులు 10, 15 మందిని ఎరస్టు చేశారనియు తెలుస్తూంది. విచారణ సంఘమువారు జీతములను గురించి చేసిన సిఫార్సులను మిల్లు యజమాను లంగీకరించలేదు. ఈక్రింది రేట్లకుమాత్రం అంగీకరించారు.

రు 12 ల లోపు జీతములు తెచ్చుకొనువారికి $12\frac{1}{2}\%$ చొ॥న యెక్కువ. రు 12 మొదలు రు 20........$7\frac{1}{2}\%$ చొ॥ యెక్కువ. కాని అదిరు 20 లకు మించరాదు. రు 20 లు మొదలు రు 30 ల వరకు 5% చొ॥న యెక్కువ కాని రు 30 లకు మించకూడదు. రు 30 లకు పైగా జీతములున్నవారికి ఇంక్రిమెంట్లులేవు.

కార్మికుల కీయవలసిన సెలవులకు సంబంధించిన సిఫార్సులను కూడా యజమాను లంగీకరించారు. కాని స్త్రీలకు కావలసిన సెలవులకు మాత్రం అంగీకరించ లేదు. మిగిలిన సిఫార్సులను కూడా నిరాకరించారు.

కూనూరు.

దక్షిణ ఇండియా యునైటెడ్ ప్లాంటర్సు ఎసోసియేషన్ యొక్క సాంవత్సరీక సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ రాజగోపాలాచారిగారు యీ విధంగా పలికారు.

"అన్ని ఎస్టేట్లలోను కార్మిక సంఘములను యజమానులే స్థాపించాలని మీ సంఘాధ్యక్షుడు సూచించియున్నాడు. కార్మికులు కూడా యీ దృక్పథాన్నే కలిగియున్నారు. కార్మిక సంస్థ యజమానులకు వ్యతిరేకంగా స్థాపించబడనవసరం లేదు."

ఈ సూచనల వల్ల రాజగోపాలాచారిగారు కార్మికోద్యమానికి తీరని అపకారం చేస్తున్నారు. యజమానులే కార్మిక సంఘాలను లేవదీసి, వాటిపై తమ ఏజంట్లనే నియమించి, తమ యిష్టానుసారం తెయితక్కలాడుట దేశంలో చాలాచోట్ల జరుగుతోంది. మన దేశములోనే కాదు. పారిశ్రామికాభి వృద్ధిపొందిన యితర దేశాలలోనూ యజమానులే కార్మిక సంస్థలను లేవదీసి ఇట్లు పనిచేస్తున్నారు. మదరాసులో బట్టల మిల్లు కార్మికులలోను, బొంబాయిలో మొన్న మొన్నటి వరకు రైల్వే పనివారలలోను, కలకత్తాలో హార్బరు కూలీలలోనూ యిట్టి సంస్థలు స్థాపింపబడి కార్మికోద్యమానికి ఎంతో అపకారం చేస్తున్నాయి. రాజగోపాలాచారిగారే యిట్టి విధానమును స్వయంగా సమర్థించుట అన్యాయం.

సిమ్లా.

కేంద్ర శాసనసభలో యన్. జి. రంగాగారు కార్మికులకు సంబంధించిన బిల్లు నొకదానిని ప్రతిపాదించుటకు నోటీసు యిచ్చారు. దానిలోని ప్రధానాంశములు:

1. కేంద్ర ప్రభుత్వ స్వాధీనమందున్నంత వరకు కేంద్ర ప్రభుత్వంగాని, మిగతా సందర్భములలో రాష్ట్ర ప్రభుత్వంగాని నియమించిన నిబంధనల ప్రకారం రిజిష్టరు చేయబడిన కార్మిక సంఘములను ఆయా పరిశ్రమల యజమానులు విధిగా గుర్తించాలి.

2. శాసనం ప్రకారం రిజిష్టరు చేయబడిన కార్మిక సంఘములలో సభ్యుడుగాఉన్న యే కార్మికుడైన శాసన సభలకుగాని, స్థానిక సంస్థలకుగాని, లేక కార్మిక సంఘ కమిటీలకుగాని ఎన్నుకొనబడినచో అతడు పై సంస్థల కార్యక్రమంలో పాల్గొనుటకు జీతం నష్టంపై యజమాని సెలవీయవలెను. సెలవు నిరాకరించుటకు వీలులేదు.

పై రెండు షరతులను యజమాని ఉల్లంఘించినచో, శిక్షార్హు డగును.

కేంద్ర ఎసంబ్లీలో చర్చకు తీసికొనబడు బిల్లులలో యిదే మొదటిది.

బొంబాయి.

కార్మికులకు-యజమానులకు మధ్య వచ్చు తగాదాలను పరిష్కరించేయుటకును, కార్మిక సంఘాలను రిజిష్టరు చేయుటకును బొంబాయి ప్రభుత్వంవారు 84, క్లాజులుగల ఒక శాసనమును ప్రవేశపెట్టుచున్నారు. దాని ప్రకారం:

1. పారిశ్రామిక ప్రదేశాలలో ఒక్కొక్క నిర్దిష్ట ప్రదేశమునకు ఒకే కార్మిక సంఘం రిజిష్టరు చేయబడవలెను. ఆ ప్రాంతమందలి కార్మికులలో నూటికి కొంతమంది చొప్పున సభ్యత్వం ఉన్ననేగాని ఆ సంఘమును రిజిష్టరు చేయుటకు వీల్లేదు. లేదా, ఆ సంఘమును యజమానులైనా గుర్తించి యుండాలి.

2. కార్మికులకు, యజమానులకు మధ్యనున్న సంబంధములలో మార్పులు తీసికొనివచ్చుటకు ఏ పక్షం వారైనా కోరినచో ఈ విషయమై రెండవ పక్షం వారికి తగినంత నోటీసు యివ్వాలి; దీన్ని గురించి కార్మికులకు, రిజిష్టరయిన కార్మిక సంఘమునకు, లేబర్ ఆఫీసర్‌కు, రిజిస్ట్రార్‌కు కూడా తెలియజేయాలి. ఇరుపక్షాల వారికిని అంగీకారమైన పద్ధతిని పరిష్కరింప బడుచో, ఆ ఒడంబడిక రిజిష్టరు చేయబడును. లేని యెడల, ప్రభుత్వం ఒక మధ్యవర్తిత్వ సంఘమును నియమించును. దానిలో ఒక కార్మిక ప్రతినిధి, ఒక యజమానుల ప్రతినిధి, హైకోర్టు జడ్జి అధికారం గలిగిన ఒక అధ్యక్షుడు ఉండును. తగాదాను గురించి విచారణ జరిగే కాలంలో కార్మికులు సమ్మె చేయుటగానీ, యజమానులు మిల్లు కట్టివేయుటగాని అక్రమంగా పరిగణించబడును.

ప్రతి ఫ్యాక్టరీ యజమానియు తన ఫ్యాక్టరీలో కార్మికులు పని చేయవలసిన నిబంధనలను ఏర్పాటు చేయవలెను. అవి లేబర్ ఆఫీసర్‌చే అంగీకరించ బడవలెను. దీనిపై అప్పీలు అధికారం మధ్యవర్తిత్వ సంఘమునకే గలదు. తన నిర్ణయములపై నిర్వచనము చేయుటకును, సమ్మెలు, లాకౌట్లు అక్రమమో సక్రమమో ప్రకటించుటకును యీ మధ్యవర్తిత్వ సంఘమునకే అధికారం ఉండును.

ఆత్మాభిమానం

కథ

శ్రీ పసుపులేటి భుజంగరావు

'అయితే భాగ్యవంతులకు హృదయమే లేదనియా మీ అభిప్రాయము?'

'భాగ్యవంతులకు హృదయమా! నేను నేను [illegible] వస్తువు విరుద్ధాలుగా పలుకుతున్నాను'

'పేదవారు నేను అత్యంత విషమ పరిస్థితులలో దినములు గడుపుచున్నారని నేను ఒప్పుకుంటాను. భాగ్యవంతులు వారి దుస్థితిని గురించి ఆలోచించి పోవుటకూడా సత్యమే'

'వారెల్లాలోచించెదరు! పేదవారి రక్తపు బిందువులే వారి ధనాగారాన్ని నింపేవి. వారి రక్తము యొక్క అంతిమ బిందువుని గూడా పీల్చి తమ ధనాగారాన్ని నింపుకోడానికి ప్రయత్నిస్తారు'

'ప్రియమధూ! భాగ్యవంతుల మీద అన్యాయమారోపించు చున్నావు'

'భాగ్యవంతుల మీద అన్యాయ మారోపించుటేనా! పేదల శ్రమ ఫలితాన్నంతా హరించి దానితో క్రీడా వినోదములు సలిపెడి భాగ్యవంతుల మీద అన్యాయ మారోపించుటేనా! సుందరమగు ఉద్యానవన మధ్యప్రదేశమున భోగవిలాస సామగ్రుల కాటపట్లగు భవనాల్లో నివసిస్తూ మోటారుకారులో ఆనంద విహారం మొనర్చెడి భాగ్యవంతుల మీద అన్యాయ మారోపించుటేనా! శిథిలమైన గుడిసెలు, అర్ధనగ్నంలో ఒకవైపున ఏడుపు మారుమ్రోగుతుండే కార్మిక కష్టజీవులు, సాక్షాత్ దారిద్ర్యం మూర్తీభవించిన వారివలె యున్న వారి స్త్రీలు, ఆకలి బాధతో కొట్టుకొంటూ యున్న వారి పసిపాపల అధరాల నుండి వచ్చే యేడుపులు, వీటిమీద ఉపేక్ష దృష్టితో చూస్తూ యుండే ధనవంతుల మీద అన్యాయమారోపించుటేనా—'

'శాంతించండి, వ్యాకుల పడకండి. మీ ముఖమెంత యెర్రబారినదో చూశారా!'

'నా ముఖం ఎర్రబడి నిల్లయితే అది రాబోయే విప్లవ ఫీల్చబడే పేదవారి రక్తం యొక్క ప్రతిబింబం మాత్రమే'

'ప్రియమధూ, యిట్టి పొరపాటు మాటలు మాట్లాడకండు. పేదవారి స్థితి బాగుచేయుట అత్యంత ఆవశ్యకమే. కాని భాగ్యవంతులను నాశనము గావించి పేదవారిని బాగుచేయ జూచుట చాలా పొరపాటు. భాగ్యవంతుల సహాయములో వారి స్థితి బాగుపడాలని నా ఉద్దేశ్యము.'

'దీనిని నేనెప్పుడూ అంగీకరించను. ధనిక పద్ధతిని నాశనం చేయకుండా పేద తనాన్ని పోగొట్టుట యిసుకనుండి నూనె తీయుట కంటె కష్టతరమైనది. పేదతనం పోవాలంటే ప్రపంచంలో ధనికవాదాన్ని నాశనం చేయాలి.'

'మంచిది. నేనొక ప్రశ్న వేస్తాను. నీవెప్పుడైనా గత జీవితానికి వర్తమాన జీవితానికి తారతమ్యం గమనించావా? ఈ తారతమ్యం నీ యీ భావాలను సమర్థిస్తున్నదా?'

ఆవేశంతో నిండియున్న మధుకరుని హృదయంలో ఎవరో ఒక బాణంవలె గ్రుచ్చుకొంది. పగబట్టిన సర్పంవలె లేచాడు. అతని యాత్మాభిమానం మేల్కొన్నది. "పరిపూర్ణ దారిద్ర్యంతో నిండియున్న నా గత జీవితంపై దెబ్బకొట్టి భాగ్యవంతుల అత్యాచారాలను సమర్థిస్తున్నావా? [illegible] నీవుకూడా ఒక భాగ్యవంతుని బిడ్డవే. ఇక నీ యింటియావరణంలో ఒక క్షణంకూడా నిలవలేను" అని చెప్పి మధుకరుడు యింటిలోనుంచి బయటకు వెళ్ళిపోయాడు. లీల "మధూ! మధూ" అని పిలుస్తూనేవుంది.

★ ★ ★

మధుకరుని జీవితంలో జరిగిన ఘటనల వలన అతని హృదయంలో సోషలిస్టు సిద్ధాంతాలు బాగుగా నాటుకొన్నాయి. గాంధీ వాదాన్నికూడా అతడు చదివాడు. కాని ప్రస్తుత ప్రపంచంలో వర్తమాన దురవస్థలకు గాంధీవాదం ప్రధానమైన ఔషధంకాదని ఎరిగాడు. నేటిప్రపంచంలో ధనముకు జరిగే అఖండపూజ ధనంయొక్క మహాత్మ్యం అన్ని యుగాలలో కంటె అధికంగా ఉంది. దీని పరిణామ స్వరూపం—దారిద్ర్యం నలువైపులా నృత్యంచేస్తూ ఉంది. దీనికి ఒక్కటే ఉపాయం — సోషలిజం. సోషలిజమంటే ఏమిటి! ధనికవాదము యొక్క చితిపై నిర్మించిన పేదల స్వర్గం!

★ ★ ★

మధుకరుని 21 వ సంవత్సరములో తలిదండ్రులు మరణించారు. ఎప్పుడైనా త్రోవలో చిరిగిపోయిన వస్త్రాలు ధరించి బక్కగా అజన్మ కష్టాలను సహించే పేదస్త్రీ ముఖం కనుపించగనే అతని హృదయం తాకు మారుపుతుంది. ఎందుచేతనంటే, సరిగా అతని తల్లి ముఖచిత్రం అలానే వుండేది. అతని తండ్రి ప్రొద్దస్తమానం యేదైనా మిల్లులో పనిచేసి సాయంత్రం యింటికివచ్చే కూలీని చూచింది. ఆదే తండ్రి చిత్రం. అతని స్మృతిపటంలో అచ్చుగుద్దినట్లు అంకితమయింది.

అతని తలిదండ్రులు చాలా కష్టముతో జీవితాన్ని గడిపారు. వారి హృదయాల్లో ఒక్కటే అభిలాష ఉండేది. తమవలె తమ పుత్రుడు కష్టాలు అనుభవించకుండా యుండగలందులకు అతనిని కూలీ వర్గంలోనుండి పైకి నెట్టివేయాలని వారి ఆశ. అందుచేతనే భార్యా భర్త లిద్దరూ మిల్లులో కఠినమైన పరిశ్రమచేసి మధుకరుని చదివించారు. వారి మనస్సులో మధుకరుని భావిజీవితాన్ని గురించి చిత్రించుకొన్న చిత్రం మిల్లులో పనిచేసే గుమాస్తా వర్గంకంటే అధికం గాదు. వారు మధుకరుని కూలీల నరకములోనుండి తప్పించి గుమాస్తాల స్వర్గం (?) లో అధిష్ఠితుని చేద్దామని తలిచేవారు.

మధుకరుడు చాలా బుద్ధిమంతుడు. తరగతిలో అందరికంటె ప్రథమంగా యుండేవాడు. ఉపాధ్యాయులు యితనిని చూచి సంతోషించేవారు. ఈవిధంగా 10 సంవత్సరాలు గడిచాయి. మధుకరుడు హైస్కూలు పరీక్షలలో ఉత్తీర్ణుడయ్యాడు. అతని తలిదండ్రుల ఆనందానికి అంతులేదు. మధుకరుడిప్పుడు "బాబుగారూ" అనిపించుకొనుటకు యోగ్యుడయ్యాడని వారు తలుస్తున్నారు. వారు తమ అభిలాష పూర్తి అయ్యే సమయం లభించిందని సంతోషిస్తున్నారు. కాని మధుకరుని విద్యాదాహం నానాటికి వృద్ధి తెందుతూవుంది. అతడు తలిదండ్రుల కోర్కెకు విరుద్ధంగా కాలేజీలో ప్రథమ సంవత్సరం పేరు వ్రాయించుకున్నాడు. స్కాలర్‌షిప్, ట్యూషనుల సహాయంతో అతడు తన అధ్యయనాన్ని సాగిస్తున్నాడు.

మూడు సంవత్సరాలు గడిచాయి. కాని నాల్గవ సంవత్సరంలో జరిగిన దుర్ఘటనవల్ల అతని జీవిత స్థితి పూర్తిగా మారిపోయింది. ఈ సంవత్సరంలోనే అతని తండ్రి పనిచేసే మిల్లులో భయంకరమైన ఘటన జరిగింది. సమ్మె జరిగింది. కాల్పులు జరిగాయి. రెండు వందల మంది కూలీలు ఆ దుర్ఘటనకు బలియైనారు. ఇందులో మధుకరుని తండ్రి కూడా ఉన్నాడు. ఇదంతా [illegible] విషయాలు పెద్ద పెద్ద పైపులలో ముద్రించాయి. చనిపోయిన కూలీ కుటుంబాలకు నష్టపరిహారం యివ్వాలని కూడా వ్రాశాయి. ఈఘటన వలన మధుకరుని కోమల హృదయంలో మంచి ప్రభావం కలిగింది. అతడు చనిపోయిన కార్మికులలో అనేక మందిని ఎరుగును. వారి కుటుంబాలలోకూడా పరిచయముంది. ఈ అపార దుఃఖంలోనూ మధుకరుడు తన దుఃఖాన్ని మరచాడు. ఈ చనిపోయిన కార్మికుల నిస్సహాయ స్త్రీలకు, వారి బిడ్డలకు తగిన నష్ట పరిహారాన్ని యిప్పించడానికి చాలా ప్రయత్నం జేశాడు. పత్రికలకు వ్యాసాలు వ్రాశాడు. స్థానికంగా వుండే కాంగ్రెసు పెద్దలతో కలసి మాట్లాడు. మిల్లు యజమానులను కలుసుకొన్నాడు. చివరకు యితని ఇన్ని ప్రయత్నాల ఫలితంగా, ఆ దుఃఖిత కుటుంబాలకు 100, 150, రూపాయల చొప్పున మాత్రం లభించాయి.

మానవ జీవితం యొక్క బలిదానం కేవలం 100, 150 రూపాయలని మిల్లు యజమానులు నిశ్చయించుట జూచి మధుకరుని హృదయం దగ్ధ మయింది. ఈ సభ్యతా సమాజం దీనితో సంతుష్టి తెందుటకూడా అతడు చూచాడు.

మధుకరుని తండ్రి యీ దుర్ఘటనకు బలియైపోయాడు. అతని తల్లికూడా యీ దుఃఖాన్ని సహించలేక పోయింది. రెండు మాసములు తరువాత ఆమెకూడా చనిపోయింది. మధుకరుడు దిక్కులేని ప్రపంచంలో ఏకాకి యైనాడు. తలిదండ్రులున్నప్పుడే మధుకరుడు చాలా పేదవాడు కాని యిప్పుడు తలిదండ్రులను పోగొట్టుకొని కేవలం పేదవాడే కాకుండా అనాథుడు, నిరాధారుడు కూడా అయ్యాడు.

ఇప్పుడు మధుకరునికి ఆకలి చింత ఎక్కింది. అతడు నౌకరీకొరకు ప్రయత్నంజేశాడు సఫలుడు కాలేదు. అన్నిచోట్లా "నో వేకెన్సీ" జవాబే. డబ్బులేని కారణంచేత నెమ్మది నెమ్మదిగా మధుకరుడు గృహవిహీనుడై, రోడ్ల వెంబడి తిరిగే వాడిగా తయారయ్యాడు. ఈ సమాజంలో అతనికెచ్చటా స్థానంలేదు. విద్యాబుద్ధులు నేర్చిన మధుకరుడు యిట్టి పరిస్థితులలో ధనిక వాదానికి శత్రువుగాక మరేమగును?

★ ★ ★

ఒకరోజున మధుకరుడు రోడ్డుమీద నడచి పోతున్నాడు. సమీపంలో నాలుగు రోడ్లు కలసి యున్న చౌకులో రెండు మోటార్లుఢీకొన్నాయి. రెండూ విరిగిపోయినవి. చుట్టుప్రక్కల మనుష్యులందరూ పరుగెత్తుకు వచ్చారు తమాషా చూట్టానికి. మొదటిగా మధుకరుని మనస్సులో కూడా ఆనందం అస్పష్టంగా ప్రవేశించింది. ఎందుకు ప్రవేశించదు? ఆ రెండు మోటార్లు ఎవరో భాగ్యవంతులవే అయి వుంటాయి! అతడా ప్రమాదం సంభవించిన ప్రదేశానికి వెళ్ళాడు. మోటారు విరిగి పడిపోయిన చోట క్రింది భాగంలో ఒక బాలిక స్పృహ తప్పి పడి యుండుట అతడు చూచాడు. మధుకరుని హృదయంలో మానవత్వానికి విజయం కలిగింది. అతడా బాలికను బయటకు తీశాడు. కొంత మంది వ్యక్తుల సహాయంతో సమీపంలోయున్న దావఖానాకు తీసుకువెళ్ళాడు. డాక్టరు పరీక్షించారు. ఆమెకు విశేషమైన దెబ్బలేమీ తగలలేదు. ఆ బాలిక మూర్ఛిల్లినదని చెప్పారు. [illegible] కొంత సేపటికి ఆమె తెప్పరిల్లినది. ఇంతలో ఆమె తండ్రి [illegible] వచ్చాడు. [illegible] మధుకరునికి [illegible] చేశాడు. [illegible] వేరే [illegible] పూర్తిగా తెలిసి వచ్చింది. మధుకరుడే ఆమెను రక్షించాడని లీల తండ్రి వినగానే అతని కోసం హృదయం [illegible]. అతడు మధుకరుని తన యింటికి [illegible] తం చేశాడు. ఏమికో తెలియకుండానే, మధుకరుడతని యింటికి వెళ్లుటకు అంగీకరించాడు.

మధుకరుడు బయట ఒక సుందరమైన మోటారు నిలబడి యుండుట చూచాడు. లీల, మధుకరుడు, ఆమె తండ్రి [illegible]. మోటారు ఒక విశాలమైన రోడ్డుపోవున్న మేడవద్దకు వెళ్ళి నిలబడింది. లీల తల్లి బయట వరాండాలో నిల్చున్నది. లీల మోటారునుండి దిగిన వెంటనే మధుకరుని చూపిస్తూ 'ఈయనే నా ప్రాణాన్ని రక్షించారని' తల్లితో చెప్పింది.

తల్లి [illegible] నేత్రాలతోనే మధుకరునికి కృతజ్ఞత తెల్పింది. లీల తండ్రి పట్టణములో ఉండే ధనికులలో ఒకరు. ఆయన మధుకరుని అనేక ప్రశ్నలు అడిగారు. మధుకరుని నిస్సహాయావస్థ తెలియగానే ఆయన మధుకరునికి నెల 50 రూపాయల వేతనముపై లీలకు ఉపాధ్యాయునిగా నియమించారు.

మధుకరుడు లీల గృహములోనే నివసిస్తున్నాడు. అతడు కుటుంబంలో ఒకడుగా పరిగణింపబడుచున్నాడు. లీల యీ సంవత్సరం స్కూలుఫైనల్ పరీక్షలో కూర్చుంటుంది. మధుకరుడు కూడా యీ సంవత్సరం బి. ఏ. పరీక్షలో కూర్చుంటాడు. మధుకరుడామెకు మంచి పరిశ్రమతో విద్యగరిపాడు. కొన్ని దినములు తరువాత లీలా మధుకరుల గురుశిష్య సంబంధం దాటిపోయిందని యిద్దరికీ అనుభవమయింది. ఇద్దరూ ఒకరికొకరు విశేషంగా ఆకర్షింపబడుచున్నారు. ఉభయులు ఇద్దరూ ఒకరోజున ఒకరికొకరు తమ హృదయ రహస్యాన్ని తెలిపారు. ఇద్దరూ ఒకరి ప్రేమపాశంలో మరియొకరు బంధింపబడ్డారు.

★ ★ ★

లీలా మధుకరుల యిద్దరి పరీక్షలూ పూర్తి అయినాయి. సెలవులో విశేషమైన పని ఏమీ లేదు. లీలా మధుకరులు ఎల్లప్పుడూ ఏదో ఒక విషయం మీద వాద వివాదం చేస్తూ వుండేవారు. ఆరంభంలో జరిగిన సంభాషణ వీటిలో ఒకటి. కాని దాని పరిణామం భయంకర రూపం దాల్చింది.

★ ★ ★

లీల యెదుటినుండి మధుకరుడు కోపోద్రిక్తుడై ఎచ్చటికో వెళ్ళిపోయాడు. మరల తిరిగి రాలేదు. లీల తండ్రి మధుకరుని కొరకు అనేక చోట్ల వెదకించాడు. కాని జాడ తెలియలేదు. మధుకరుడు తిరిగివస్తాడని లీల ఆశిస్తూవుండేది. కాని దినములు గడచిపోయాయి. ఆమె నిరాశ జెందింది.

ఒక రోజున పోస్టు బంట్రోతు లీల చేతికి రెండు టెలిగ్రాములు తెచ్చియిచ్చాడు. మొదటి దానిలో తాను ప్రథమ తరగతిలో ఉత్తీర్ణురాలయినట్లు, రెండవ దానిలో మధుకరుడు యూనివర్సిటీ అంతటిలోనూ మొదటిగా వచ్చిన సమాచారమూ వుంది. రెండు వార్తలూ చదువుకొని లీల వెక్కి వెక్కి ఏడ్వ నారంభించింది.

ఈ విశాల విశ్వంలో, మధుకరుడు ఎచ్చటో లుప్తమైపోయాడు. లీలకు ఆమె జీవితంలో మధుకరుని దర్శనం........ (హిందీ నుండి)

వార్తాలహరి

పార్టీ వార్తలు

బొంబాయి

బొంబాయి కాంగ్రెసు సోషలిస్టు పార్టీవారు ఒక "ఇనఫర్మేషన్ బ్యూరో" (B. C. S. P. Information) స్థాపించారు. దానికి కార్యదర్శులు యూసఫ్ మెహరాలీ, కె. నారాయణస్వామి గార్లు. దీని తరఫున 15 రోజుల కొకసారి సోషలిస్టు పార్టీ చేసినపని, చేయబోవు పనిని వివరిస్తూ ఒక కరపత్రం వెలువడుతుంది. ఆఫీసు: దాదాభాయి మంజిల్, విటలభాయ్ పటేల్‌రోడ్, బొంబాయి 4.

★

బాపట్ల

జులై 24 వ తేదీన, బాపట్ల తాలూకా కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ సమావేశము, నరసాయపాలెం గ్రామంలో కామ్రేడ్ కొల్లా వెంకట్రామయ్య అధ్యక్షత క్రింద సమావేశమై ఈ క్రింది తీర్మానాలు గావించినది.

(1) ఫెడరేషన్ విషయమై సరియైన కాలమున, ప్రకటన వెలిబుచ్చి తీవ్ర దృక్పథమును చాటిన సుభాష్‌బోసును అభినందించుచూ:

ఫెడరేషన్‌లో మార్పులు కావలెనని చెప్పు సత్యమూర్తి ప్రభృతులను నిరసించుచూ, అట్టి వారిపై చర్య తీసుకొనవలెనని అఖిలభారత కార్యనిర్వాహక వర్గమును కోరడమైనది.

(2) గుంటూరులో ప్రజలందరూ కోరినను హార్విల్ రిపోర్టును గురించి ఏమియు చెప్పక ప్రధాన మంత్రి తిరస్కరించుట కాంగ్రెసు మంత్రుల లక్షణము కాదనియు, రైతు లాండు రెవిన్యూ చెల్లించినంత మాత్రాన అతనికి ఆర్థిక బాధ లేదని రాజగోపాలాచారిగారు నుడువుటను నిరసించుచూ; హార్విల్ రిపోర్టును రద్దు పఱచవలెనని హెచ్చరించుచున్నారు.

(3) అమృతసర్‌లో రైతులపై జరిగిన లాఠీ ఛార్జికి, పంజాబు ప్రభుత్వాన్ని నిరసించుతూ, నష్టపడినవారికి పరిహారమీయాలని కోరుచూ, రైతులకు, వారి కుటుంబాలకు అభివందనాలు, సానుభూతి తెల్పుచున్నారు.

★

తూ॥ గో॥ జిల్లా కాం॥ సో॥ పార్టీ సాధారణ సమావేశము.

14—8—38 తేదీ ఆదివారము ఉదయము 8 గంటలకు జిల్లా ఆర్థిక రాజకీయ పాఠశాలలో పై సమావేశము జరుగును గాన పార్టీ సభ్యులెల్లరు విచ్చేయ ప్రార్థితులు.

పి. అనంతం,
కార్యదర్శి.

కాంగ్రెసు వార్తలు

రాబోవు రాష్ట్రీ కాంగ్రెసు సంఘమునకు సుందరయ్యగారి తీర్మానములు.

1. అల్లూరి సత్యనారాయణ, గారపాటి సత్యనారాయణ, కానూరి బలరామయ్య, శెట్టిపల్లి వెంకటరత్నము గార్లపై రాష్ట్రీ వర్కింగు కమిటీ తీసుకొనిన డిసిప్లినరీ చర్యలను ఈ సంఘము రద్దు చేయుచున్నది.

2. ఈ క్రింది తెలుగు గ్రంథములపై నిషేధమును వెంటనే తొలగించ వలసినదిగా మద్రాసు ప్రభుత్వమును ఈ కమిటీ గోరుచున్నది.

1. కమ్యూనిస్టు కరపత్రము 2. స్వామ్రాజ్యవాదము 3. కార్లమార్క్స్ ఉపదేశములు 4. రష్యను విప్లవము 5. ఆధునిక భారత చరిత్రము 6. రాజనీతిసారము 7. నీతి మంజరి 8. వినాయక సావర్కారు జీవితము.

అఖిల భారత కాంగ్రెసు సంఘ నియమములో మార్పులు.

I. పరోక్ష ఎన్నికలు, సింగిల్ ట్రాన్సఫర్ బుల్ ఓటు ద్వారా జరుగవలయును. జిల్లా సంఘమునకు ప్రత్యక్ష ఎన్నికలు. జిల్లా సంఘమునుండి రాష్ట్ర సంఘానికి, రాష్ట్ర సంఘము నుండి అఖిల భారత సంఘానికి పరోక్ష ఎన్నికలు ఉండాలి.

II. జిల్లా నియోజక వర్గములు కనీసము 10 ఏండ్ల వరకు నిర్ణీతమై యుండాలి. నియోజక వర్గములు జనసంఖ్యను బట్టి ఏర్పరచ వలయును. జిల్లా సంఘ సభ్యత్వము 100 మందికి మించకుండా ఉండునట్లు నియోజక వర్గములు ఏర్పరచ వలయును.

III. ప్రతి గ్రామ నియోజక వర్గములోనూ, ఆ నియోజక వర్గములోని వారివారి సభ్యత్వ సంఖ్య ననుసరించి ఈ క్రింది తరగతులకు సీట్లు విభజించి ఎన్నికలు ఒక్కొక్క తరగతికి ప్రత్యేకముగా జరుపవలయును.

1. రైతులు
2. వ్యవసాయ కూలీలు
3. చేతి వృత్తిదారులు, దుకాణదారులు, తదితరులు

4. పై మూడు తరగతులకు చేరిన స్త్రీలు పై తరగతులకు, కనీసము, ఒక్కొక్కరికి ఒక్కొక్క ప్రతినిధియైనా ప్రతి నియోజక వర్గమునుండి ఉండవలయును. కాని ప్రతి తరగతి 100 మందికి తక్కువ గాకుండా సభ్యులు కలిగియుండాలి.

ఏ తరగతికి కూడ 5 గురు ప్రతినిధులకన్న ఎక్కువ ఉండకూడదు.

అన్నిటికన్న తక్కువగా చేరిన తరగతి సభ్యుల సంఖ్య 100కి దాటినపుడు వీరి సంఖ్యకన్న మిగిలిన తరగతుల సభ్యత్వము ఎన్నిరెట్లు ఉంటుందో అందరు ప్రతినిధులు 5 గురికి మించనంత వరకు ఉందురు.

IV. ఈ నియమాలే ప్రతి పట్టణ నియోజక వర్గమునకు వర్తించును. కాని తరగతులు మాత్రము ఈ క్రింది రీతిని ఉండును.

1. కార్మికులు
2. దుకాణదారులు, చేతి వృత్తిదారులు
3. తదితరులు
4. స్త్రీలు

V. ప్రతి జిల్లా సంఘ ప్రతినిధికి నల్గురు తాలూకా (పట్టణ) సంఘ సభ్యులుగా యుందురు. వీని ఎన్నికలు గూడ III, IV లలో సూచించిన నియమముల ననుసరించి జిల్లా సంఘపు ఎన్నికలతోపాటు జరుగును.

*

విజ్ఞప్తి

ఆంధ్ర రాష్ట్రీ కాంగ్రెసు సంఘము క్రొత్తది జనవరి నెలలో ఏర్పడినది మొదలు నేటివరకు సమావేశము కాలేదు. మొదటి పర్యాయము ఆగస్టు 12వ తారీఖున సమావేశ మగునని తెలుస్తూంది. అనేక ముఖ్య విషయాలు, కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ ప్రభృతులపై డిసిప్లినరీ చర్య, కాంగ్రెసు సంఘ నిబంధనలలో మార్పులు, ముఖ్యములు, చర్చనీయాంశములలో నున్నవి. అందుచే రాష్ట్రీ కాంగ్రెసు సంఘములోని పార్టీ సభ్యులందరు, తప్పక రావలయును.

పుచ్చలపల్లి సుందరయ్య,
కార్యదర్శి. ఆం॥ కాం॥ సో పార్టీ,

★

ఇందుపూరు గ్రామ సంఘ వార్షిక సమావేశం.

8—7—38 పై సంఘ వార్షిక సమావేశం జరిగింది. నూతన కార్యనిర్వాహక వర్గం ఎన్నుకోబడింది. ఈ క్రింది తీర్మానాలు గావించారు.

(1) ఆంధ్రరాష్ట్రము కావలెనని కోరుట;

(2) గ్రామాలలో అనారోగ్యమునకు కారణమైన వాటిని విచారించుచూ, వాటిని లేకుండ చేయుటకు ఒక కమిటీ నేర్పరచుట;

(3) కరణాలు, వోవర్సీర్ళ లంచాల గురించి తగు చర్య తీసుకొనుటకు ఒక కమిటీని ఏర్పరచుట;

నాట్ల సమయం దగ్గరకు వచ్చుటచే, డి. పి. డబ్ల్యు వారి లంచగొండి తనం జాస్తి అగును గాన జిల్లా కాంగ్రెసు సంఘము శ్రద్ధ తీసుకోవలెనని కోరుట : మద్రాసు మంత్రివర్గం యు. పి. మాదిరిగా, లంచగొండి తనం పోగొట్టడానికి విచారణ కమిటీ ఏర్పరచ వలెనని మద్రాసు ప్రభుత్వమును కోరుట.

(4) బాటసౌకర్యాలు లేక వర్షాకాలంలో ఇబ్బంది పడుచున్న ఈ గ్రామం 4 సంవత్సరాల నుండీ కృషి చేస్తే, గత సంవత్సరం జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు 4వ వంతు డబ్బు ఇస్తే వేస్తామని వాగ్దానం గావించారు.

8 మాసాల క్రిందటే డబ్బు ప్రోగయినది కాబట్టి, ప్రెసిడెంటుగారు, స్థానిక శాఖా మంత్రిగారు ఈ విషయంలో పూనుకోవాలెనని కోరుట.

(5) పంచాయతీ ఆఫీసరును, పంచాయతీ బోర్డును ఏర్పరచ వలెనని కోరుట.

పౌరస్వత్వ హక్కుల విస్తీర్ణ పరచాలని, పుస్తకాలపై నిషేధం తొలగించాలనీ, నిర్బంధ చట్టాలను రద్దు చేయాలనీ మరికొన్ని తీర్మానాలు గావించారు.

★

నర్సాపురం తాలూకా కాంగ్రెస్సు కార్యవర్గ సమావేశం.

ది 15-7-1938 సం॥ తేదీని పై సమావేశము సంఘాధ్యక్షులు ఉ॥ రామంగారి అధ్యక్షతను పాలకొల్లులో సమావేశమై ఈ దిగువ తీర్మానాలు ఆమోదించబడెను.

తీర్మానములు:—

1. కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్పించుటలో తాలూకా కాంగ్రెసు సభ్యులందరును, గ్రామ కాంగ్రెసు సంఘములును, శ్రద్ధ వహించ వలసినదిగా కోరుచూ, ఇదివరలో, కాంగ్రెసు ప్రచారము గాని, కాంగ్రెసు సభ్యులు గాని లేని గ్రామాలవల్ల ఎక్కువ శ్రద్ధ వహించ వలసినదిగా హెచ్చరించుచూ, తీర్మానించడమైనది.

2. కాశీ పట్టణపు రైతుల యొక్క దుస్థితిని ఈ సభవారు గుర్తించుచూ, చిరకాలము నుండి గ్రామ రైతుల భుక్తములోనున్న భూములు జమీందారుగారు అమ్ముకొనుట అక్రమమనియు, ఆ భూమిపై రైతులకు గల హక్కు భుక్తములు తొలగింపబడనిచో 700 కుటుంబములు నిరాధారముగా మాడిపోవలసిన స్థితి ఏర్పడును గాన అట్టి పరిస్థితులు రాకుండా రైతుల, న్యాయమైన, సక్రమమైన, హక్కులను, సర్వవిధముల ప్రయత్నించి, సంరక్షించుటకు గాను, ఒక ఉప సంఘమును ఏర్పరచడమైనది.

3. పై గ్రామ రైతులను వారి భుక్తములో నున్న భూములలోనికి వెళ్ళరాదని 144 వ సెక్షను ప్రయోగించడము ద్వారాను 107 వ సెక్షను ప్రకారం జామీనులు అడుగటము ద్వారాను, రైతులకున్న తమ న్యాయమైన హక్కులకే భంగము కలిగి దుర్భరస్థితి ఏర్పడినదిగాన ప్రభుత్వము యీ స్థితిని గుర్తించి వెంటనే 107—144 సెక్షనులు రద్దు పరచుకొనవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

పై రైతుల తమ న్యాయమైన హక్కుల కొరకు జరుపు పోరాటము యొక్క ప్రాముఖ్యతను, జిల్లా రాష్ట్రీ కాంగ్రెసు సంఘముల వారు గుర్తించి తగు శ్రద్ధ తీసుకొన వలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

పై రైతులే సమస్య 700 కుటుంబములలో గల 3500 ల కష్టజీవులైన పేద రైతుల జీవిత సమస్యగా గుర్తించి, ముఖ్యముగా జిల్లాలోని, రాష్ట్రములోని, అన్ని ప్రజా సంఘముల వారు, కాంగ్రెసు సోషలిస్టు పార్టీలవారు, ప్రజలు ఆందోళన ద్వారా తగు సహాయము చేయవలసినదిగా కోరుచున్నారు.

4. సకాలములో ఉచితరీతిని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు ఇచ్చిన స్టేటుమెంటును విమర్శించుచూ ఫెడరేషనును సమర్థించిన సత్యమూర్తిగారు, సదరు చర్యమూలంగా కాంగ్రెసు తీర్మానమునకు విరుద్ధంగా వర్తించిరి గాన, వారిపై చర్య గైకొన వలసినదిగా యీ సభవారు అ. భా. కాం. కార్య సంఘమువారిని కోరుచున్నారు.

5. ఈ తాలూకాలో 1921 సంవత్సరంలో సహాయనిరాకరణోద్యమములో కాంగ్రెసు ఆదేశానుసారము రాజీనామాలనిచ్చినఉద్యోగములు కోల్పోయిన గ్రామోద్యోగులకు వెంటనే వారి ఉద్యోగములు వారికి యిప్పించ వలసినదిగా ఈ సభవారు కాంగ్రెసు మంత్రివర్గము వారిని కోరుచున్నారు,

6. నర్సాపురం డివిజన్ మోటారు డ్రైవర్లు యూనియనుగా ఏర్పడి ఓవర్లోడు అయిన బస్సులను నడుపరాదని తీర్మానించి వెంటనే అమలు పర్చినందులకు వారినీ సభవారు అభినందించుచూ, యూనియన్‌ను భగ్నం చేయుటకు ప్రయత్నించుచున్న వారి చర్యలను యీ సభవారు ఖండించు చున్నారు.

ఇట్లు
ఉద్దరాజు సూర్యరాజు,
కార్యదర్శి,
నర్సాపురం తాలూకా కాంగ్రెసు సంఘం
18—7—38.

ఆంధ్రరాష్ట్ర సమస్య : వర్కింగు కమిటీ

రాష్ట్ర సమస్య పెడత్రోవల పట్టించక, ★ ★
పోరాటము ద్వారానే మనం రాష్ట్రం సంపాదించాలి! ★ ★

శ్రీ పోతేపెద్ది నరసింహామూర్తి

ఆంధ్ర రాష్ట్రం

భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకొరకు ఆంధ్రులు కర్ణాటకులు, మలయాళీలు, తమిళులు చాల కాలం నుండి ఆందోళన సాగిస్తున్నారు. ఈ విభజన వేర్వేరు భాషలవారి సభ్యత, ఆర్థిక, సాంఘికాభివృద్ధికి సాయపడుతుంది. కనుక భాషల ప్రకారము రాష్ట్ర విభజన కోరటము ప్రజాతంత్ర కోరిక. ప్రజా తంత్ర సూత్రాన్ని అనుసరించుకొని యున్నటువంటి యీ రాష్ట్రవిభజన పద్ధతిని కాంగ్రెసు యిదివరకే అంగీకరించింది.

దీన్నిపురస్కరించుకునే పై రాష్ట్రాల వారందరు వారివారి రాష్ట్రాలకోసం ఆందోళన సాగిస్తున్నారు. ఈ ఆందోళన కాంగ్రెసు మంత్రిత్వాలు రావడంతోనే మరింత యెక్కువైంది. బయటి యీ తీవ్ర ఆందోళన మన మద్రాసు కాంగ్రెసు మంత్రిత్వాన్ని, మద్రాసు ఎసెంబ్లీలో భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకొరకు తీర్మానము నొకదానిని ప్యాసుచేయించి ప్రభుత్వానికి పంపించేటట్టు చేయగల్గింది.

ఇంత ఆందోళన జరుగుతున్నప్పటికి, బ్రిటిషు ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్టున్నది. ఈ ఆందోళనాన్నంతటిని నిర్లక్ష్యం చేస్తున్నది. ఈ ఆందోళనకు లార్డు జెట్లాండు చెప్పిన జవాబు యేమిటంటే రాష్ట్రాలు తప్పతిప్పలవుతే ఆర్థికసమస్య చాల చిక్కులో పడుతుంది కాబట్టి రాష్ట్రాల సంఖ్య అమితం కాకూడదు అని.

దీనికి కారణం బలవత్తరమైన, దేశవిఖ్యాతమైన, ప్రధాన రాజకీయ సంస్థ అయిన కాంగ్రెసు-యీ భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సమస్యపై యితర రాజకీయ సమస్యలతోపాటుగా, దేశ వ్యాప్తమైన ప్రజాందోళన సాగించక పోబట్టి. కాంగ్రెసు నాయకత్వము రాష్ట్రాల విభజన సిద్ధాంతమును మాటల్లోనే అంగీకరించింది కాని, దానినొక సామ్రాజ్య వ్యతిరేక నినాదంగాచేసి విస్తృతమైన ఆందోళన చేయ బూనుకోలేదు.

వర్కింగు కమిటీ తీర్మానం

కాంగ్రెసు యీ సమస్యపైని ఆందోళనను ప్రధానంగా పెట్టుకోనిపక్షాన, దీని కొరకు చేయబడే ప్రజాందోళన ఒక దారితెన్ను లేకుండా, ఒక క్రమ పద్ధతిలేకుండా, అనేక రూపాలు దాల్చింది. ఇది ఆంధ్రరాష్ట్రంలో జరిగే ఆందోళనా విషయంలో ప్రబల నిదర్శనం. రాష్ట్ర విభజన కొరకు ఆందోళన చేసే కాంగ్రెసేతరులకేమి, కాంగ్రెసులోని అధిక సంఖ్యాకులకేమి, బ్రిటీషు ప్రభుత్వం దగ్గరకు డెప్యుటేషనుగా పయనమయిపోయి ప్రాధేయపడినట్లయితే రాష్ట్రం సిద్ధిస్తుందనే సంకుచిత సంస్కరణతత్వము పూర్తిగా ఆవహించి బాధిస్తున్నది. ఈ ఆందోళనను కొంతమంది తమిళులకు ప్రతికూల ప్రచారంగా మార్చి, తమిళ ఆంధ్ర వైషమ్యాన్ని పెంపొందించ[illegible] సాధనంగా ఉపయోగిస్తున్నారు. కాంగ్రెసేతరులు యీ రాష్ట్ర విభజన ఆందోళనాన్ని కాంగ్రెసుకు కాంగ్రెసు మంత్రులకు వ్యతిరేక ప్రచారంగా ఉపయోగిస్తున్నారు. ఆంధ్రరాష్ట్ర విభజన ఆందోళనలో ఇట్టి సంకుచిత పద్ధతులవల్ల సంభవించే అపాయములు చాలా ఉన్నవి. ఈ అపాయములను కాంగ్రెసు నాయకత్వము గుర్తించటంలేదు. అపాయములతో కూడుకొని ఉన్న యిట్టి పెడపద్ధతులు, సరియైన సక్రమమైన ఆందోళనా పద్ధతులుకావు.

కాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మానం. దేశంముందర ఉన్నటువంటి ప్రధాన సమస్యనుంచి యీ తీర్మానం దృష్టిని మరల్చుతుంది కాబట్టి రాష్ట్ర విభజనకొరకు సాగించే ఆందోళనాన్ని మానుకోవలసినదని చెప్పుతున్నది. కాంగ్రెసుకు అధికారం రాగానే, యిండియా ప్రభుత్వం యొక్క భవిష్యత్కార్యక్రమంగా, యీ రాష్ట్ర విభజన సమస్య పరిష్కరించబడుతుందని కూడా తీర్మానంలో ఉంది.

మొదటి విషయం, ఆందోళనాన్ని మానుకోమనటంలో వర్కింగుకమిటీవారి యుద్దేశ్యమేమిటో తెలియటంలేదు. ఈసమస్యను సామ్రాజ్య వ్యతిరేక నినాదంగా తీసుకొని, కాంగ్రెసుయొక్క సామ్రాజ్య వ్యతిరేక కార్యక్రమంలో యిదికూడ ఒకానొక అంశం కాబట్టి, యితర సమస్యలతో బాటుగా దీనికై తీవ్రాందోళన సాగించినట్లయితే, మన స్వాతంత్ర పోరాటము తీవ్రతరమగుటకు పూర్తి అవకాశములున్నవి. నూతన ప్రజాశక్తులు పోరాటంలోకి ఆకర్షించబడతయి. ప్రజల దృష్టి పెడత్రోవల బట్టదు. మరింత పోరాటంవైపు ఆందోళనవైపు కేంద్రీకరించబడుతుంది.

రెండవ విషయం కాంగ్రెసుకు అధికారం రాగానే ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. "అధికారం" అంటే సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించడంతోటి లభించే అధికారమా, లేక ఫెడరల్ విధానం అమల్లోకివచ్చిన తరువాత అన్ని రాష్ట్రాల్లోగాని, యెక్కువ రాష్ట్రాల్లోగాని, సెంటరులోగాని కాంగ్రెసు మంత్రిత్వాలు యేర్పట్టంవల్ల చేకూరే కొద్దిపాటి అధికారమా?

ఫెడరేషన్ భ్రమలు

మన కాంగ్రెసు నాయకులు ఫెడరేషన్ ప్రవేశంతోనే అధికారం చేకూరుతుందనుకుంటున్నట్లయితే, పోరాట దృక్పథానికి తిలోదకాలర్పించి, సంకుచిత చట్టబద్ధమైనపద్ధతులలో భ్రమలను యెక్కువచేసుకుంటున్నారన్నమాట. దీనిలో రెండంశాలున్నవి. 1. ఫెడరేషన్‌ను కాంగ్రెసు నాయకులు అంగీకరిస్తారనేది; 2. అధికారం అంతా వచ్చేస్తుందనే కాంగ్రెసు నాయకుల ఆశ. మొదటిది ఫెడరేషన్‌పైనున్న కాంగ్రెసు తీర్మానానికి పూర్తిగా వ్యతిరేకం. రెండోదానివల్ల అవకాశం చేకూరిందనే సంతృప్తిభావంతో ప్రజా పోరాటం యొక్క అవసరాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమన్నమాట. ఈరెండును పోరాటాన్ని బలహీన పరిచేవే. కనుక ప్రజాశక్తుల తీవ్రతరాందోళన మూలంగా నాయకులలోని యీ హానికరమైన పోకడను మనం అరికట్టవలెను.

ఫెడరేషన్‌తోనే అధికారం వస్తుందనుకోటానికి సామ్రాజ్యవాదం తొలిగిపోతున్నదా? మనకు మనం నిర్ణయించుకొనే రాజ్యాంగ విధానమాయిదీ? కాదు. ఇంపీరియలిజం బలవంతంగా మన నెత్తిమీద రుద్దుతున్న రాజ్యాంగ విధానం కింద మన కాంగ్రెసు వారు రాష్ట్రాలలోను, కేంద్ర ప్రభుత్వములోను మంత్రులుగా ఉండటం అంటే, యింపీరియలిస్టు ప్రభుత్వంకింద, వారు నియమించిన హద్దుపద్దుల్లో, మెలగవలసి ఉంటుందన్నమాట. ఇటువంటి పరిస్థితుల్లో యింపీరియలిస్టు ప్రభుత్వంకింద, అందులోనూ అది ప్రసాదించే రాజ్యాంగంలో, అధికారం ఉంటుందనుకోవటం కేవలం భ్రమ. ఆ నామమాత్రపు అధికారంతో రాష్ట్రసమస్యను పరిష్కరిస్తామనటం, ప్రజల కళ్ళనీళ్లు తుడవటమే. బ్రిటిషు ప్రభుత్వం వారు రాష్ట్ర విభజన వీలేలేదని స్పష్టంగా చెప్పుతున్నారు. ఈ పరిస్థితుల్లో, కాంగ్రెసు నాయకులు రాష్ట్ర సమస్యను పరిష్కరించుటకు కాంగ్రెసు ద్వారా దేశం అంతటా తీవ్రఆందోళన సాగించవలసిన అగత్యం చాలా వున్నదని స్పష్టపడుతున్నది. కనుక, ప్రజాతంత్ర సూత్రములకొరకు నడుముకట్టి పని చేస్తున్న కాంగ్రెసు తన కార్యక్రమములోనున్న యితర ప్రజాతంత్ర కోర్కెలకొరకు ఆందోళన సాగిస్తున్నట్టుగానే, యీ ప్రజాతంత్ర కోర్కెకొరకు కూడ యిప్పటి నుంచీ ఆందోళన చేయవలసి యున్నది.

సంపూర్ణ స్వాతంత్రం వచ్చిన తరువాత లభించే అధికారంద్వారానే కాంగ్రెసు నాయకులు రాష్ట్ర విభజన సమస్యను పరిష్కరిస్తారనుకుందాం. మొదట సంపూర్ణ స్వాతంత్రం చేకూరాలి గదా! దీనికి తీవ్ర ప్రజా పోరాటం సాగించాలి. ఈ పోరాటములో సర్వ ప్రజా శక్తులు పాల్గొనేటట్లుచేయాలి. సర్వశక్తులు పాల్గొనే టంత స్థితి కలుగచేయాలంటె సమగ్రమైన, సర్వతో ముఖమైన, ప్రజాతంత్ర కార్యక్రమముండాలి. అటువంటి కార్యక్రమము యిండియా ఆక్టుకు వ్యతిరేక పోరాటమే. ప్రజా పరిషత్తుకొరకు మనం సల్పు పోరాటమే. ప్రజా తంత్ర హక్కులకొరకుచేయు పోరాటం. రైతుల కార్మికుల, యితర మధ్య తరగతివారల ఆర్థిక హక్కుల కొరకు మనం చేసే పోరాటం. ఈ యావత్ ప్రజా తంత్రపు కార్యక్రమం కొరకు పోరాడినపుడే ప్రజాశక్తులన్నిటితో కూడుకొన్న బ్రహ్మాండమైన ప్రజా పోరాటం పెంపొందుతుంది. దీనితో సంపూర్ణ స్వాతంత్రం సత్వరంగా ప్రాప్తిస్తుంది. ఈ కార్యక్రమంలో యే ఒక అంశమును నిర్లక్ష్యం చేసినప్పటికి పోరాటం కుంటువడుతుంది. కొన్ని ప్రజా శక్తులు పోరాటంనుంచి దూరమయిపోతాయి. కనుక భాషా ప్రయుక్త రాష్ట్రాలకొరకు సల్పే పోరాటంకూడా సామ్రాజ్య వ్యతిరేక పోరాటమే

(మిగతా 21 వ పేజీలో)

ఆంధ్రరాష్ట్ర సమస్య

(21 వ పేజీ తరువాయి)

అని గ్రహించాలి. కాంగ్రెసుయొక్క ప్రజాతంత్ర కార్యక్రమంలో ఇదొక అంశంగా యిదివరకేనిర్ణయించబడింది. కనుక కాంగ్రెసు నాయకులు ఈసమస్యను కాంగ్రెసు తరఫున చేబట్టి కాంగ్రెసుద్వారా బ్రహ్మాండమైన ఆందోళన సాగించాలి. ఈ సమస్యను మిగతా కార్యక్రమం నుంచి వేరు చేయకూడదు. ప్రధాన సమస్యను మరుగు పరుస్తుందనే నెపంకింద వెనుకకు తోసివేయటం మానాలి. ఈ సమస్యను కాంగ్రెసు చేబట్టకపోతే, దీనిపై ఆందోళన ఒక క్రమపద్ధతి లేకుండా సాగి, పెడత్రోవలబట్టి, లేనిపోని నష్టాలకు దారితీసి, ఉద్యమాన్ని నష్టపరుస్తుందనే విషయాన్ని మన నాయకులు తెలుసుకోవాలి. ఈఉద్యమాన్ని కొందరుస్వలాభపరులు, పేరు ప్రఖ్యాతులకొరకు డంబాచారాని ప్రాకులాడేవారు జమీందార్లు, ధనికవర్గంవారు చక్కగా ఉపయోగించుకుంటారు. ఎప్పుడైతే యీ ఉద్యమం వీరి నాయకత్వం కిందకు వెళుతుందో, ప్రజాసామాన్య మంతా ఆ రిఫార్మిస్టుల పలుకుబడిలోకి వెళ్లిపోయి, ప్రజా పోరాటానికి దూరమయిపోతారు. కనుక, యీ అపాయాన్ని అరికట్టాలంటే, కాంగ్రెసు స్వయంగా యీసమస్యను చేబూని దానియొక్కసామ్రాజ్యవ్యతిరేకలక్షణాన్నికాపాడాలి. ప్రజలందరు తమ తీవ్రఆందోళనద్వారా కాంగ్రెసు నాయకులే యీ సమస్యకొరకు పోరాడేటట్టు చేయాలి.

సంస్థానాలు.

(15 పేజీ తరువాయి)

కపుర్థల

ఫెడరేషన్ రాకపూర్వం, కపుర్థల సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించుటకు ప్రచారంసల్పు ప్రధానోద్దేశ్యంతో "కపుర్థల జాతీయ సమితి" అను సంస్థఒకటి నెలకొల్పబడింది. 26 గురు పౌరుల సంతకములతో ఆసమితియొక్క ప్రణాళిక ప్రచురించబడింది. చాలామంది సంస్థానప్రజలు యీ సంస్థలో సభ్యులుగా చేరుతున్నారు.

ఇండూర్

ఇండూర్ సంస్థానంలో బహిరంగ సభలపైగల నిషేధాన్ని తొలగించాలని, గత సంవత్సరం కార్మికులపై జారీచేయబడ్డ ఆర్డినెన్సును రద్దుచేయాలని కాంగ్రెసు ప్రముఖులు కొందరు సమావేశమై తీర్మానం చేశారు.

కొచ్చిన్

మదరాసు ప్రభుత్వంచే గావింపబడ్డ ఋణ పరిష్కార చట్టమును ఆధారంగా చేసుకొని, కొచ్చిన్ సంస్థానమందలి రైతాంగమునకు ఋణబాధా నివారణ చేయు ఉద్దేశంతో కొచ్చిన్ శాసన సభలో ఒక బిల్లు ప్రవేశపెట్టబడెను. దీని 22 రు అనుకూలంగాను, 30 మంది ప్రతికూలంగాను వోటు చేశారు. ప్రభుత్వ ప్రతినిధి యీ బిల్లును వ్యతిరేకించినప్పటికి, అధిక సంఖ్యాకులచ్చే ఆమోదింపబడింది.

తిరువాన్కూరు.

సైన్సు కాలేజిలో పోలీసులు విద్యార్థులపైబడి క్రూరంగా జరిపిన లాఠీ ఛార్జి యెడల అసమ్మతిని ప్రకటించుటకు త్రివాండ్రలో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. నీలకంఠపిళ్లె, కె. టి. థామస్, జి. రామచంద్రన్ మొదలైన కాంగ్రెసు నాయకులు తిరువాన్కూరు ప్రభుత్వంయొక్క నిరంకుశ విధానాన్ని ఖండిస్తూ ఉపన్యసించారు. మదరాసులోకూడా యీ లాఠీఛార్జి యెడల అసంతృప్తిని తెలియపరచుటకై విద్యార్థి సంఘపు యాజమాన్యమున ఊరేగింపు, బహిరంగ సభ జరిగింది.

సంస్థాన కాంగ్రెసుకు చెందిన రశీదు బుక్కులను అక్రమంగాను, దౌర్జన్యంగాను రిజర్వు పోలీసులువచ్చి లాక్కుపోయారట, దాన్ని గురించి శాసన సభలో కాంగ్రెసు సభ్యులు అడ్జరన్‌మెంటు తీర్మానం ప్రతిపాదించగా, దివాన్‌చేత రూలింగు ఈయబడింది.

సంస్థాన కాంగ్రెసుకు వ్యతిరేకంగా యీమధ్య "సంస్థాన ప్రజల సమితి" అనే క్రొత్తసంస్థ బయలుదేరింది. సంస్థానమందలి రైతుల ఋణబాధను కొంతవరకు తొలగించ వలసిందనియు, అప్పులలో కొంత భాగమైనా రద్దుచేసేటట్లు ప్రభుత్వమొక శాసనం చేయవలసిందనియు యీ "సంస్థాన ప్రజల సమితి" వారు సర్ సి. పి. (దివాన్) గారివద్దకు వెళ్ళి కోరారు. దానికి సమాధానంగా ఆయన, దేశంలో అప్పులిచ్చినవారూ, పుచ్చుకున్నవారూ కూడా ఉన్నారు కాబట్టి, శాసనసభలో ప్రభుత్వసభ్యులు కానివారు బిల్లును ప్రతిపాదిస్తే, ప్రభుత్వసభ్యులు యిరుపక్షములకూ న్యాయం కలిగేటట్లు రాజీచేస్తాం అని చెప్పారు.

శికార్.

జయపూర్ సంస్థాన ప్రభుత్వమునకు, శికార్ ప్రజలకు జరుగుతూన్న పోరాటం సమాప్తమయింది. ఎరస్టుచే యబడ్డ ఖైదీల నందరిని విడుదలచేశారు. 10 మందిని మాత్రం విడిచిపెట్టలేదు: రాజపుత్రులందరు శికార్ పట్టణంవిడిచి యెవరి గ్రామాలకు వారు వెళ్లిపోయారు. జయపూర్ సిపాయిలు తిరిగి జయపూర్ వచ్చారు. జమ్నాలాల్ బజాజ్‌గారి మధ్యవర్తిత్వంవల్ల శికార్ ప్రజల కోరికలను మన్నిస్తాం అని జయపూర్ అధికారులు వాగ్దానం యిచ్చారు.

కాని, బజాజ్‌గారి మధ్యవర్తిత్వానికి సంతోషించుటకు బదులు, ఆయనను జయపూర్ అధికారులు అనేక యిబ్బందులు పెడుతున్నారు. శికార్‌నుండి వార్ధాకు ఆయన కొన్ని టెలిగ్రాంలు పంపారట. మధ్యరాష్ట్రముల మంత్రివర్గపు తగాదా. శికార్ పరిస్థితులు మొదలైన విషయాలను గురించి ఆయన వ్రాశారట. కాని సంస్థానాధికారులు వాటిని అణచిపెట్టారని తెలుస్తోంది. బజాజ్‌గారు తా ప్రకారం చర్య తీసుకొంటారనికూడా తెలుస్తోంది.

స్కూలు టీచర్లపై అక్రమాలు

నర్సాపురం జిల్లాబోర్డు ఎలిమెంటరీ స్కూలు టీచర్లపై బోర్డు అధికారుల అక్రమాలు.

ఆర్యా.

1551 జి. ఓ. (1937 జులై) వుపాధ్యాయులను జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసరుతో సలహా చేయకుండ బదిలీలు చేయకూడదని ప్రభుత్వమువారు వుత్తర్వుచేసి యున్నారు. ఈ ఆర్డరులను జిల్లాబోర్డు ప్రెసిడెంట్లు ఏమియు పాటించుటలేనట్లున్నది. పాపము బీదలగు టీచర్లను ట్రావిలింగు ఎలవెన్సులు యివ్వకుండా జాయినింగు టయిము లేకుండా ప్రెసిడెంట్లు యిష్టము వచ్చినట్లు నిర్దాక్షిణ్యముగా ట్రాన్సుఫరులు చేస్తున్నారు. పదిహేను యిరువది రూపాయల జీతములను పొందుచు ఎట్లో తమ జీవితమును గడుపుకొనుచున్న పేద ఉపాధ్యాయుడు ట్రాన్సుఫరు ఆర్డరురాగానే అతను పొందుబాధ చెప్పనలవికాదు. ఏది ఎట్లున్నను జి. ఓ. లను ధిక్కరించి ఉపాధ్యాయులను ట్రాన్సుఫరులు చేయుట మరీ అన్యాయముగా నున్నది.

జులై నెలలో రెండు బోర్డులు కలుపుటకు పూర్వము ఉపాధ్యాయులను ట్రాన్సుఫరు చేయరాదని ప్రభుత్వఉత్తరువు లున్నప్పటికిని, డి. యి. ఓ. కూడ ఏవిధమయిన ట్రాన్సుఫరులు చేయకూడదని వ్రాసినప్పటికిని, ఉపాధ్యాయులకు ట్రాన్సుఫరులు తప్పలేదంటే ఎంతఘోరమో యోచించండి. ఒకరుకాదు. యిద్దరుకాదు, వందలకొలది టీచర్లు యీమూలవారి నామూలకు ఆమూలనుండి యీమూలకు ఫుట్‌బాల్ తన్నబడినట్లు బోర్డు అధికారులచేత, తన్నబడుతున్నారు పాపము వుపాధ్యాయులు తిండి తిప్పలులేక బోర్డు ఆఫీసులవద్ద పడుగాపులు పడి కూర్చుని పెట్టుకొంటూన్న రొద చూస్తే, ఎట్టివాని హృదయమైనను నీరయిపోక మానదు. ఒక ట్రాన్సుఫరు రద్దుచేసి మరొకరికి, అది రద్దుచేసి యింకొకరికి విసుగు విరామము, దయా దాక్షిణ్యములు లేకుండా ట్రాన్సుఫర్లు జరుగుతున్నాయని టీచర్లు మహా గోలపెట్టుకుంటున్నారు. అగస్టు 1వ తేది అమాల్గమేషన్‌ఛార్జి కలెక్టరు వప్పచెప్పుకోవడము అయియుండగా జులై 31 వ తేదీ రాత్రి పన్నెండు గంటలకు కూడా తమ అధికారాన్ని బోర్డు అధికారులు వుపాధ్యాయులను ట్రాన్సుఫరు చేయుటలో చలాయిస్తూన్నట్లు తెలుస్తుంది. షుమారు నూటయాభై లేక రెండువందల వరకూ ట్రాన్సుఫర్లు ఐనట్లు తెలుస్తుంది. గాన దీనులగు యీటీచర్లు కాస్త గాలి పీల్చుకొని బ్రతకాలీ అంటే 1938 సం॥ జులై నెల 15 వ తేదీ తరువాత జరిగిన యీ అన్యాయపు ట్రాన్సుఫరులన్నీ వెంటనే ప్రభుత్వం రద్దుచేయువలెనని నాకోర్కె. లేనియెడల ఉపాధ్యాయుల కష్టములకు మితియుండదు.

ఇట్లు,

అల్లూరి సత్యనారాయణ.

వార్తలు — లేఖలు

రాజీనామా.

ఆర్యా,

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీల సంఘము 1937 లో నెల్లూరులో స్థాపించబడిన సంఘమునకు నేనును, వెన్నెలకంటి రాఘవయ్యగారును, సంయుక్త కార్యదర్శులముగా ఎన్నుకొన బడితిమి. కాని ఈ మధ్య ఈ సంఘము తరఫున ప్రకటించబడిన కొన్ని పరిపత్రాలు కాం॥ సో॥ పార్టీ తీర్మానములకు వ్యతిరేకముగా ఉన్నవి. అందుచే నా కార్యదర్శిత్వమును నేను, ఈ సంఘ సభ్యత్వమునకును నేను రాజీనామా ఇచ్చినాను.

దువ్వూరి బలరామిరెడ్డి.

* * *

ఒక మనవి.

ఆర్యా,

ఒక మనవి గావించుచున్నాను.

నందిగామ తాలూకా జిల్లా కాంగ్రెసు అధ్యక్షులారా!

ఎలక్షను అయి మూడు మాసాలయింది. మా రైతు లోకానికి మీ స్వర్గలోకంలో తెల్లవారలేదా.

పదవుల పందుకోవాలంటే, అందరు రైతుల గోడులు వినాలంటే వారిలాగే ఉపన్యాసాలు ఇప్పుడు రావేమో. దెబ్బకొట్టు(?)ప్రాంతం నియోజకవర్గానికి దయచేసిన సాధు రామకృష్ణయ్యగారు తాలూకాలో చేరా వారి నియోజకవర్గం 144లో నుంచిగానైనా చూచి వస్తారేమో. కొణకంచి వీరులపాడు గ్రామాలు చేరపోతే, అందరు నిద్రపోయ్యేవారే సుఖంగా. అయినా మేము డబ్బు సంపాదించుకొనుట చేతగాని రైతులు కాబట్టి, ఎదురుచూచుచు కాచేరు. మీరెక్కడెక్కడ ప్రచారాలు కావించారో మీరు రైతుల తరఫున చేస్తున్న కృషి ఎట్టిదో తెలుపమని సవాలు!

యేలేశ్వ వెంకట సుబ్బయ్య,
కార్యదర్శి,
నందిగామ తా॥ రైతు సంఘం.

* * *

తిరుపూరు

ఆర్యా!

తిరుపూరులో అడవిలో పంట కొట్టుకొనుటకు జమీందారు కొందరు ఒక రైతుకు చీటీ యిచ్చారు. ఆ ప్రకారం రైతు పంటకొట్టుకొని బళ్ళమీద వేసి తెప్పించుకొంటూంటే రంద్రి ఆ చీటీని లాక్కొని పంటను జమీందారుగారి యింటివద్ద దింపించారు. యిదేమి అన్యాయం అని బండ్లవాళ్ళు గోలపెట్టారు. జమీందారుగారు, వారిని రోపలికి పిలువనున్నారు. జమీందారుగారు అన్యాయంగా ఏమి బాధపెడతారో అనే భయపడి పంట విడిచిపెట్టి వారు వెళ్ళిపోయారు.

* * *

ఒక హరిజన స్త్రీని ఒక వర్తకుడు మోసపుచ్చి, బంగారమని, గిల్టువస్తువు ఇచ్చాడు. కొన్నాళ్ళకు నిజం తెలుసుకొని ఆ స్త్రీ అతని పట్టుకు బయలుదేరి వస్తోంటే ఆ వర్తకుడితో లాలూచీ అయి ఒకపోలీసు "ఆ వస్తువులు దొంగవస్తువులు గనుక నిన్ను పట్టుకొంటాను" అని బెదిరించి "ఒక రూపాయి యిస్తే వదలివేస్తా" నని చెప్పి ఒకరూపాయి లేసుకొన్నాడు.

ఒకనాటి యాసంగిలో పైకపోక్కి కాంగ్రెసు వారిద్వారా పన్ను తీసుకోవాలని కొందరు ఆమెను ప్రోత్సహించి తీసుకు వెళ్ళుచుండగా మెడ లంచం పుచ్చుకొన్న పోలీసు ఎదురు వస్తారు. "కాంగ్రెసు వారిద్వారా ఏమైన కేసు పెడితావు మా!" అని ఆమె అతనితో అంది. వెంటనే ఆపోలీసు, ఆమెను బతిమాలి ఆరూపాయి యిచ్చివేశాడు. యీవిషయం ఆమెతో నున్న పెద్దమనుష్యులు నాకు తెలిపారు.

ఉయ్యూరు 24-7-38 } ముసునూరు వెంకటప్పయ్య.

* * *

ఇనాంభూములఆక్రమణ

ఆర్యా,

మునగాల యస్టేటులో, కరివిరాల, తిరువురం, నరసింహాపురం, రేపాల గ్రామములలో గొప్ప దేవాలయములు గలవు. ఇక్కడ నౌకరీల నిమిత్తం, బ్రిటిష్ రెంటు కట్టబడి గవర్నమెంటు వారిచే పట్టాలియ్యబడిన యినాం భూములు చాలాగలవు. కొన్నికొన్ని భూములను జమీందారుగారు ఆక్రమించుకొని దేవాలయపు నౌకరీలకు భంగము కలుగ జేయుచున్నారని తెలుస్తుంది. ఈ దేవాలయములు జన సముదాయపు ఆస్తి గనుక ఆయన ఒక్కడే అనుభవించుట న్యాయముకాదు. కావున దీన్ని గురించి దేవాలయపు కమిటీవారు వెంటనే విచారణ సలిపి, నౌకరీల ఇబ్బందులను తొలగింపవలసిందని కోరుచున్నాను.

బండి వెంకటయ్య చౌదరి.

* * *

సభలు.

పెంచికలపల్లి ఫిర్కా ఎలుకల సభ.

పై సభ 24-7-38 వ తేదీన పెంచికలపల్లిలో జరిగింది. 20 గ్రామాలనుండి ఎలుకలు వచ్చారు. బ్రహ్మేచ్స్. పి. సత్యం, సుందరం గార్లు ఉపన్యసించారు. ని. టి. యార్డు వలన వల్లు అనర్థాల గురించి చెప్పారు. వానిని తొలగించవలెనని కోరిరి.

వెంటనే సంఘంలో 150 మంది సభ్యులుగ చేరి, పి. సత్యనారాయణగారిని అధ్యక్షునిగాను, కాకాటి నాగయ్యగారిని కార్యదర్శిగను ఎన్నుకొనిరి.

జమీన్ రైతు సభ,

పశ్చిమ డివిజన్ ద్వితీయ జమీన్ రైతు మహాసభ 7-8-38 వెల్లంకొండవారి పాలెంలో జరుగుతుంది.

అధ్యక్షులు వెన్నెలకంటి రాఘవయ్యగారు, ప్రారంభకులు మెరుగుమాల వెంకట నరసింహంగారు. పతాకోత్సవం బద్దెపూడి వెంకట నారాయణరెడ్డిగారు చేస్తారు.

అనేక రైతు సమస్యలు ఈసభలో చర్చింపబడును. గాన, అందరూ విచ్చేయ వలెనని ఆహ్వాన సంఘమువారు కోరుచున్నారు.

ఆంధ్ర మహాసభ.

26 వ ఆంధ్ర మహాసభ వెన్నూరులో ఆగష్టు 13,14 వ తేదీలలో జరుగుతుంది. సభ జయప్రదముగ జరుగుటకు ప్రయత్నములు తీవ్రంగా జరుగుతున్నాయి. నిరంతరాందోళన ప్రత్యేకాంధ్ర రాష్ట్రానికై గావించవలెననీ, వేలకొంది ప్రతినిధులు రావలెనని ఆహ్వాన సంఘం వారు వ్రాయుచున్నారు.

సభను సర్. మొత్తా వెంకట సుబ్బారావుగారు ప్రారంభిస్తారు. రాధాకృష్ణగారు అధ్యక్షత వహించుతారు.

ఏర్పాట్లు ముమ్మర్గా సాగిస్తున్నారు. నాల్గు వేలమంది ప్రతినిధులకు ప్రేక్షకుల సౌకర్యాలు గావిస్తున్నారు. 100 మంది శాంతి సేవికల దళం ఏర్పడుచున్నది.

ఈ మహాసభకు వచ్చువారికి చౌక రిటర్న్ టిక్కెట్లు ఏర్పరచు విషయంలోనూ ప్రయత్నాలు జరుగుచున్నాయి.

యువజన సంఘ సభ, రాజమండ్రి.

సిటీ యువజన సంఘంవారు సామర్లకోట పంచదార మిల్లు కార్మికుల సమ్మెను సానుభూతి చూపుచూ శ్రద్ధానందఘాటులో బహిరంగ సభ చేశారు. బాలబ్రహ్మ దాసుగారు అధ్యక్షత వహించిరి. సత్యనారాయణాచార్యగారు కార్మికుల యిబ్బందులను స్వయముగా చూచి రెండు పక్షములు విచారించమని, వర్కర్సు కోరునది న్యాయ సమ్మతమనియూ వారికి సర్వవిధముల సహాయం చెయ్యాలని తీర్మానం ప్రతిపాదించి మాట్లాడిరి. అన్నపూర్ణయ్యగారు, అధ్యక్షులు బలపర్చిరి. ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించబడెను.

యువజన సంఘం కార్యనిర్వాహక వర్గం మీటింగు.

రాత్రి ఆర్థిక రాజకీయ పాఠశాలయందు అధ్యక్షులు చిలకమర్తి సత్యనారాయణాచార్య గారి అధ్యక్షత క్రింద సమావేశమయి సామర్లకోట పంచదార కార్మికులకు సానుభూతి చూపుచు మనుష్యులను, ధనమునూ పంపించుటకు తీర్మానించిరి.

క్షయవ్యాధి వల్ల బాధపడుచున్న అసెంబ్లీ బాంబుకేసు బాధితులు బి. కె. దత్తుగార్ని, లాహోరు కేసు శివవర్మ, విజయ కుమార సింహ, జయదేవ కపూరు—గయా ప్రసాద్ గార్లను, పంజాబుకోకి రామన్నను విడవనందుకు అసమ్మతి చూపుచు వెంటనే వారిని విముదల చేయవలయునని పంజాబు ప్రభుత్వంను కోరుచున్నారు.

డిసిప్లినరీ చర్యలకసమ్మతి

అల్లూరు సత్యనారాయణ ప్రభృతులపై గావించిన డిసిప్లినరీ చర్యల కసమ్మతి తెలుపుచూ ఈక్రింది సంఘమువారు తీర్మానించిరి.

(1) ఇందుపూరు గ్రామ కాంగ్రెస్ కార్యవర్గ సభ.

(2) వీరంపాడు గ్రామకాంగ్రెసు సభ్యుల సమావేశం.

(3) ఇలపర్రు గ్రామకాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం.

★

భీమవరం తాలూకా కాంగ్రెస్ సాధారణ సంఘ సమావేశము.

26-7-38 వ తేదీన సమావేశమై ఈక్రింది తీర్మానములు గావించినది.

(1) బాబు రాజారావుగారి నిర్యాణానికి వారి కుటుంబానికి సానుభూతి.

(2) కాంగ్రెసు సభ్యులను చేరతబ్బు ఖర్చుపెట్టి చేర్పించినవారిపై డిసిప్లిన్ చర్య తీసుకొని ఆ సభ్యత్వము రద్దుపరచి, ఆ ధనమును వాపసు యీయరాదని తీర్మానము.

(8) కాకీపట్నం రైతుల పోరాటాన్ని అభినందిస్తూ, జమీందారు చర్యం ఖండిస్తూ, రైతులపైగల 144, 107 సెక్షన్లను రద్దుచేయవలెనని కోరుట.

(4) ఫెడరేషన్ విషయమై బోసుగారి ప్రకటనకు ఆయనను అభినందించుచూ, సత్యమూర్తిగారిపై డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవలెనని అఖిలభారత కాంగ్రెసు కమిటీవారిని కోరుట

(5) రైతులపై దౌర్జన్యము గావించిన పంజాబు ప్రభుత్వమును ఖండించుట.

(6) ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీవారు ప్రధాన మంత్రిగారికిచ్చిన మెమోరాండానికి సంతసించుచూ, భీమవరం తాలూకా, గ్రామ కాంగ్రెసు కమిటీలన్నీ దాన్ని బలపరుచుచూ తీర్మానములు గావించవలెనని కోరుట.

(7) జిల్లా కాంగ్రెస్ నిషిక్ బోర్డు సభ్యులు, జిల్లా బోర్డులకు నిల్చుచో కాంగ్రెసు ప్రతిష్టకు భంగమగు అవకాశాలున్నాయి గాన, అట్లు నిలవకుండునట్లు చూడాలని రాష్ట్ర సంఘం వారిని కోరుట.

(8) భీమవరం తాలూకా కర్వపూడి గ్రామానికి సమీపమున ఉన్న బంజరు భూముల పేదలకిప్పించి, కోఆపరేటివ్ బ్యాంకులద్వారా వసతి గల్పించవలెనని ప్రభుత్వమును కోరుట.

(9) పూర్వకాలపు నౌకరీ ఈనాములను, జిరాయతీకి మార్చి అమ్ముకొను అధికారం ఇపుడు ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పుడు చాలా అమ్ముడుపోతున్నాయి. కాన పూర్వం ఎందు కొరకివి ఏర్పడినవో ఆ ఉద్దేశాలకు భంగం కల్గుచున్నది. కాబట్టి ఆ జి. వో. ను రద్దుపరచవలెనని ప్రభుత్వానికి సిఫార్సుచేయుట.

ఇట్లు
గో॥ వెంకట్రామరాజు,
ప్రధాన కార్యదర్శి.

అమృతాంజనం

అన్ని నొప్పులకు దివ్యామృతం

సుధాచంద్రిక

సీసా 1కి రు 2-0-0

సుధాచంద్రిక గనేరియా కారణములగు క్రిములను సంహారించి వ్యాధిని మొదలంట రూపుమాపును. మొదటి మోతాదులో స్రావము కట్టివేయును. మూత్రనాళమందలి మంట, పుండు, తగ్గించును. ఇతరౌషధములకు లోబడని కేసులు సహితము కుదుర్చును.

వసంత కుసుమాకరం.

తు 1కి రు 10-0-0

వసంత కుసుమాకరం రు 1కి 10-0-0 శాస్త్రీయముగ తయారు చేయబడినది. శరీర దారుఢ్యమును నరముల పటుత్వము నిచ్చును. అతిమూత్రము మధుమేహము రోగములందు ప్రసిద్ధికెక్కినది.

క్షీరసముద్రం ఫార్మసీ,
రాజమండ్రి.

లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్ష నిదర్శనం

అయిదు ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి నీళ్ళవేని పంపిన, దేవీ మహిమచే ఫలితము లను వ్రాసి మీ నీళ్ళ కవరు సహా పంపుటకు రు 1—8—0. సంవత్సర ఫలితం నెలవారీ రు 1—12—0. నాడీ గ్రంధములు రీత్యా జాతకములు వ్రాయుదుము. వివరములకు వ్రాయుడు.

నేమాని సోమేశ్వరశర్మ.
శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం.
దేవాలయం వీధి, కాకినాడ.

సుప్రసిద్ధ

హోమోపతి వైద్య గ్రంధములు.

1 అగ్గినాన్ అను హోమోపతి సిద్ధాంత శాస్త్రము. వెల. రు 3-0-0.
2 దీర్ఘవ్యాధుల చికిత్స. రు 2-0-0.

అలమూరు గ్రామ పునర్నిర్మాణ హోమోపతి వైద్యాలయము.
అలమూరు, తూర్పు గోదావరి.

చిలంచర్ల నారాయణ మూర్తి గారి

ఫోటో మార్కు

విష్ణాంజనం

అన్ని నొప్పులకు, దవుడు దెబ్బలకు, మూలవ్యాధులకు, బోదకాళ్లకు, కాల్పులకు, నరుములకు, తేలు, జెర్రి మొదలగు విష జంతువుల కాట్లకు, పండ్ల బాధలకు, చెవులో చీము, రక్తమునకు దివ్యామృతం.

★ అన్ని షాపులయందు దొరకును.
★ ప్రతి టవునుకు యేజంట్లు కావలెను.
★ వివరములకు నేడే వ్రాయండి.

మొదటి రకం అగరువత్తులు, సెంట్లు, హైరాయిల్సు, పునుగు, జవ్వాది, కస్తూరి, జున్ను, గోరోజనం, పచ్చకర్పూరం మొదలగు పరిమళ ద్రవ్యములన్నియు దొరకును.

విష్ణాంజనం డిపో, రాజమండ్రి.

నాడీ గ్రంధజ్యోతిషము.

తమ భూతభవిష్యత్ వృత్తాంతములను తెలియగోరువారు అల్పవ్యయమునకు శంకింపక తమ గ్రహచక్రములను పంపినయెడల జాతకములు వ్రాసి యివ్వబడును.

(1) పూర్వజన్మ వృత్తాంతముతో సంపూర్ణ జాతకము. 5—0—0.
(2) నష్టజాతకము 5—0—0.
(3) భృగువాక్య ప్రకారం ద్వాదశ ఫలములు చదివిచెప్పుటకు. 1—0—0.

మహాలక్ష్మి అను ఒక సిద్ధకవచము నావద్ద యున్నది. ఇది ఇష్టార్థసిద్ధియు నిచ్చును.

తాయత్తు వెల: రు. 2—0—0.

అడ్రస్:— టి. యస్. భట్.
శ్రీ భృగునాడీగ్రంధ జ్యోతిర్నిలయం.
C/o కృష్ణార్జున విలాస్. గుంటూరు.



మీ వార్తాపత్రికలు కేటలాగులు, పుస్తకములు మొదలగునవి చిత్రించుటకు కావలసిన లైనుబ్లాకులు హాఫ్‌టోను బ్లాకులు మేము ఆధునిక ఎలెక్ట్రిక్ యంత్రముల సహాయముతో చేసి యిచ్చెదము. ఆంధ్ర దేశములో ఆంధ్రులచే బ్లాకులచేయు పరిశ్రమ యిది యొక్కటి మాత్రమే. ఆదరించుడు అదియే ప్రార్థితము.

వివరములకు ధరలకు నేడే వ్రాయండి.

కుమార్ అండ్ కంపెనీ,
ఫోటో ఆర్టిస్టులు లైన్ అండ్ హాఫ్‌టోన్ బ్లాక్ మేకర్స్, తెనాలి.

సమ్మర్ స్కూలు ఫోటోలు

మంతెనవారిపాలెం, ఆర్థిక రాజకీయ పాఠశాల విద్యార్థుల ఫోటోలు మావద్ద ఉన్నాయి.

(1) విద్యార్థులందరూ
(2) స్త్రీలు ప్రత్యేకంగా } సైజు 12" × 10"

విడికాపీ (అట్టలేకుండా)	1-0-0
అన్ రిజిస్టర్‌డ్ పార్శిల్ ఖర్చు	0-4-0
	1-4-0

అట్టలో పంపడం వలన పోస్టేజీ అధికమౌతుంది. వి. పి. చేయడం కూడా ధనవ్యయం. కాబట్టి ఫోటోలు కావలసినవారు ముందే డబ్బు మనియార్డరు చేయండి.

కుమార్ అండ్ కో
బ్లాక్ మేకర్స్ & ఫోటోగ్రాఫర్స్,
తెనాలి.

మీ రక్తమును విషపూరితము కానీయకుడు

చర్మముమీద చిన్న పగులున్ననూ అది చాల ప్రమాదకరము. విషక్రిములు శరీరమునందు ప్రవేశించి రక్తమును విషపూరితము చేయగలవు. రక్త ప్రసరణ మండలమంతయు విషక్రిములతో నిండి ఆరోగ్యము ధ్వంసమగును.

'వీటో' రాసినంతనే విషక్రిములు నాశనమయి, రక్తము విషపూరితము కాకుండ కాపాడును.

మీ శరీరము మీద ఎచటనైన కోతగాని, పగులుగాని, వ్రణముగాని, యున్నచో వీటో వాడుడు. అణా బిళ్ళ పంపువారికి శాంపిల్ ఉచితము.

వీటో మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, రాజమండ్రి.

Printed, Edited and Published by M. Annapurniah at Navasakti Press, Governorpet, Bezwada

END OF ISSUE